
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50

అమలులోకి పిఎం-రాహత్ 5లో

పార్టీ పెట్టకముందే ఓ మున్సిపాలిటీ జాగృతికి 7లో

# పట్టణ కంకణం 'చేతి'కే

## మున్సిపల్ పోరులో ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్

**వార్డులు,డివిజన్లు కలిపి 1540కి పైగా స్థానాలు 'హస్తా'నికే**

**63 డివిజన్లు,719 వార్డులతో బిఆర్ఎస్ రెండోస్థానం**

**3వ స్థానంలో బిజెపికి 76 డివిజన్లు, 263 వార్డులు**

**కార్పొరేషన్ ఫలితాలు కాంగ్రెస్-4, బిజెపి-1, హాంగ్-2**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు,7కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ హవా జోరుగా నడిచింది. సగానికి పైగా గెలిచి కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించింది. రెండో స్థానంలో బిఆర్ఎస్ ఉండగా, మూడో స్థానంలో బిజెపి ఉంది. 9 మున్సిపాల్టీల్లో 12 వార్డులు, రెండు కార్పొరేషన్లలో 2 డివిజన్ల ఎన్నిక ఏకగ్రీవమైంది. మక్తల్ మున్సిపాల్టీలోని 6వ వార్డులో బీజేపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా పడింది. మున్సిపాల్టీల్లోని 2,582 వార్డులు, కార్పొరేషన్లలోని 412 డివిజన్లలో పోలింగ్ జరిగింది. మొత్తంగా 73.01 శాతం పోలింగ్ నమోదయింది. మున్సిపాల్టీల్లో 75.88 శాతం, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28,04,274 ఓట్లు, ఏడు కార్పొరేషన్లలో 1,05,132 ఓట్లు శుక్రవారం లెక్కించి ఫలితాలు వెల్లడించారు. ఓట్ల లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తూ, రాష్ట్రంలోని పట్టణ ఓటర్లు తమకే పట్టం కట్టారని కాంగ్రెస్ నిరూపించుకుంది. సాయంత్రం వరకు వచ్చిన సమాచారం మేరకు మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 64 చోట్ల విజయం సాధించి జెండా ఎగరేసింది. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం హంగ్ ఫలితాలు. సుమారు 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. దీంతో ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. ఇది రాబోయే రోజుల్లో రాజకీయ వేడిని మరింత పెంచనుంది.మున్సిపాలిటీలతో పాటు ఏడు కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ పార్టీ తన హవాను కొనసాగించింది. మంచిర్యాల, రామగుండం, >>2



శుక్రవారం గాంధీభవన్‌లో సంబరాలు చేసుకొంటున్న విహెచ్, తదితరు నేతలు, కార్యకర్తలు

## అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తాం: డిసిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** విక్రమార్క మల్లు రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్ ఎన్నికల్లో 83 మున్సిపాలిటీలు, ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ అజేయంగా కైవసం చేసుకుందని డిప్యూటీ సిఎం భట్టి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వతంత్రులు, ఇతర పార్టీల వారు మాతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నారని,చివరకు మొత్తంగా 116 మున్సిపాలిటీలకు గాను 90 నుంచి 94 మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో జమ అవుతాయని స్పష్టం చేశారు. ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ తిరుగులేని మెజారిటీ సాధించింది, >>2



## రెండేళ్ల ప్రజాపాలనకు పూర్తి ఆమోదం

**ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమఫలితం**

**ఫలితాలపై సిఎం రేవంత్ హర్షం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు. తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలనకు సంపూర్ణ మద్దతుగా ఆయన అభివర్ణించారు. పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమం, >>2

# పెరిగిన 'కమలం' బలం



**హంగ్ వచ్చినచోట ఎవరికీ మద్దతు ఇవ్వం**

**మజ్లిస్‌కు మేయర్ కోసమే జిహెచ్ఎంసి విభజన: రాష్ట్ర బిజెపి చీఫ్ రాంచందర్‌రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి బలం పెరిగిందని ఇందుకు తెలంగాణ మున్సిపోల్స్ ఫలితాలే నిదర్శనమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఓట్ల శాతం భారీగా తగ్గిందని గుర్తు చేశారు. బిజెపికి 20 శాతం ఓట్లు పెరిగాయని వివరించారు. ఇండిపెండెంట్ల మద్దతుతో మరి కొన్ని మున్సిపల్ చైర్మన్ సీట్లు గెలవబోతున్నామని ప్రకటించారు. దాదాపు 250 వార్డుల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసిందని చెప్పారు. ఆరు మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచామన్నారు. తొలిసారిగా కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లపై బిజెపి జెండా ఎగురబోతోందన్నారు. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్ కైవసం చేసుకోబోతున్నామని చెప్పారు. తాజా మున్సిపల్ ఫలితాల్లో తాము ఆదేశించినట్టే ఫలితాలు వచ్చాయన్నారు. అయితే కొన్ని చోట్ల అనుకున్న ఫలితం రాలేదన్నారు. ప్రభుత్వ తప్పిదాలపై ఛార్జ్ షీట్, కరపత్రంతో ప్రచారం చేశామని, దాదాపు 200 వార్డుల్లో తక్కువ మెజారిటీతో బిజెపి అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. మున్సిపోల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి క్లియర్ మెజార్టీ రాలేదని, రెండోస్థానంలో నిలిచామని బిఆర్ఎస్ నేతలు సంబరపడటం శోచనీయమన్నారు. బిజెపి గెలిచే చోటా బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓట్లు వేయాలని మజ్లిస్ పార్టీ చెప్పిందని దుయ్యబట్టారు. బిజెపి ఎదగకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్షాలు అడ్డుకునేందుకు కలిసి పనిచేశాయని మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణలో బిజెపి విస్తరిస్తోందని , మున్సిపోల్స్‌లో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ సాధించిన విజయాలు కూడా అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యాలతోనేనని రాంచందర్‌రావు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుతున్న పార్టీ అని, బిఆర్ ఎస్ దిగజారుతున్న పార్టీ అని వ్యాఖ్యానించారు.

ఆదిలాబాద్, ఖానాపూర్, బైంసా ప్రాంతాల్లో చైర్మన్ స్థానాలను గెలుచుకుంటామని ప్రకటించారు. అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి భారతీయ జనతా పార్టీని ఓడించే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్-బిఆర్ఎస్-ఎంఐఎంది ఫెవికాల్ బంధమని దుయ్యబట్టారు.

బిజెపి చాలాచోట్ల స్వల్ప తేడాతో ఓడిందని, అందుకు మజ్లిస్ పార్టీయే కారణమని విరుచుకుపడ్డారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జివాచ్ఎంసిని మూడు ముక్కలు చేసి మజ్లిస్‌కు ఒక మేయర్ సీటు కట్టబెట్టే ప్రయత్నం చేసిందని రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన చోట బిజెపి ఎవరికీ మద్దతు ఇవ్వదని, ఎక్కడా ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వమని ఆయన కరాఖండీగా చెప్పారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్. గౌతంరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్, బిజెపి నాయకులు రామకృష్ణ,రాణా ప్రతాప్‌తదితరులు పాల్గొన్నారు.

## బలమైన విపక్షంగా బిఆర్ఎస్

**25 మున్సిపాలిటీలు, 63 డివిజన్లు కైవసం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ దూకుడు కనబరిచింది. అధికార కాంగ్రెస్ పార్టీని సగం మున్సిపాలిటీకే (65)కే పరిమితం చేస్తూ.. తెలంగాణలో తామే బలమైన ప్రతిపక్షమని చాటుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనే రేవంత్ సర్కార్‌కు షాకిస్తూ గెలుపు గంటా మోగించిన గులాబీ పార్టీ మున్సిపల్ పోరులోనూ గట్టి పోటీనిచ్చింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవలేదు. ఇకపార్టీ పని అయిపోయింది. >>2

# 37 మున్సిపాలిటీల్లో 'హంగ్' ఫలితం

**స్వతంత్రుల కోసం వల**

**గెలిచిన వారిని కాపాడుకోవడానికి క్యాంపు రాజకీయాలు**

**16న చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్ ఎన్నిక**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుస ఎన్నికల్లో విజయం సాధిస్తున్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటింది. మూడింట రెండొంతుల స్థానాల్ని కైవసం చేసుకుంది. పంచాయతీ ఎన్నికల తరహాలోనే బీఆర్ఎస్ రెండో స్థానంలోకి వెళ్లింది. కాగా, వెలువడిన ఫలితాల్లో 37 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. ఈ 37 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది.16వ తేదీన (సోమవారం) మున్సిపాలిటీల్లో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు, కార్పొరేషన్లలో మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరుగుతాయి. హంగ్ వచ్చిన చోట చైర్మన్,మేయర్ పదవులను దక్కించుకునేందుకు ఆయా ప్రధాన పార్టీలు మూడు రోజుల పాటు క్యాంపు రాజకీయాలు చేస్తున్నాయి. మ్యాజిక్ ఫిగర్ దక్కని మున్సిపాలిటీలు ఇవే-ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో బీఆర్ఎస్-9, కాంగ్రెస్-7, ఇతరులు-4.మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డుల్లో కాంగ్రెస్-7, బీఆర్ఎస్-10, బీజేపీ-1, ఇతరులు-4. వనపర్తి జిల్లా అమరచింతల మున్సిపాలిటీలో 10 వార్డుల్లో కాంగ్రెస్-3, బీఆర్ఎస్-3, బీజేపీ-3, ఇతరులు-1. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో 12 వార్డుల్లో కాంగ్రెస్-6, బీఆర్ఎస్-4, బీజేపీ-1, ఇతరులు-1. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీలో 10 వార్డుల్లో కాంగ్రెస్- 5, బీఆర్ఎస్ -5 నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో కాంగ్రెస్-10, బీఆర్ఎస్-7, బీజేపీ-1, ఇతరులు-2. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో 16 వార్డుల్లో >>2

# 'సృష్టి' గోల్‌మాల్‌పై మళ్లీ ఇడి విచారణ

**మనీలాండరింగ్ కేసులో డా. నమ్రత అరెస్టు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సలచంనం రేపిన యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసర్చ్ సెంటర్ అలియాస్ సృష్టి ఆ సుపత్రి సరోగసి స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మరోసారి విచారణ చేబట్టింది. గత ఏడాది జూలై నెలలో వెలుగు చూసిన ఈ స్కాంలో చైల్డ్ ట్రాఫికింగ్ అక్రమాలను నాటి ఉత్తర మండల (ప్రస్తుత సికింద్రాబాద్ జోన్) పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. పిల్లలు కలగని దంపతులకు సరోగసి ద్వారా పిల్లలు కనేలా చేస్తామని లక్షలాది రూపాయలు దండుకుని, నవజాత శిశువులను శిశు విక్రయ ముఠాల నుంచి కొనుగోలు చేసి ఈ పసికందులను దంపతులకు అంటగడు తున్నట్లు పోలీసులు తేల్చడం విదితమే. ఈ కేసులో ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ న మ్రతతో పాటు 40 మంది అరెస్టు చేయగా మరో 10 మందికి పైగా నేరగాళ్లు ఇప్పటికీ పరారీలో వున్నా రు. వీరి కోసం దేశ వ్యాప్తంగా గాలిస్తునా న్నరు. కాగా సృష్టి ఆసుపత్రి దేశ వ్యాప్తంగా గల శిశు విక్రయ ముఠాలతో సంబంధాలు కలిగి వుండి, పదుల కోట్ల రూపాయలను దండుకుందని, ఇద ంతా మనీలాండరింగ్ కోణంలో జరిగిందని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సైతం నిర్దారించిన దీనిపై గత ఏడాది ఆగస్టు నె లలో విచారించేందుకు రంగంలో దిగి సోదాలు చేబట్టింది. ఈ క్రమంలో సృష్టి ఫర్టిలిటీ కేంద్రంపై హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసు వివ రాలను ఈడీ అధికారులు అప్పట్లోనే తీసుకుని కేసు మనీలాండరింగ్ కోణంలో కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా ఈడీ అధికారులు >>2



## పార్లమెంటు మార్చి 9కి వాయిదా

**లోక్‌సభ స్పీకర్‌పై విపక్షాల అవిశ్వాస తీర్మానం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్రపతి ప్రసంగం నుంచి రోజు మినహా మిగిలిన అన్ని రోజులూ ఉభయ సభల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం, వాగ్వాదం, వాయిదాలతో నడిచింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రిటైర్డ్ ఆర్మీ చీఫ్ నరవణె రాసిన పుస్తకం చేతబట్టి అందులోని అంశాలను సభలో ప్రస్తావనతో మొదలైన రభస కొనసాగింది. చివరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ లోక్‌సభలో రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించకుండానే ఆమోదించేశారు. ఇదిలా ఉండగా, రాహుల్‌గాంధీకి మాట్లాడే >>2

# కాంగ్రెస్‌కు 75.8% స్థానాలు

**116 మున్సిపాలిటీల్లో 83 'హస్త'గతం**

**7 కార్పొరేషన్లలో 4 చోట్ల స్పష్టమైన మెజారిటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** పల్లెలతో పాటు పట్టణాల్లోనూ ఓటర్లు కాంగ్రెస్ కే పట్టం కట్టారు. వరుసగా వచ్చిన అన్ని ఎన్నికల్లోనూ హస్తం హవా పెరుగుతూ వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నుంచి మధ్యలో వచ్చిన ఉప ఎన్నికలు.. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలు.. తాజాగా పురపాలక, నగర పాలక ఎన్నికల్లోనూ రాష్ట్రంలోని ఓటర్లు కాంగ్రెస్‌కు బ్రహ్మ రథం పట్టారు.రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో 88 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యత సాధించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఓటర్లు ప్రజా ప్రభుత్వం పాలనకు మొగ్గు చూపారు. అన్ని జిల్లాల్లోనూ అధికార పార్టీకే జైకొట్టారు.7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగితే 4 చోట్ల కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులే ఎక్కువ డివిజన్లను సాధించారు. కొత్తగూడెం కార్పొరేషన్లో కూడా మొత్తం 60 వార్డులలో కాంగ్రెస్ 22 సీట్లు గెలుచుకుంది. మిత్ర పక్షంగా ఉన్న సీపీఐ కూడా 22సీట్లు గెలుచుకుంది. మిగతా పార్టీలు, >>2



సింగరేణి సింఎండిగా బాధ్యతలు చేపట్టిన జ్యోతి బుద్ధ ప్రకాశ్ శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

## అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తాం: డిసిఎం భట్టి

>> మరో రెండు చోట్ల హాంగ్ ఏర్పడిందని అన్నారు. అక్కడ బిజెపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్లు ఉన్నారు, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. గత రెండు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద ఎత్తున మున్సిపల్ స్థానాలు రావడం సంతోషం కలిగించే విషయం అన్నారు. అభివృద్ధి ,సంక్షేమం విశ్వసనీయతకు రాష్ట్ర ప్రజలు పెద్దపీటవేశారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ఈ ఫలితాలతో తేటతెల్లమైందని డిప్యూటీ సిఎం తెలిపారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్, బిజెపి నేతలు ప్రతిరోజు గాలి కబుర్లు చెబుతూ కట్టు కథలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పైన కాంగ్రెస్ పార్టీ పైన చేస్తున్న విమర్శలను గమనించి రాష్ట్ర ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన తీర్పును ఇచ్చారని అన్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వం బాధ్యత మరింత పెరిగిందని అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఈ ఫలితాలతో స్పష్టమైందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో, ఆ తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ తరువాత పంచాయతీ ఎన్నికల్లో వరుసగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని, ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని డిప్యూటీ సిఎం సూచించారు. ప్రసారమాధ్యమాల్లో కనిపించాలని, ప్రజల్లో ఉనికిని కాపాడుకోవాలని ప్రతిపక్షాలు కట్టు కథలు అల్లడం, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని డిప్యూటీ సిఎం సూచించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలని ప్రజాస్వామ్య వాదిగా తాను బలంగా కోరుకుంటానని డిప్యూటీ సిఎం తెలిపారు. సంపూర్ణ విజయం కోసం శ్రమించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 37 మున్సిపాలిటీల్లో 'హాంగ్' ఫలితం

>> కాంగ్రెస్- 8, బీఆర్ఎస్- 8. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డుల్లో కాంగ్రెస్-8, బీఆర్ఎస్ -5, బీజేపీ-1, ఇతరులు-2. సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీలో 28 వార్డుల్లో కాంగ్రెస్-13, బీఆర్ఎస్-5, బీజేపీ-8, ఇతరులు-2. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో 30 వార్డుల్లో కాంగ్రెస్-10, బీఆర్ఎస్-12, బీజేపీ-4. మేడ్చల్ జిల్లా ఆలియాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో కాంగ్రెస్-8, బిఆర్ఎస్-7, బిజెపి-3. గద్వాల మున్సిపాలిటీలో 37 వార్డుల్లో కాంగ్రెస్-16, బీఆర్ఎస్-11, బీజేపీ-7. జనగామ మున్సిపాలిటీలో 30 వార్డుల్లో కాంగ్రెస్-12, బీఆర్ఎస్-13, ఇతరులు-5. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటిలో 20 వార్డుల్లో కాంగ్రెస్-6, బీఆర్ఎస్-8, బిజెపి-4, ఇతరులు-2. మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలో 15 వార్డుల్లో కాంగ్రెస్-6, బిఆర్ఎస్-5, బీజేపీ-4. జగిత్యాల జిల్లాలో రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డుల్లో కాంగ్రెస్-3,బిఆర్ఎస్-3, బీజేపీ-5, ఇతరులు-1 విజయం సాధించారు,సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ మున్సిపాలిటీలో 37 వార్డుల్లో కాంగ్రెస్-14, బిఆర్ఎస్-15, బీజేపీ-3, ఇతరులు-5,మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డుల్లో కాంగ్రెస్-14, బీఆర్ఎస్-14, బీజేపీ-1, ఇతరులు-5. ఇంద్రేశం మున్సిపాలిటీలో 18 వార్డులో కాంగ్రెస్-6, బీఆర్ఎస్-9, బీజేపీ-2, ఇతరులు-1. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డుల్లో బీఆర్ఎస్-6, కాంగ్రెస్-5, ఇతరులు-1 సాధించారు. కాగా, ఎన్నికల ఫలితాల వేళ క్యాంపు రాజకీయాలు జోరందుకున్నాయి. గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు తరలించేందుకు ఆయా పార్టీల నాయకులు పోటీపడుతున్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో పలుచోట్ల మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో మేయర్, ఛైర్మన్ పీఠాలే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. మరోవైపు ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే ఆయా పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలిస్తున్నారు. తమ అభ్యర్థులు ప్రలోభాలకు లొంగకుండా తమ ఆధీనంలో ఉండే విధంగా ఆయా పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. ఈ క్రమంలోనే సంగారెడ్డి, నిజామాబాద్, సూర్యాపేట, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్‌లో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. స్వతంత్ర అభ్యర్థులను క్యాంపులకు తరలించేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు పోటీపడ్డారు. ఇస్నాపూర్‌లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవడంతో ఛైర్మన్ పీఠంకోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీపోటీగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక్కడ మొత్తం 26 వార్డులకు 10 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందగా, బిఆర్ఎస్-12, స్వతంత్రులు నాలుగు వార్డుల్లో విజయం సాధించారు. దీంతో స్వతంత్రులను శిబిరాలకు తరలించేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలు పోటీపడ్డారు. ఈ క్రమంలోనే ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. ఇస్నాపూర్‌లో ఓ ఇండిపెండెంట్ అభ్యర్థిని కాంగ్రెస్ నేతలు తరలించే క్రమంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుతగలడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. సూర్యాపేట మున్సిపాలిటీలో విజయం సాధించిన 31 మంది కౌన్సిలర్లను కాంగ్రెస్ నాయకులు క్యాంపునకు తరలించారు. ఛైర్మన్ ఎన్నిక పూర్తయ్యేంతవరకు ఫిరాయింపులకు పాల్పడకుండా ఉండేందుకే ఆ పార్టీ నేతలు ముందస్తు చర్యలను చేపట్టారు. అభ్యర్థులు ప్రత్యర్థి పార్టీల బేరసారాలకు లొంగకుండా, తమ ఆధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

### నాకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు ఇస్తా: స్వతంత్ర అభ్యర్థి

మరోవైపు జనగామలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత తలెత్తింది. హంగ్ ఏర్పడటంతో స్వతంత్ర అభ్యర్థి మద్దతు కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిని తీసుకువెళ్లేందుకు 2 పార్టీల శ్రేణులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తనకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు ఇస్తానని స్వతంత్ర అభ్యర్థి ప్రకటించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులు మాజీ శాసన సభ్యుడు గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో హైదరబాద్‌లోని శిబిరానికి ఇప్పటికే తరలివెళ్లారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా తమ పార్టీ అభ్యర్థులను హైదరాబాద్‌కు తరలించినట్లుగా తెలిసింది. ఆదిలాబాద్ జిల్లాలో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే జోగురామన్న, కాగజ్‌నగర్‌లో కోనేరు కోనప్ప, క్యాతన్‌పల్లిలో బాల్కసుమన్‌ల పర్యవేక్షణలో బీఆర్ఎస్ అభ్యర్థులను ఇప్పటికే రహస్య ప్రాంతాలకు తరలించినట్లుగా తెలిసింది. మరోవైపు హస్తం పార్టీ నేతలు కూడా తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన క్యాంపు ఆఫీస్‌నకు గురువారమే అభ్యర్థులను పిలిపించి ప్రత్యేక బస్సుల్లో వారిని వేరే చోటుకు తరలించారు. వర్ధన్నపేట 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కిడ్నాప్ వర్ధన్నపేట మున్సిపాలిటీ రాజకీయం కీలక మలుపు. 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి షబారాణి ఓటు ఛైర్మన్ ఎంపికలో కీలకం కావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు కిడ్నాప్ చేసినట్టు తండావాసులు ఆరోపిస్తున్నారు. మా అభ్యర్థిని మాకు అప్పగించండి అని తండావాసులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కి వెళ్లగా నేరుగా తన అనుచరులు తమపై చేయి చేసుకున్నారని స్వతంత్ర అభ్యర్థి తరఫు నాయకులు ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి 563పై కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్‌తో వాహనాలు నిలిచిపోయాయి. చావడానికైనా సిద్ధమంటూ వారి అభ్యర్థిని అప్పగించండి లేదంటే కదిలేది లేదు అని తండావాసులు అన్నారు. ఎన్నికల ఫలితాల్లో మెజారిటీ మార్కు దాటేందుకు అవసరమైన వార్డుల్లో గెలుపొందకపోతే ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓట్లతో గెలుచుకునేందుకు సిద్ధమవుతున్నాయి.

# పట్టణ కంకణం 'చేతి'కే

>> నల్గొండ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ సాధించగా, మహబూబ్‌నగర్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాలు గెలుచుకుని సమ ఉజ్జీలుగా నిలిచాయి. మరోవైపు, బీజేపీ తమకు బలమైన పట్టున్న నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఈ రెండు ప్రాంతాలు బీజేపీ సిట్టింగ్ లోక్‌సభ స్థానాలు కావడం గమనార్హం. వార్డుల వారీగా చూస్తే సగానికి పైగా కాంగ్రెస్‌కే దక్కాయి. మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను, శుక్రవారం రాత్రి 10-30 గంటల వరకు 2,581 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో కాంగ్రెస్ 1,347 వార్డులు గెలుచుకోగా, బీఆర్ఎస్ 719, బీజేపీ 263 వార్డుల్లో విజయం సాధించాయి. ఎంఐఎం, ఇండిపెండెంట్లు,ఇతరులు కలిపి 252 స్థానాలను దక్కించుకున్నారు. కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్లకు గాను వెలువడిన 413 ఫలితాల్లో, కాంగ్రెస్ 193, బీఆర్ఎస్ 63, బీజేపీ 76, ఎంఐఎం,ఇండిపెండెంట్లు, ఇతరులు 82 స్థానాలు కైవసం చేసుకున్నారు. ఇప్పటి వరకు వచ్చిన మున్సిపల్ ఫలితాల మేరకు కాంగ్రెస్ 1540 స్థానాలు గెలుచుకుంది.

**మున్సిపాలిటీ వార్డులు(2582)**

**కాంగ్రెస్-1347,బిఆర్ఎస్-719, బిజెపి-263, ఇతరులు 252**

**7 మున్సిపల్ కార్పొరేషన్లు-డివిజన్ల(414)వారీగా ఫలితాలు**

| కార్పొరేషన్ పేరు | కాంగ్రెస్ | బిఆర్ఎస్ | బిజెపి | ఇతరులు |
|---|---|---|---|---|
| రామగుండం(60) | 38 | 13 | 1 | 8 |
| నిజామాబాద్(60) | 17 | 1 | 28 | 14 |
| మహబూబ్‌నగర్(58) | 29 | | 14 | 78 |
| మంచిర్యాల(60) | 44 | 8 | 5 | 3 |
| కరీంనగర్(66) | 14 | 9 | 30 | 13 |
| నల్గొండ(48) | 27 | 9 | 4 | 8 |
| కొత్తగూడెం(60) | 22 | 8 | 1 | 29 |

## రెండేళ్ల ప్రజాపాలనకు పూర్తి ఆమోదం

>> ప్రపంచ స్థాయి ప్రణాళికలు,కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని పేర్కొన్నారు. పార్టీ పట్ల వారికి ఉన్న అంతులేని అభిమానానికి నిదర్శనమని ట్వీట్ ద్వారా ప్రకటించారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని పేర్కొన్నారు. అదేవిధంగా..రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద వర్గాల ఆధారిత ప్రజా సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ.. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.



శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయంతో గాంధీభవన్ ఎదుట సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు

## పార్లమెంటు మార్చి 9కి వాయిదా

అవకాశం కల్పించ లేదంటూ కాంగ్రెస్ సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలు నినాదాలతో చేస్తూ స్పీకర్ పోడియంను చుట్టుముట్టడం, ప్రధాన మంత్రి సీటు వద్ద ఆందోళన చేయడం ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రధానిపై దాడికి కుట్ర అంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో ప్రకటన చేయడం రాజకీయ వివాదానికి దారితీసింది. దీనిపై అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటలయుద్ధం సాగింది. అంతటితో ఆగకుండా స్పీకర్ చాంబర్‌లోకి విపక్ష ఎంపీలు చొరబడి స్పీకర్‌ను, ప్రధాని మోదీని హెచ్చరిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వీడియోలు విడుదల చేసి ఆరోపణలు గుప్పించారు. దీనిపైనా పరుషపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు సాగాయి. స్పీకర్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. ఈ తీర్మానంపై చర్చ ముగిసేంతవరకు తాను సభకు హాజరు కానని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అవిశ్వాస తీర్మానంపై మార్చి 9న చర్చకు అనుమతించే అవకాశ ముందని స్పీకర్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చలో భాగంగా ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఎప్స్టీన్ ఫైల్స్ ప్రస్తావన చేయడం రాజకీయ దుమారం చెలరేగింది. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. తానే తప్పు చేయలేదని ఆను కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా లోక్‌సభలో ఏ విధమైన చర్చ లేకుండానే 13 రోజులు సభ సాగింది. అటు రాజ్యసభలో ఆరంభంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య రభస చోటుచేసుకున్నా, ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపైనా, బడ్జెట్‌పైనా చర్చ సాగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో పాల్గొని ప్రసంగించారు. బడ్జెట్‌పైనా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం(తాత్కాలిక)పై వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రకటన చేశారు. శుక్రవారం ఉభయ సభల్లో ఎలాంటి చర్చలేకుండానే వాయిదా పడటం విశేషం. దీంతో బడ్జెట్ సమావేశాలు తొలివిడత ముగిశాయి. మార్చి 9నుంచి రెండో విడతసమావేశాలు ఆరంభం కానున్నాయి.

# బలమైన విపక్షంగా బిఆర్ఎస్

>> మున్సిపల్ ఎన్నికల్లో కష్టమే అన్న ప్రచారాలను తిప్పికొట్టింది బీఆర్ఎస్ క్యాడర్. మున్సిపల్ ఎన్నికలకు పక్కాగా సిద్ధమైన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో విజయవంతమైంది. ఓవైపు సోషల్ మీడియాలోరు గ్యారంటీల అమలును, ప్రభుత్వ తీరును ప్రశ్నించి కాంగ్రెస్ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేసింది. మరోవైపు ప్రజా క్షేత్రంలో సమస్యలను ఎత్తి చూపుతూ ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహించింది. ఫలితంగా మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసి.. బీ టీమ్ అన్న ముద్ర వెయ్యాలని చూసిన రెండు జాతీయ పార్టీలకు బిఆర్ఎస్ షాక్ ఇచ్చింది. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోకపోయినా 63 డివిజన్లను కైవసం చేసుకుంది, 25 మున్సిపాలిటీలు గెలుపొందడమే కాకుండా 719 వార్డుల్లో సత్తా చూపింది. 35 చోట్ల హంగ్ ఏర్పడడం బీఆర్ఎస్ పుంజుకున్న తీరుకు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం అంతా తిరుగుతూ భారీ సభలు పెట్టినా.. పోలీసు అంగబలం,

అధికార ప్రభావం, ఆర్థిక శక్తిని ఎదుర్కొంటూనే సాధించి ఈ ఫలితాలు బీఆర్ఎస్ క్యాడర్‌కు కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని గులాబీ పార్టీ వర్గాలు అంటున్నాయి.

# కాంగ్రెస్‌కు 75.8% స్థానాలు

>> ఇండిపెండెంట్లు కలిసి మిగతా స్థానాలు గెలుచుకున్నారు.నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్‌కు అధిక్యత స్వల్పంగా తగ్గినప్పటికీ అనిచ్ఛిత ఫలితాలు రావడం హంగ్ కు దారి తీసినట్లయింది. ఎన్నికలు జరిగిన అన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారు. ఓటర్లందరూ ప్రజా ప్రభుత్వంపై తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రదర్శించారు.ఇటీవల డిసెంబర్లో స్థానిక సంస్థల(పంచాయతీలు) ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలోనూ కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించింది. అంటే రాష్ట్రంలో పల్లెలైనా, పట్టణాలైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే జై కొట్టారు. తమ అద్భుతమైన తీర్పుతో ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు, రోజూ మాట్లాడే అబద్ధాలకు చెంప పెట్టులాంటి తీర్పునిచ్చాని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి..మున్సిపాలిటీల్లో ఇప్పటివరకు వచ్చిన ఫలితాల ప్రకారం 116 మున్సిపాలిటీల్లో 83 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 16 సీట్లలో బీఆర్ఎస్, 2 చోట్ల బీజేపీ (ఆదిలాబాద్, నారాయణపేట), 2 చోట్ల ఇతర పార్టీలు (భైంసా ఎంఐఎం, వడ్డేపల్లి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్) ఆధిక్యతలో ఉన్నాయి.గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం లాంటి కార్పొరేషనలలో ఎన్నికలు ఇంకా జరగలేదు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన దాదాపు 81 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏకంగా 68 నియోజకవర్గాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. వాళ్లందరికీ కాంగ్రెస్ పార్టీ ఎంతో రుణపడి ఉంది.రాష్ట్రంలో ఇటీవల 12,702 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, రెబెల్స్ కలిసి 8335 గ్రామ పంచాయతీలు గెలుచుకున్నారు. దాదాపు 66శాతం ఫలితాలను కాంగ్రెస్ పార్టీ సాధించింది. అప్పటితో పోలిస్తే మున్సిపల్ ఫలితాల్లో కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పెరిగింది. ఈ రోజు మున్సిపాలిటీల ఫలితాలను చూస్తే ఏకంగా 75.8శాతం ఫలితాలను ఈ రోజు ప్రజా ప్రభుత్వం సాధించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలు జరిగాయి. ఈ రెండు ఉప ఎన్నికలలో అదే తీరుగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు.మొన్న 94 శాసనసభ నియోజక వర్గాల పరిధిలో పంచాయతీ ఎన్నికలు జరిగితే... కాంగ్రెస్ పార్టీ 87 స్థానాల్లో విజయం సాధించింది. ఈ రోజు 81 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగితే 68 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలన్నీ కలిసి 13 నియోజకవర్గాల్లో కొంత ప్రభావం చూపించాయి.ఇక ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయాయి. ప్రజా ప్రభుత్వం ఏ పని చేసినా.. అవినీతి ఆరోపణలు అంటూ వ్యాఖ్యానించినా.. పట్టణ ప్రాంత ప్రజలు వారిని ఏమాత్రం విశ్వసించలేదు.ప్రజా ప్రభుత్వం వైపే నిలిచి.. కాంగ్రెస్ సర్కారు విశ్వసనీయతను నొక్కి చెప్పారు. ఆఖరికి ఇటీవల జరిగిన సమ్మక్క, సారక్క జాతరను రూ.250 కోట్లతో ప్రగతి పనులు చేపడితే కూడా అందులోనూ అవినీతి అంటూ ప్రతిపక్ష పార్టీలు అనవసర ప్రచారం చేసినా.. వారి మాటలను ప్రజలు ఏమాత్రం నమ్మకపోవడం గమనార్హం.ఇక బీఆర్ఎస్ నేతలు ఈ మున్సిపల్ ఎన్నికలు రెఫరెండం అంటూ వ్యాఖ్యానించారు. అయితే, ఇప్పుడు మున్సిపల్ ప్రజలు, నిన్న పంచాయతీ గ్రామాల ప్రజలు, మొన్న పార్లమెంటులో, బై ఎలక్షన్స్ లోనూ.. అవతలి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రజా ప్రభుత్వం వైపే అందరూ నిలవడం రేవంత్ సర్కారు విశ్వసనీయతను సర్వత్రా గుర్తించాల్సిన విషయమని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణ రైజింగ్ కింద ప్రజా ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధికి... రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు దాదాపు 17 వేల కోట్లు ఖర్చు చేస్తూ... ప్రగతి చేపడుతున్న నేపథ్యంలో అర్బన్ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ వైపు పెద్ద ఎత్తున నిలిచారు. ఈ రెండెండ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణ ప్రజానీకం హస్తం పార్టీకి అండగా నిలిచారు. మొత్తంగా రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ పెరుగుతున్నది.తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా.. ప్రతి పట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ ప్రకటించడం, తానే మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం, 30 లక్షల మంది పేదలకి రేషన్ కార్డులు, నిరుపేదలందరికీ సన్న బియ్యం, పట్టణాల్లో ప్రగతి పనులకు రూ.17 వేల కోట్లు ఖర్చు చేయడం, ప్రభుత్వ సంక్షేమ సంస్థల్లో చదువుతున్న 7.5 లక్షల మంది విద్యార్థులకు 40 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, ఆర్టీసీలో ప్రతి మహిళకు ఉచిత రవాణా, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, పేదవాడికి సొంతింటి కల నేరవేర్చేందుకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్యానికి రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల పెంపు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు వంటి ప్రగతి పనులను మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రజలు సంపూర్ణంగా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు.ముఖ్యమంత్రిగా..మున్సిపల్ మంత్రి.

### 'సృష్టి' గోల్‌మాల్‌పై మళ్లీ ఇడి విచారణ

>> సికింద్రా బాద్‌లోని ఆసుపత్రితో పాటు విజయవాడ, వైజాగ్‌లలో దీనికి అనుబంధంగా వున్న ఆసుపత్రులలోనూ తనిఖీలు చేబట్టి పత్రాలు జప్తు చేశారు. మూ డు ప్రాంతాల్లో గల ఆసుపత్రుల బ్యాంకు ఖాతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి కొన్నింటిని జప్తు చేశారు. సృష్టి ఆసుపత్రిపై ఈడీ విచారణ కొనసాగుతు ండగానే తొమ్మిది నెలల తరువాత శుక్రవారం నాడు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను విచారణ కోసం కార్యాలయానికి పిలిపించి అరెస్టు చేశారు.గతంలో తాము నమోదు చేసిన కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా అప్పటికే ఆమెను హైదరాబాద్ పో లీసులు అరెస్టు చేయడంతో కుదరలేదు. దీని తరువాత ఆమెను మనీలాండరింగ్ కేసుకు సంబంధించి విచారణ కోసం పలుమార్లు పిలిచినా సరిగ్గా స్పందించలేదు. దీంతో పిఎంఎల్ఎ చట్టం కింద ఆమెను అరెస్టు చేసిన ఈడీ అధికారులు నాంపల్లి ఈడీ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన ఈడీ కోర్టు

### వారం - వర్జ్యం

14-02-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
ద్వాదశి మ.3.58
పూర్వాషాఢ సా.6.12
వర్జ్యం : రా.2.43-4.25
దు.ఉ.6.35-8.09
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** ఓర్పు, నేర్పులతోనే కార్యసాధన జరుగుతుంది. సహనమునకు పరీక్షలు ఎదురు అవుతాయి.విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృషభం:** ముఖ్యముగా గంటలు - గంటలుగా ప్రతి విషయంలో ఆలోచించే విధానానికి స్వస్తి చెప్పండి.

**మిథునం:** మీ సలహాలు, నైపుణ్యము మీకుకాక ఇతరులకు ఉపయోగ పడతాయి. వస్తు భద్రత పట్ల జాగ్రత్త.

**కర్కాటకం:** మీకు రావలసిన ప్రతిఫలము కొద్దిగా మాత్రమే చేతికి అందుతుంది. సోదరులు నుండి సాయం అందుకుంటారు.

**సింహం:** న్యాయబద్ధముగా రావలసిన ధనము వాయిదాల పద్ధతిలో డొనేషన్స్‌ను స్వీకరించినట్లుగా తీసుకోవలసి వస్తుంది.

**కన్య :** గత అనుభవం ద్వారా కొన్ని సమస్యల నుండి తప్పించుకోగలుగుతారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల:** కుటుంబ సభ్యుల అభివృద్ధికై మీరు ఎక్కువ శ్రమ చేయవలసి వస్తుంది. ఆర్థిక పరిస్థితి సాధారణంగా వుంటుంది.

**వృశ్చికం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తుల నుండి దూరంగా వుండడం మంచిది. ఉద్యోగులకు బదిలీలు.

**ధనుస్సు:** అనుకూల ఫలితాలు ప్రతికూల ఫలితాలు సరిసమానంగా ఉంటాయి. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** బాధ్యతల వెనుక ఉన్న క్లిష్టమైన సమస్యలు ఒక్కొకటిగా మీ ముందుకు వస్తాయి.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**కుంభం:** నిర్వహించలేక పారిపోతారని ఇతరులు వేసిన అంచనాలు తలక్రిందులు చేస్తారు. శ్రమ అధికం ఉంటుంది.

**మీనం:** నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. వాక్చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు.వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యుత్ డిస్కంల నష్టాలు తగ్గించాలి

## పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయడం కీలకం

## సంస్కరణల కమిటీ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) నష్టాలను తగ్గించే చర్యలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర పంపిణీ సంస్కరణల కమిటీ రెండవ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. విద్యుత్ పంపిణీ రంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన భారత ప్రభుత్వ పథకాలతో ఆర్థిక చిక్కులు, నిధుల విధానాలు మరియు కలయికపై కమిటీ చర్చించింది. అలాగే పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం మరియు ధర్తి ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద సమర్పించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలు ముఖ్యంగా పంపిణీ సంస్థలను పటిష్టం చేయడం అత్యవసరమని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వ్యవస్థ బలోపేతం, మొత్తం సాంకేతిక, వాణిజ్య నష్టాలను తగ్గించడం, స్మార్ట్ మీటరింగ్ అమలు, ఫీడర్ విభజన, మౌలిక సదుపాయాల పెంపుదలకు కృషి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ల డిజిటలైజేషన్ వంటి కీలక అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత మరియు మొత్తం సామాజికఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి గాను విద్యుత్ పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేయడం అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేర్కొన్నారు. ఈ పాల్గొన్న ఇంధన, ఆర్థిక శాఖ మరియు దక్షిణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొని, తమ తమ విభాగాల్లో కొనసాగుతున్న సంస్కరణలు, మౌలిక సదుపాయాల బలోపేతానికి తాము తీసుకున్న చర్యలు, ప్రతిపాదిత ఆధునీకరణ పనుల స్థితి గతులను గూర్చి వివరించారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఆర్‌టిసి

## పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు.. ఆర్‌టిసి ఎండి వై నాగిరెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:** హైదరాబాద్‌లో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరవాసులను అనారోగ్యానికి గురి చేసే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించాలని టిజిఎస్‌ఆర్‌టిసి నిర్ణయించింది. పాత డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రెట్రో ఫిట్‌మెంట్ సాంకేతికతపై సంస్థ దృష్టి సారించింది. అందులో భాగంగా రెట్రో ఫిట్‌మెంట్ కోసం గత ఏడాది సెప్టెంబర్ 15న టెండర్లు పిలువగా సెప్టెంబర్ 30 నాటికి టెండర్ ప్రక్రియ ముగియడంతో సాయి గ్రీన్ మొబిలిటీ సంస్థకు 200, కల్యాణి పవర్ ట్రైన్ లిమిటెడ్‌కు 40 బస్సులను రెట్రో ఫిట్మెంట్ చేసే బాధ్యతను ఆర్టీసీ అప్పగించింది. 2027 నాటికి హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల 2800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గి ప్రజా రవాణా పెరగడంతో కాలుష్యం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు తగ్గి ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని ఆరు డిపోల పరిధిలో 325 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాదిలో మరో 175 బస్సులు అందుబాటులోకి రానున్నాయి. రాబోయే బస్సుల కోసం అదనంగా 19 డిపోలలో చార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు.

కొత్తగా 10 డిపోలు, 10 చార్జింగ్ కేంద్రాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ. 392 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. 2023లోనే ముషీరాబాద్ డిపోకు చెందిన ఒక డీజిల్ బస్సును ప్రైవేటు సంస్థ సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుగా మార్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గేమ్‌ఛేంజర్‌గా సన్నబియ్యం పంపిణీ పథకం

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తోన్న విప్లవాత్మక సన్నబియ్యం పంపిణీ పథకం మున్సిపల్ ఎన్నికల్లో గేమ్‌ఛేంజర్‌గా మారిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు.



పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన స్పందించారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీతోపాటు రాష్ట్ర జనాభాలో 85 ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ వట్టి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతోపాటు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న 200 యూనిట్ల విద్యుత్ సరఫరా వంటి పథకాలు పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయన్నారు. వీటన్నింటిని మించి సాగునీటిరంగంలో సాధించిన విజయాలు, యావత్ భారతదేశ చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడులు, అదే స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియతోపాటు రైతాంగానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయన్నారు.మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు పట్టణ ప్రజలు ఆమోదించి పట్టం కట్టారన్నారు. పురపాలక సంఘం ఎన్నికల్లో ఫలితాలు ముందుగా ఊహించినవేనని, యావత్ తెలంగాణా సమాజం కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తోందనడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. హుజుర్‌నగగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్‌నగర్, నేరేడుచర్లతో పాటు కోదాడ,సూర్యాపేట పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ... సూర్యా పేట జిల్లా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోట అని మరోమారు రుజువైనందన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం

### 44 వార్డుల్లో ఘన విజయం.. బహుదూరంలో విపక్షాలు

**నస్పూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ధీమా వ్యక్తం చేసిన ప్రేమ్ సాగర్ రావు అంచనాలకు తగ్గట్లుగా ఫలితాలు వెలువడ్డాయి. కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 44 స్థానాలను కైవసం చేసుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ ఎన్నికల్లో విపక్షాలు నామ మాత్రపు స్థానాలకే పరిమితమయ్యాయి. బీఆర్ఎస్ 8 వార్డుల్లో, బీజేపీ 5 వార్డుల్లో, ఏఐఎఫ్‌బీ 2 వార్డుల్లో, జనసేన ఒక వార్డులో విజయం సాధించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ విజయానికి తోడ్పడ్డాయి. అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసు కెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతమయ్యాయి. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో పాటు మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంచిర్యాల కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఈ ఫలితాలు నిరూపించాయని నాయ కులు పేర్కొంటున్నారు. తొలిసారి జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో తిరుగు లేని విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. పార్టీ కార్యకర్తలు పట్టణంలో పెద్దఎత్తున సంబరాలు జరుపు కున్నారు. భారీ మెజారిటీ సాధించిన నేపథ్యంలో మంచిర్యాల తొలి మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అధిష్టించే అదృష్టం ఎవరికి దక్కు తుందో తెలుసుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికపై అటు ప్రజలు, ఇటు పార్టీ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది.

## చరిత్ర సృష్టించిన ట్రాన్స్‌జెండర్

### శివనేనిగూడెం కౌన్సిలర్



నాగిళ్ల సుధాకర్

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీలో ఒకటో వార్డు శివనేని గూడెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్ 102 ఓట్ల మెజార్టీతో గెలుపొంది రాష్ట్రంలోనే కౌన్సిలర్‌గా మొదటి ట్రాన్స్‌జెండర్‌గా రికార్డ్ సృష్టించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా ట్రాన్స్ జెండర్‌గా గెలిచిన ఘనత సుధాకర్‌కు దక్కుతుంది. గెలిచిన తర్వాత సుధాకర్ మాట్లాడుతూ తాము కూడా ప్రజాసేవలో ముందుంటామని, అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తనను గెలిపించాలని వారి నమ్మకాలను అమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 9 కాంగ్రెస్ రెండు వార్డుల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.

## ఎటూ తేలని అలియాబాద్

### కాంగ్రెస్, బిఆర్ఎస్ హోరాహోరీ

### ఇండిపెండెంట్లపై ఇరు పార్టీల ఆశలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అలియాబాద్ మున్సి పల్ ఎన్నికల వార్డుల ఫలితాల్లో చైర్మన్ పదవిని దక్కించుకోవటానికి కాంగ్రెస్ కు, బిఆర్ఎస్ పార్టీలకు సరిపోను మెజార్టీ స్థానాలు రాకపోవటంతో గెలుపొందిన బిఎస్‌పి, ఇండిపెండెంట్ అభ్యర్థులకు డిమాండ్ పెరిగింది. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగింది. అయితే ఈ అలియాబాద్ మున్సిపాల్టీలో 20 వార్డులు ఉండగా వీటిలో కాంగ్రెస్‌కు-8 స్థానాలు, బిఆర్ఎస్‌కు-7స్థానాలు, బిజెపికి-3 స్థానాలు, బిఎస్‌పికి-1, ఇండిపెండెంట్-1 స్థానాల్లో గెలుపొటంతో ఏ పార్టీకి చైర్మన్ పదవి దక్కించుకోవటానికి సరైన మెజార్టీ దక్కక పోవటంతో ఉత్కంఠత నెలకొంది. అయితే కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బిఎస్‌పి, ఇండిపెండెంట్ నుంచి గెలిచిన గూడె వెంకటేశ, గాదె వెంకటేశలు ఇద్దరు కాంగ్రెస్ క్యాంపునకు వెళ్లినట్లు తెలుస్తుంది.

అయితే వైస్‌చైర్మన్ పదవిని వారు ఇద్దరు కూడ డిమాండ్ చేసినట్లు సమాచారం. అలియాబాద్ చైర్మన్ స్థానం (జనరల్-మహిళ) రిజర్వేషన్ కావటంతో వారు వైస్‌చైర్మన్ పదవి అడుగుతున్నట్లు సమాచారం. బిజెపి కూడ 3స్థానాల్లో విజయం సాధించటంతో వీరు కూడ కీలకంగా మారినట్లు చెప్పవచ్చు. చైర్మన్ స్థానం దక్కాలన్నా 11వార్డుల కౌన్సిలర్లు మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. కాంగ్రెస్‌కు దక్కాలన్నా గెలిచిన మరో అభ్యర్థి అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా రావటం చర్చనీయాంశంగ మారింది. ఈ నెల 16వ తేదీన చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. అయితే మరో రెండు రోజుల పాటు క్యాంపు రాజకీయాలు కొనసాగనున్నాయి. సోమవారం జరుగనున్న చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఎన్నిక వరకు ఈ ఉత్కంఠత కొనసాగనుంది. అయితే బిఆర్ఎస్‌కు బిజెపి మద్దతు ఇచ్చినా మరో స్థానం కావాల్సి ఉంటుంది. ఏ పార్టీకి సరిపోను ఫలితాలు రాక చైర్మన్ పదవి చర్చనీయాంశంగ మారింది.

## సిరిసిల్లలో బిఆర్ఎస్ జయకేతనం

### మున్సిపాలిటీపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయాన్ని సాధించింది. అధికార కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేవలం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి. సిరిసిల్లలో బిఆర్ఎస్ ప్రభంజనంతో మొత్తం 39 వార్డుల్లో 27 స్థానాలను బిఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని సాధించారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ, బల మైన పోటీ ఇస్తుందనుకున్న బిజెపి పార్టీలు కూడ విడివిడిగా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కాంగ్రెస్ 6, బిజెపి 5, స్వతంత్ర అభ్యర్థి ఒకరు ఎన్నికల్లో గెలుపొందారు. మున్సిపల్ విజయంతో తన సొంత నియోజకవర్గమైన సిరిసిల్లలో కల్వకుంట్ల తారకరామారావుకు ఉన్న పట్టు మరోసారి నిరూపితమైంది. కెటిఆర్ నాయకత్వంలో సిరిసిల్ల మున్సిపాలిటీ మరోసారి వార్తల్లో నిలిచింది. మున్సిపల్ ఎన్నికల పలితాలు శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని సినారె కళామందిరంలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. మొదటగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించారు. ఆ తరువాత 39 వార్డులకు సంబంధించిన ఓట్లను లెక్కించగా బిఆర్ఎస్ అభ్యర్థులు లీడ్‌లో ఉండడం కనిపించింది. బిఆర్ఎస్ అభ్యర్థులు ఊహించిన దానికంటే అధికంగా మున్సిపల్ స్థానాలు గెలుపొందారు.

## 3.03 కోట్ల యూజర్ ఐడిలను డీయాక్టివేట్ చేసాం!

### రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశవ్యాప్తంగా రైల్వేశాఖ రిజర్వేషన్లలో అవకతవకలను కట్టడిచేసేందుకు కఠిన పద్ధతులు అవలంభించి మొత్తం 3.03 కోట్ల యూజర్ ఐడిలను తొలగించామని ఒక్క 2025లోనే మూడు కోట్లకుపైగా ఐడిలు డీయాక్టివేట్ అయ్యాయని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు.



రిజర్వేషన్ వ్యవస్థకు సంబంధించి నిరంతరం సెక్యూరిటీ ఆడిట్ జరుగుతున్నదని, సెక్యూ రిటీ ఆడిట్ ఏజెన్సీలు సిఇఆర్‌టి ఇన్ సాయంతో కఠిన పద్ధతులు అవలం బిస్తున్నామని మంత్రి తెలిపారు. సెర్ట్ ఇన్ సంస్థ ఆధ్వర్యంలోనే ఇంటర్నెట్‌ట్రాఫిక్ నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని, అలాగే ఈసంస్థకు మద్దతుగా నేషనల్ క్రిటికల్ ఇన్‌ఫర్మేషన్ ఇన్‌ఫ్రా పరిరక్షణ కేంద్రం కూడా పనిచేస్తుందని, దీనివల్ల సైబర్ దాడులను ముందే గుర్తించి అరికట్టడంజరుగుతుందన్నారు.

నేషనల్ సైబర్‌క్రైమ్ పోర్టల్‌లో 3.99 లక్షల అనుమానాస్పద బుకింగ్‌లపై 376 ఫిర్యాదులు అందాయన్నారు. 12,819 అనుమానాస్పద ఈమెయిల్ డొమైన్లను కూడా తొలగించామని ఆయన చెప్పారు. ఆధార్ అనుసంధానిత వన్‌టైమ్ పాస్‌వర్డ్ టికెట్ అందుబాటును మరింత పెంచిందని, సహేతుకమైన ప్రయాణీకులు టికెట్లు పొందగలుగుతున్నారన్నారు.

## 'తపోవనం' స్వామీజీ సచ్చిదానంద సరస్వతి శివైక్యం

### పార్థివదేహాన్ని దర్శించిన మంత్రి కొండా సురేఖ, ఎపి మాజీమంత్రి యనమల, పలువురు ప్రముఖులు





శుక్రవారం తపోవనం స్వామీజీ పార్థివదేహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి కొండా సురేఖ తదితరులు

**తుని, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తుని మండలం కుమ్మరిలోవ తపోవనం పీఠాధిపతి శ్రీసచ్చిదానంద సరస్వతి స్వామీజీ శుక్రవారం గుండెపోటుతో శివైక్యం అయ్యారు. ఆధ్యాత్మిక లోకానికి పున్నమి వెలుగులు నింపిన సచ్చిదానంద సరస్వతి స్వామీజీ శివైక్యం చెందడంతో ఆయన భక్తులు, శిష్యులు శోకసంద్రంలో తల్లడిల్లిపోయారు. శృంగేరి పీఠాధిపతి భారతీతీర్థ శిష్యుడైన శ్రీసచ్చిదానంద సరస్వతి స్వామీజీ బ్రహ్మచర్య దీక్ష తీసుకుని జీవితకాలమంతా ఆధ్యాత్మిక సేవలో కొనసాగారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు, హిందూమత అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారు. స్వామీజీ అనుగ్రహ భాషణం ద్వారా ఎందరో ఉద్యోగ, వ్యాపార, రాజకీయ ప్రముఖులు స్వామీజీకి పరమ భక్తులుగా మారారు. తెలంగాణలోని ధర్మపురిలో మొదట ఆశ్రమాన్ని ప్రారంభించిన సరస్వతీ స్వామీజీ ఎపిలోని కాకినాడ జిల్లా తుని వద్ద తాండవ నది పరీవాహక ప్రాంతంలో తపోవనం ఆశ్రమాన్ని స్థాపించారు. ఈ ఆశ్రమాల ద్వారా స్వామీజీ ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామీజీ ఆశ్రమంలో పలువురు దేవతామూర్తుల ఆలయాలు, వేద విద్యార్థుల కోసం వేద పాఠశాల, గోసంరక్షణ కోసం గోశాల ఏర్పాటుచేసి ఆధ్యాత్మిక సేవలో తరించారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, భారతదేశం నలుమూలల నుండి ఎందరో భక్తులు స్వామీజీని దర్శించి తరిస్తారు. స్వామీజీ శివైక్యం పొందిన విషయం తెలు సుకున్న భక్తులు వేలాదిగా తరలివచ్చి ఆయన పార్థివదేహాన్ని దర్శించారు. పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు స్వామీజీని దర్శించిన వారిలో ఉన్నారు. తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తపోవనం చేరుకుని స్వామీజీ పార్థివ దేహాన్ని దర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. ఎపి మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు స్వామీజీ పార్థివ దేహాన్ని దర్శించి నివాళులర్పించారు.

## కార్పొరేటర్ కిడ్నాప్

### ఎత్తుకెళ్లిన అధికార పార్టీ నాయకులు

### నిరసన తెలిపిన మాజీమంత్రి వనమా

**కొత్తగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎలాగైనా సరే కొత్తగూడెం మేయర్ చేస్తానని దక్కించుకోవాలని దురుద్దేశంతో అధికార పార్టీ నాయకులు ఇంతటి దారుణానికి ఒడిగడతారని అనుకోలేదని మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వరరావు ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ తరపున 32వ డివిజన్ నుండి ఘన విజయం సాధించిన కార్పొరేటర్ గూగుల్లో రాంబాబును అధికార పార్టీ నాయకులు కిడ్నాప్ చేసిన విషయం కలకలం రేపుతోంది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన 32వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబును వనమా ఇంటి వద్ద ఉండగా బలవంతంగా కాంగ్రెస్ పార్టీ వారు కిడ్నాప్ చేసి ఎత్తుకొని వెళ్లారు. దీనిని నిరసిస్తూ మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు 32వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు ఇంటి వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. వెంటనే రాంబాబును విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపడుతుందని వనమా హెచ్చరించారు. తన భర్తను వెంటనే విడుదల చేయాలని రాంబాబు సతీమణి నాగమణి డిమాండ్ చేశారు.

## దారుస్సలాం డే సందర్భంగా బేగంబజార్ పరిసరాల్లో ఆంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నాడు జరగనున్న దారుస్సలాం డే సందర్భంగా బేగంబజార్‌తో పాటు దాని పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ జాయింట్ పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు వుంటాయని ఆయన తెలిపారు. మాలకుంటా, బేగంబజార్ ఛత్రి, దారుస్సలాం, ఏక్ మినార్ మసీద్ మార్గం, మల్లేపల్లి నుంచి బోయిగూడ కమాన్, ఆగపురా క్రాస్ రోడ్ నుంచి టక్కర్‌వాడి, బజార్‌ఘాట్, తాజ్ ఐలాండ్, నాంపల్లి రైల్వే స్టేషన్, సీతారాంబాగ్, మంగల్‌హాట్, మొహదీపట్నం, ఆసిఫ్‌నగర్ మార్గంతో పాటు సమీప బస్తీలలో ఈ ఆంక్షలు వుంటా యని ఆయన తెలిపారు. దారుస్సలాం డేకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా సమీప ప్రాంతాలలో పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్‌కు వచ్చేవారు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించుకోవాలని జోయల్ డేవిస్ కోరారు.

## నేడు ఎప్‌సెట్-2026 నోటిఫికేషన్ జారీ

### 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(శనివారం) జారీ చేయనున్నట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.

ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి సిలబస్ నుంచి ఎప్ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ మేరకు విద్యార్థులు పొందే మార్కులు సిస్టమ్‌లో అప్‌డేట్ అవుతాయి.



శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో వికారాబాద్ మున్సిపాలిటీ 17వ వార్డులో 800 ఓట్ల మెజారిటీతో గెలిచిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూతురు గడ్డం అనన్య

## మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జనసేన బోణి

### నేరేడుచర్ల మున్సిపాలిటీ 14వ వార్డులో గెలిచిన ఆరూరి విజయలక్ష్మి

### జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జనసేన బోణీ కొట్టింది. తెలంగాణలో జనసేన విజయ ప్రస్థానానికి తొలి అడుగు ఆరూరి విజయలక్ష్మి వేశారని పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అన్నారు. తొలిసారిగా జనసేన పార్టీ పోటీ చేసిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తొలి కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14వ వార్డు అభ్యర్థి ఆరూరి విజయలక్ష్మికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. జాతీయ మహిళా దినోత్సవం రోజున, మహిళలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చే జనసేన పార్టీ తరపున, మహిళా ద్వారా తొలి విజయాన్ని అందుకోవడం గర్వంగా ఉందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, ఆయన ఇచ్చిన ధైర్యంతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ ఒక్కరికి, పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్న ప్రతీ ఒక్క జనసైనికులకు, వీరమహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు శుక్రవారం ఎక్స్‌వేదిక ద్వారా ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా సరే, వ ం రి ం త ఉత్సాహంతో పార్టీని క్షేత్ర స్థాయిలో బలో పేతం చే య ం డ వే ం లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. నెల రోజులు సహకరించిన ప్రతీ ఒక్క నాయకులకు, పార్టీ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మరింత బలంగా తెలంగాణలో జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కలిసికట్టుగా

## ఎన్నికల విధుల్లోని అధికారులపై దౌర్జన్యాలు చేస్తే కఠినచర్యలు

### డిజిపి శివధర్‌రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో వున్న అధికారులపై దౌర్జన్యాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి శివ ధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు వుండబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు డిజిపి శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల విధుల్లో వుండే పోలీసులతో పాటు ఇతర విభాగాల అధికారులు చట్ట ప్రకారం పనిచేస్తారని ఆయన తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా పనిచేసేవారిపై ఎలాంటి ఆరోపణలు వస్తే దానికి సంబంధించి పై అధికారులకు ఫిర్యాదు చేయాలని, అంతే తప్ప నేరు గా దౌర్జన్యాలకు దిగడాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులైనా రాజకీయ నేతలైనా, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులైనా చట్టానికి ఎవరూ అతీతులు కారని ఆయన వెల్లడించారు. విధి నిర్వహణలో వుండే అధికారులపై ఎవరైనా దాడులకు పాల్పడినా, దౌర్జన్యా లకు దిగినా చట్టం తనపని తాను చేసుకుపోతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో వుండే అధికారులపై ఎవరైనా ఫిర్యాదు చేయదలిస్తే రాష్ట్ర ఎన్నికల సంఘానికి నేరుగా ఫిర్యాదు చేయాలని, దీనికి విరుద్ధంగా చట్టాన్ని తమ చేతుల్లో తీసుకుంటా నంటే ఊరుకోబోమని డిజిప పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మీద జరిగిన దౌర్జన్యాలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని, దీనిపై తదుపరి చర్యలు చేబట్టాలని ఆయా జిల్లాల పోలీసు ఉన్నతాధికారులను డిజిపి శివధర్ రెడ్డి ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని డిజిపి విజ్ఞప్తి చేశారు.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT: HYDERABAD

M. A. NO. 94 OF 2025 IN S. A. NO. 358 OF 2019

Between:
Smt. Edu Aruna and Others ...Petitioners/Respondents No.3 to 8
AND
Mrs. Pati Sridevi and Others ...Respondent/Applicant ...Respondents/Respondents

To: Respondents No. 1
Mrs. Pati Sridevi,
W/o. Pati Sathyanarayana Reddy,
Aged Major, Gender : Female,
Occ: Business, R/o. H.No:3-11-65/1, 1st Floor, Ramanthapur Colony, Ramanthapur, Hyderabad-500013.

It is informed to you, that my client above named Petitioner has filed the above MA No.94 of 2025 in SA NO. 358/2019, before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same is posted on 10.03.2026 and the Hon'ble Tribunal directed to serve the notice to you through Paper Publication. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 10.03.2026 the matter will be decided on merits. Hence this Notice.

(By order of the Hon'ble Debts Recovery Tribunal – II, HYDERABAD)
G. ADRIAN KIRAN RAJ, Advocate,
Flat No.101, 1st Floor, MCH No:10-3-1/2/1, Sangamitra Apts. East Marredpally, Secunderabad-03. Cell: 9848947278


## ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు అక్రమంగా మద్యం

### గోవా, ఢిల్లీ, హర్యానా నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టు ద్వారా చేరవేత

### ముప్పేట దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు

### పెద్దసంఖ్యలో మద్యం బాటిళ్లు, 15 మంది నిందితులు అదుపులోకి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ఎక్సైజ్‌శాఖ విరుచుకుపడింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా గోవా, ఢిల్లీ, హర్యానా వంటి ప్రాంతాల నుండి నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌డీపీఎల్)ను తరలిస్తున్న ముఠాలను ఎక్సైజ్ ఎస్టీఎఫ్ బృందం పట్టుకుంది. ఎయిర్‌పోర్ట్ నుండి మద్యాన్ని కార్లలో నగరానికి తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి నేతృత్వంలో పహాడీ షరీఫ్ వద్ద శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాలుగు వేర్వేరు బృందాలుగా విడిపోయిన అధికారులు మొత్తం 92 మద్యం బాటిళ్లను, మూడు విలాసవంతమైన కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం అక్రమ రవాణాకు సంబంధించి నాలుగు వేర్వేరు కేసులు నమోదు చేసిన అధికారులు మొత్తం 15 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి కేసులో 23 మద్యం బాటిళ్లు, ఒక కారును స్వాధీనం చేసుకుని నలుగురిపై, రెండో కేసులో 34 మద్యం బాటిళ్లు , ఒక కారును స్వాధీనం చేసుకుని అయిదుగురిపై, మూడో కేసులో 21 బాటిళ్లు , మరో కారును స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మరో 14 బాటిళ్లను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. తక్కువ ధరకు లభిస్తుందనే సాకుతో గోవా వంటి ప్రాంతాల నుండి విమానాల్లో మద్యాన్ని తెచ్చి, ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ ప్రియ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అక్రమ మద్యం రవాణాపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా మద్యాన్ని తీసుకురావడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఎన్‌డీపీఎల్ మద్యాన్ని తరలిస్తూ పట్టుబడితే కేవలం మద్యం బాటిళ్లనే కాకుండా వారు ఉపయోగిస్తున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. విమాన ప్రయాణికులు నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లను తరలిస్తే వ్యక్తులతోపాటు వాహనాలపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోవా, రాజస్థాన్, ఢిల్లీ నుంచి మద్యం అక్రమ రవాణాపై నిఘా మరింత పెంచుతామని తెలిపారు.

వార్త

విజయానికి రెండు ప్రధాన సూత్రాలున్నాయి. ఆచరణకు ముందు ఆలోచించాలి. ఆ తరువాత ఆలోచనలు ఆత్మవిశ్వాసంతో ఆచరణలో పెట్టాలి.

-రవీంద్రనాథ్ ఠాగూర్

# 'కంగాళీ' ఒప్పందమేనా?

రెండువేల నలభైఏడు నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలని ఆశిస్తున్న భారత్ తన వాణిజ్య విస్తరణకు ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. రష్యా నుండి ముడి చమురు కొంటూ భారత్ ఉక్రెయిన్ రష్యాల యుద్ధానికి ఆర్థిక సంపత్తిని సమకూరుస్తోందన్నది అమెరికా వ్యాఖ్య. అందుకే రష్యా చమురు కొనుగోలుకు స్వస్తి చెప్పాలని శ్వేతసౌధాధినేత ట్రంప్ హుకుం జారీ చేశారు. యూరోపియన్ యూనియన్‌తో పాటు మరికొన్ని దేశాలతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుని భారత్ వాణిజ్య విపణిని విస్తరించింది. యుఎఇ, న్యూజిలాండ్, ఒమన్, బ్రిటన్ వంటిదేశాలతో ఈ ఒప్పందాలు ఉభయ తారకంగా ఉంటాయని విశ్వసిస్తోంది. ఎఫ్.టి.ఏ లన్నిటిలోనూ అమెరికాతో చేసుకున్న ఒప్పందాల్లో ఎన్నో మెలికలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎన్నో సందేహాలకు జవాబు దొరకడం లేదు. ముందుగా ఏక పక్షంగా వాణిజ్య ఒప్పంద విశేషాలను ట్రంప్ ఎంతో దూకుడుగా ప్రకటించారు. ఆ వెనువెంటనే భారత్ ఆ ప్రతిపాదనలపై సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. జాతి జనులలో చులకన కాకుండా భారత్ ఆ మేరకు ఎన్నో వివరణలిచ్చుకుంది. ప్రధానంగా వ్యవసాయోత్పత్తులకు సంబంధించి పోటీపడే పరిస్థితి వస్తే భారతీయ రైతాంగం కుదేలయిపోతుంది. దీని విషయంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చెప్పిన దానికి, ఆ తర్వాత అమెరికాతో ఒప్పంద విషయాలు బయటపడ్డాక ఎన్నో వ్యత్యాసాలున్నాయని అవన్నీ భారతీయ రైతు ప్రయోజనాలకు దెబ్బేనని తేలింది. 'ఒప్పందాలు వేరు, పర్యవసానాలు వేరు' అనే ట్రంప్ ధోరణిని నిలువరించే వారు లేరు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఎర్రజొన్నలు, సోయాబీన్ నూనె, డ్రైఫ్రూట్స్‌ను భారతీయ మార్కెట్‌కు అనుమతిస్తే ఇక్కడి రైతు ఉత్పత్తులను కొనేవారెవరూ లేరు. దాని వలన ఫౌల్ట్రీ, డైరీ రంగాలు నష్టపోతాయి. ఒకప్పుడు 5 శాతమే ఉన్న సుంకాలు పెరిగి పెరిగి తిరిగి ట్రంప్ దయాదాక్షిణ్యాలతో తగ్గి 18కి చేరాయి. ఇదంతా ఈ మధ్యకాలంలో వచ్చిన పరిణామాలు. ఎలా విశ్లేషించినా ఇవి రైతు ప్రయోజనాలకు భంగం కలిగించేవే. భారత్ నుంచి ఈ ఒప్పంద అంశాలపై తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తమైన సందర్భంలో మళ్లీ ఉభయ దేశాలు 'ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేయడం ప్రత్యేకించి చర్చించాల్సిన అంశం. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి కట్టు బడి ఉన్నామంటూనే భారత్ నేతలు అదే సమయంలో భారతీయ రైతుల ప్రయోజనాలకు ఏ మాత్రం భంగం కలిగించిన రీతిలో తమ ముసాయిదా ఒప్పందం తయారైందని భారత్ నమ్మబలుకుతోంది. అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు భారత్‌ను ముంచెత్తితే భారత్ పరిస్థితి ఏంటని విపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో కేంద్రంపై విరుచుకపడ్డారు. వ్యవసాయం, ఇంధన రంగాలను అమెరికాకు అప్పగించారంటూ దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌పై చర్య సందర్భంగా రాహుల్ అన్నమాటల్ని అధికార పక్షం ఎంత తిప్పికొట్టినా భారతీయ రైతాంగంలో ఉన్న అనుమానాలు తొలగిపోలేదు. అమెరికా వస్తూత్పత్తులపై భారత్ టారిఫ్‌లు సున్నా స్థాయికి చేరడం ఖజానాకు నష్టమే. మార్కెట్‌లో పోటీలో భారత్‌తట్టుకోలేని పరిస్థితి ఉంటుంది. ఇప్పటికీ భారత్ కొన్ని ప్రాధాన్య రంగాల్లో స్వయం సమృద్ధి సాధించలేదు. అమెరికా దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146బిలియన్ డాలర్లకు పెరుగుతున్నాయంటే అది ఎంతో ఆందోళనకరమైన విషయం. పైగా ట్రంప్ బెదిరింపులకు ఏమాత్రం లొంగకపోయినా సుంకాల బాదుడు ఉంటుంది. ఇతర దేశాలతో సౌహార్ద్ర సంబంధాల విషయాల్లో ఏ మాత్రం మొహమాటం కానీ, అవగాహన కాని దేశాధినేత ఎవరైనా ఉన్నారంటే అది ట్రంపే. అమెరికా ముందుగా వదిలిన 'ఫ్యాక్ట్‌షీట్'ను మళ్లీ మార్పు చేసి 'సవరణ ఫాక్ట్‌షీట్'ను విడుదల చేయడం నేపథ్యమేమిటో ఎవరికీ అర్థంకాదు. సవరించి జాబితాలో 'కొన్ని తృణధాన్యాలు' అనేపదాన్ని తొలగించింది. అమెరికా ఎగుమతులకు భారత్ 'కట్టుబడి' ఉందన్న పదాన్ని 'కొనాలని భావిస్తోంది' అని మార్చారు. కేవలం భారత్‌లో పెరుగుతున్న వ్యతిరేకతలను చల్లబరచడానికే ఈ మార్పులుగా స్పష్టమవుతోంది. మరికొద్ది కాలం తర్వాత ట్రంప్ భారత్‌కు మరిన్ని షరతులు పెట్టబోదన్న గ్యారంటీ ఏమీ లేదు. అమెరికా నుంచి తృణధాన్యాలను దిగుమతి చేసుకుంటే భారతీయ రైతాంగం ఎంతగానో నష్టపోతుంది. ఒకపక్క ప్రభుత్వం తృణధాన్యాలు మంచి ఆహారమని, వాటి సాగుకు ప్రోత్సహిస్తోంది. అదే సమయంలో తృణధాన్యాలు భారత్‌కు వచ్చిపడితే భారత్ రైతుకు అధోగతే. భారత్‌తో వాణిజ్య ఒప్పందమంతా తప్పుల తడక అని ఫాక్ట్‌షీట్‌లు చెబుతున్నాయి. ఈ ఒప్పంద విషయాల్లో భారతీయులు ఆందోళన పడే పలు అంశాలకు తాజా ఫాక్ట్‌షీట్‌లో సమాధానం లభించినట్లే. భారతీయుల్లో తమ దేశ నేతల్ని చులకన చేసేందుకు ఇలాంటి కంగాళీ ఒప్పందాలను అమెరికా ఆఘమేఘాల మీద ప్రకటించేసింది. మద్యం తయారీకి అవసరమైన ఎర్రజొన్నలు, డ్రైఫ్రూట్, తాజా పండ్లు, ఫలరసాలు, సోయానూనె, వైన్ తదితరాలపై భారత్ 'జీరో' సుంకాల తో కొనుగోలు చేస్తుందని చెప్పేశారు. ఆనక భారత్‌లో అలజడి బయలుదేరడంతో భారత్ నేతలు అమెరికాతో మాట్లాడి తాజాఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేయించినట్లు అర్థం చేసుకోవాలి. భారత్ లక్ష్యాలకు భిన్నంగా అమెరికా ప్రకటనలు సామాన్య ప్రజానీకానికి సైతం గందరగోళ పరిస్థితిలోకి నెట్టివేసింది. దీన్నుంచి గట్టెక్కడానికి కొంత కాలం పట్టేట్టుంది.



పేరు, ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి. కానీ తలకెక్కించుకోకూడదు.

హరివంశరాయ్ బచన్



నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

ఆల్బర్ట్ కామూ

# రాస్తారోకోలతో జనం విలవిల!

**ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గంటల తరబడి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నారు. ఎంతసేపు స్తంభింప చేస్తే అంత గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఈ రాస్తారోకోల పట్ల ప్రజల్లో వ్యతిరేక భావం పెరిగిపోతున్నది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల న్యాయస్థానాలు, దేశ అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసాయి. ప్రభుత్వాలు కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానినే ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

ఎంకిపెల్లి సుబ్బిచావుకు వచ్చినట్లుంది. ఎందరో నాయకుల ఆత్మబలిదానంతో, నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నాలు లాంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడపడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో మామూలు ప్రజలు అల్లాడిపోతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడంతో ఆందోళన కలిగించే అంశం. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహించడంలో కొంత అర్థంఉంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందులో మరో వాదనకు తావులేదు. అయితే చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడాన్ని తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్య వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింప చేస్తున్నారు. గంటల తరబడి ఎర్రటి ఎండలో రోడ్లమీద గడపడం ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిని అధికార పార్టీ నేతలు ఎత్తుకెళ్లారని ఆరోపణలతో ఆందోళనకు గిగిన ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలు ఖమ్మం- వరంగల్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలకు పైగా రాకపోకలు స్తంభింపజజేశారు. సుమారు 3 కిలోమీటర్లకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోయాయి. నగరాల్లోనే కాదు పట్టణాల్లోనే కాదు చివరకు పల్లెల్లో కూడా రోడ్డుకు అడ్డంగా వస్తున్నారు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోగులు సకాలంలో చేరుకోలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలా ఎందరో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రతిసమస్యకు సమ్మె ముఖ్యంగా రాస్తారోకోలు చేస్తే తప్ప ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమని నమ్మకం రానురాను పెరిగిపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తెలంగాణలో ఇటీవల కాలంలో యూరియా దొరకక రైతులు రోడ్లెక్కుతున్నారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. అవి గ్రామీణ రోడ్లా, జాతీయ రహదారుల అనే విషయం కూడా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకొని స్థానికంగానే సమస్య పరిష్కారం వైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలు ఉండవు. ఏదిఏమైనా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపోతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు వీటి పట్ల అసహనం పెరిగిపోతున్నది. వినడానికే కటువుగా అనిపించినా ఇది వాస్తవం. సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారుల కాలంలో కొన్ని వర్గాలు దోపిడీకి గురై కట్టుబానిసలుగా బడుగు జీవులుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలు మార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపారసంస్థలు నెలకొల్పడం ఆరంభమైంది. వాటితో పాటు కార్మిక వర్గం సమస్యలు మొదలయ్యాయనే చెప్పొచ్చు. 1857లో విద్యుచ్ఛక్తితోపాటు

## ఒక్క మాట

పారిశ్రామికీకరణ పెరగడంతో కార్మికవర్గం ఊపందుకుంది. కార్మికుల సమస్యలు అదేస్థాయిలో పెరిగిపోయాయి. దానికితగ్గట్టు అప్పట్లో కార్మికుల ప్రయోజనాలకు ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యాజమాన్యం చెప్పిందే వేదం. వారు ఇచ్చిందే జీతం. పదహారు నుంచి పద్దెనిమిది గంటలు పనిచేయాల్సిందే. 1858లో భారతదేశంలో బ్రిటిష్ ప్రత్యక్ష పాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో 'వర్క్‌మెన్ బీచ్ ఆఫ్ యాక్ట్' చట్టం వచ్చింది. ఆతర్వాత ఫ్యాక్టరీ కార్మి కుల కోసం 1881లో ఫ్యాక్టరీ చట్టం అమలులోకి వచ్చింది. ఇది భారతదేశంలో అవతరించిన తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. కానీ ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని చర్చల అనంతరం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటికి చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలోని కార్మికలోకం సంఘటితమై నిరసన సమ్మె మొదలుపెట్టారు. సమ్మె అలా ఆరంభమైందని చెప్పొచ్చు. ఆ తర్వాత ధరలు పెరిగినా అందుకు అనుగుణంగా జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె సైరన్ మోగింది. 1920లో ట్రేడ్ యూనియన్ డిస్ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అయినా చట్టాలు నిబంధనలు కార్మికుల హక్కులను కాపాడలేకపోవడంతో 1926లో కొత్త కార్మిక చట్టాలకు రూపకల్పన చేశారు. అయితే ముందున్న ట్రేడ్ యూనియన్ యాక్ట్‌లో కొన్ని మార్పులు చేయాలని తలపెట్టడంతో 1929 ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో భగత్‌సింగ్ బాంబు విసిరి వ్యతిరేకత తెలిపారు. మొత్తంమీద స్వాతంత్ర్యం అనంతరం ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమ హక్కులు కాపాడేందుకు అనేక చట్టాలు చేశారు. నిబంధనలు విధించారు. ఇలా ఎందరో మహానుభావుల అవిరామ కృషి, త్యాగాలతో ఈ సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు కానీ, నిరసన కార్యక్రమాలకు కానీ, ధర్నాలకు కానీ ప్రజల మద్దతు ఉండేది. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా, సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూసుకునేవారు. రానురాను పరిస్థితి మారిపోతున్నది. కొందరు ఈ హక్కులను దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. పదిమంది కూడి వారి సొంత సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. పట్టుమని పదిమంది కూడా లేకుండానే చెప్పాపెట్టకుండా రోడ్డుపై కూర్చొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే సంప్రదాయం మితిమీరిపోతున్నదేమోనని అపిస్తున్నది. ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడానికి పోలీసులు గంటల తరబడి శ్రమపడాల్సి వస్తున్నది. ఇది గ్రామాలకు కూడా విస్తరించింది. గ్రామాల్లో వీధిలైట్లు వెలగడంలేదనో, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తు న్నారు. గంటల తరబడి రాస్తారోకో పేరుతో వాహనాలను స్తంభింప చేస్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరడానికి ఎంత సమయం పడుతుందో, ఏ రాస్తారోకోలో ఇరుక్కుపో తారో, తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు ఎంతోముందుగా టిక్కెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ప్రధానంగా పరీక్షల కాలంలో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతాఇంతా కాదు. ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గంటల తరబడి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నారు. ఎంతసేపు స్తంభింపచేస్తే అంత గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఈ రాస్తారోకోల పట్ల ప్రజల్లో వ్యతిరేక భావం పెరిగిపోతున్నది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల న్యాయస్థానాలు, దేశ అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసాయి. ప్రభుత్వాలు కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పు లేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానినే ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాలి. ●

# డిజిటల్ మీడియాలో ఫేక్ వార్తలకు చెక్ పెట్టాలి

సి. హెచ్. ప్రతాప్

నేటి ఆధునిక సాంకేతిక యుగంలో సమాచార ప్రసారం మునుపెన్నడూ లేనంత వేగంగా జరుగుతోంది. స్మార్ట్ ఫోన్ ఇంటర్నెట్ విప్లవం వల్ల ప్రతి ఒక్కరూ సమాచార సృష్టికర్తలుగా మారిపోయారు. అయితే ఇదే సమయంలో 'ఫేక్ న్యూస్' లేదా నకిలీ వార్తల వ్యాప్తి సమాజానికి ఒక పెద్ద సవాలుగా పరిణమించింది. సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజానిజాలు నిర్ధారించుకోకుండానే సమాచారం క్షణాల్లో లక్షలమందికి చేరుతోంది. ఈ తప్పుడు సమాచారం కేవలం వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా దేశ భద్రతకు, సామాజిక సామరస్యానికి ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతోంది. డిజిటల్ మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల కలిగే నష్టాలు చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ఫేక్ వార్తలు ప్రధానంగా రాజకీయ లబ్ధి కోసం, మతపరమైన విద్వేషాలు రగిల్చడం కోసం లేదా ఆర్థిక ప్రయోజనాల కోసం సృష్టించబడుతున్నాయి. ఆధునిక కాలంలో 'డీప్ ఫేక్' సాంకేతికత ద్వారా ఒక వ్యక్తి ముఖాన్ని లేదా గొంతును మరొకరితో మార్చి అసలైన దానికంటే మిన్నగా నకిలీ వీడియోలను సృష్టిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలైన ఎన్నికల వంటి సందర్భాల్లో ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ఉపయోగపడుతోంది. అదేవిధంగా ఆరోగ్య రంగంలో తప్పుడు చిట్కాలు వ్యాప్తి చేయడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ఏదైనా ఒకసంఘటన జరిగినప్పుడు దాని వెనుకఉన్న వాస్తవాలను తెలుసుకోకుండా కేవలం సంచలనం కోసమే వార్తలను ప్రసారం





చేయడం వల్ల సామాజిక అశాంతి కలుగుతోంది. తప్పుడు సమాచారంవల్ల ప్రజల్లో భయాందోళనలు పెరిగిపోతున్నాయి. ఈ డిజిటల్ మహమ్మారికి అడ్డుకట్ట వేయడంలో ప్రతి పౌరుడికి ప్రత్యేక బాధ్యత ఉంది. మన ముందుకు వచ్చే సమాచారం ఏ మూలం నుంచి వచ్చింది?ఆ వార్తా సంస్థకు ఉన్న గుర్తింపు ఏమిటి? వంటి అంశాలను పరిశీలించాలి. ఫ్యాక్ట్‌చెకింగ్ వెబ్ సైట్లు లేదా ప్రభుత్వ అధికారిక పోర్టల్స్ ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం ప్రాథమికసూత్రంగా మారాలి. ప్రభుత్వం కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలను మరింత కఠినతరం చేస్తూ నకిలీ వార్తలను సృష్టించే వారిపై, వాటిని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా సంస్థలుకూడా తమ ఆల్గారిథమ్స్ లో మార్పులు తీసుకువచ్చి తప్పుడు సమాచారాన్ని ముందే గుర్తించి హెచ్చరించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సామాజిక స్పృహ డిజిటల్ అక్షరాస్యత ద్వారానే ఈ సమస్యకు శాశ్వతపరిష్కారం లభిస్తుంది. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సోషల్ మీడియాను ఎలా బాధ్యతగా ఉపయోగించాలో నేర్పించాలి. ప్రజలు తాము చూసే ప్రతి అంశాన్ని విమర్శనాత్మక దృక్పథంతో ఆలోచించడం నేర్చుకోవాలి. అనామక మూలాల నుంచి వచ్చే సందేశాలను ఇతరులకు ఫార్వార్డ్ చేయకుండా ఉండటమే మనం చేసే అతిపెద్ద సహాయం. సమాజంలో శాంతియుత వాతావరణం ఉండాలంటే సమాచార విశ్వసనీయత ఎంతోముఖ్యం. సాంకేతికతను మానవ వికాసానికి, సమాజ శ్రేయస్సుకు వినియోగించుకున్నప్పుడే డిజిటల్ యుగం నిజమైన అర్థాన్ని సంతరించుకుంటుంది. ప్రతిఒక్కరూ ఒక బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరుడిగా వ్యవహరించినప్పుడే ఫేక్ వార్తలకు శాశ్వతంగా చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. ●

# ప్రజావాక్కు



## ఇంటి పన్నుపై చర్చ జరగాలి

**ముఖ్యమంత్రిగారు** నిన్న ఎమ్మెల్యేలు అందరిని ఉదయం తొమ్మిదికిఅసెంబ్లీ సమావేశాలకు రావాలని, సమస్యలను సిరియస్‌గా చర్చించాలని ఆదేశించటం అభినందనీయం. అయితే వారు ఏ సమస్యలమీద చర్చిస్తారో తెలియదు. ముఖ్యంగాపట్టణాలలో హౌస్‌టాక్స్ విషయం చర్చించాలి. గతప్రభుత్వం హౌస్‌టాక్స్ ప్రతిసంవత్సరం 15 శాతం పెంచుతూ బిల్‌తెచ్చింది. ప్రస్తుతప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తుంది. అనగా ప్రతిసంవత్సరం15 శాతం ఇలాపెంచుకుంటూ పోతే చివరికి సామాన్యుడికి టాక్స్ కట్టలేని స్థితివస్తుంది. హౌస్‌టాక్స్ కట్టలేక ఇల్లు అమ్ముకునే పరిస్థితి రావచ్చు. ఈ సమస్య అందరిదీ శాసనసభ్యులకు కూడా ఇదే పరిస్థితి. కనుక తక్షణమే 15 శాతం ఇంటి పన్ను కలుపుతూ పోయ్యే ఈబిల్లు రద్దుపరచే విధంగా అసెంబ్లీలో చర్చించాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## ప్రహసనంగా మారుతున్న సమావేశాలు

దేశపార్లమెంట్‌రోజూరోజుకు ఒకప్రహసనంగా మారుతోంది. ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశం అని చెప్పుకుంటున్న భారత్ లాంటి దేశంలో జరగడం విచారకరం. బడ్జెట్ సమావేశాలలోనరవనేరాసినబుక్‌చర్చనీయాంశం అయ్యింది. ఇది అత్యంత విచారకరం. ప్రజల సంక్షేమం వాణిజ్య ఒప్పందాలు రైతుల మీద ప్రభావంవీటి గురించి చర్చ జరగకుండా ఒక అధికారిరాసిన బుక్‌పైన చర్చజరగడం దానికి మీడియా కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసం. పార్టీలు పార్లమెంట్ సమావేశాలను ఒక పిక్నిక్ లాగ భావిస్తున్నాయా అన్నది ప్రశ్న.

- భారత అవినాష్, జనగామ

## అపరిచిత వ్యాధులు

**వైద్య విజ్ఞాన** ప్రగతి వల్ల మనిషి సగటు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది. అయితే, ఒకవిరుద్ధమైన పరిస్థితి ఏమిటంటే, ఆయుష్షు పెరుగుతున్నప్పటికీ కొత్త రకమైన అపరిచిత వ్యాధులుమానవాళిని వెంటాడుతూనే ఉన్నాయి. కేవలం జీవించిన సంవత్సరాల సంఖ్య పెరగడం వల్లనేజీవితానికి పరిపూర్ణత లభించదు. పెరిగిన ఆయుర్దాయానికి సాటిమనిషి పట్లసానుభూతి, కరుణ సోదరభావం తోడైనప్పుడే ఆ జీవితం అర్థవంతంగా మారుతుంది.

-సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

## కృత్రిమ బురద

**కృత్రిమ** మేధని ఉపయోగించి తయారుచేసిన వీడియో, ఫోటో లేదా కంటెంట్‌పై స్పష్టంగా లేబిల్‌ఉంచాలని సామాజిక మాధ్యమాలను ఆదేశిస్తూ కేంద్రప్రభుత్వం కొత్త నిబంధనల్ని ఈనెల నుండి అమలు పరచబోతుంది. ఆమేరకు ఐటీచట్టాన్ని సవరిస్తోంది. ఇది మంచి నిర్ణయం. కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చింది లగాయతు సామాజిక మాధ్యమాల నిండా ఏఐ జెనెరేటెడ్ కంటెంట్ వెల్లువెత్తుతుంది. ఏది వాస్తవమో, ఏది నకిలీయో తెలుసుకోవడంఆలోచనాపరులకు కూడా కష్టమైపోతుంది. ప్రముఖులు మాట్లాడినట్లు చూపించే వీడియోలద్వారా మరింత నకిలీ సమాచారం చలామణి అయిపోతోంది. వివాదాస్పద, రాజకీయ పక్షపాత సందేశాలు నేతల నోటినుండి వచ్చినట్లు చూపించడం, అవి వైరల్ అవుతూ సామాజిక గందరగోళానికి దారితియ్యడంరొటీన్ వ్యవహారమైపోయింది. ఈ నేరాలకు అడ్డుకట్ట వెయ్యడంలో సమాజం వెనకబడే ఉంది.

-డా. డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## సభా కాలాన్ని వృధా చేయొద్దు

**పార్లమెంటులో** ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని మాట్లాడడానికి సమయమివ్వని స్పీకరు ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెసుతో కూడిన ఇండీ బ్లాక్ వారు వంద మందికి పైగా సంతకం చేసి సంచలనం సృష్టించారు. మంచిమెజారిటి కలిగిన పాలకపక్షం వారిచేతిలో ఈ అవిశ్వాసంవీగిపోతుందని తెలుసున్న విషయమే. అయితే ఇది సభాపతి అయిన స్పీకరు గౌరవానికి ఓమాయని మచ్చగామిగిలిపోతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత లోక్‌సభ సభాపతులుగా వ్యహరించిన మావలాంకర్, అనంతశయనం అయ్యంగారులాంటివారు సభను ఎంతో హుందాగా సంప్రదాయాన్ని పాటిస్తు నడిపారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## జాతి వివక్ష

**మూడేళ్ళ** క్రితం అమెరికాలో సియాటెల్‌లో పరిమితికి మించిన వేగంతో పోలీసు వాహనం నడిపి భారతీయ విద్యార్థిని కందుల జాహ్నవి మృతికి కారణమైన కేసులో ఆ పోలీసు అధికారి ఈమె సాధారణ వ్యక్తి. ఈ ప్రాణానికి విలువ లేదు అని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. జాతి వివక్షతో కూడినటువంటి ఆవ్యాఖ్యలను భారత్‌తో సహా అనేకదేశాలు ఖండించాయి. ప్రజాస్వామ్య దేశాలలోపౌరులకుస్వేచ్ఛా స్వాతంత్రాలతో పాటు వ్యక్తి గౌరవం, వారి ప్రాణాలకు ప్రాధ్యాన్యత ఉండాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బహుభాషా సామర్థ్యాలు అవసరమే!

దాడిశెట్టి శ్యామ్ కుమార్

సమాజం నుండి ఎదురయ్యే ప్రతి విషయాన్ని భిన్న కోణాల్లో ఆలోచిస్తూ విభిన్నమైన ధోరణిలో భావవ్యక్తీకరణను ప్రతిబింబించేలా మాతృ భాషా అనేది స్వీయ భావనలకు స్వతంత్ర ఆలోచనలకు అనుగుణంగా సృజనాత్మకమైన భావప్రసారాలకు సరళీకృతంగా ఉంటుందనేది భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ, దేశంలో స్వదేశీ భాషల కన్నా విదేశీ భాషలు చాలా కాలంనుండి ప్రభుత్వ ప్రైవేటు విద్యా ఉపాధి వ్యవస్థల్లో ఎంతో కొంత ప్రాధాన్యతను కలిగి ఉంటున్నాయి. ప్రధానంగా తల్లిదండ్రుల నుండి వచ్చే భాషని మొదటి మాతృభాషగా భావవ్యక్తీకరణకు అనువైనదిగా భావిస్తారు. బాల్యదశ నుండి విద్యార్థి దశకు వచ్చేటప్పుడు సమాజంలో మాతృభాషతోపాటు సమాజంలో చుట్టూ ఉన్న పరిసరాల్లోని వివిధ ప్రాంతంలో వ్యక్తులు మాట్లాడే భాషలు ప్రభావితం చేస్తుంటాయి. ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో ఎక్కువ ఆధిపత్య ధోరణిని ప్రదర్శించే భాషలో మాతృభాష చాలావరకు విషయాన్ని నేర్చుకోవడానికి అర్థం చేసుకోవడానికి అనుకూలంగా విద్యార్థులు ప్రతిస్పందిస్తుంటారు. అంతేకాకుండా భారతదేశంలోని అనేక జాతీయ విద్యా కమిషన్‌లోని నిష్ణాతులైన ప్రముఖులు కొందరు మొదట ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని సూచించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా విభిన్న జాతుల మధ్య వారి సంస్కృతి సాంప్రదాయాలు, వారి మాతృభాషలోనే ఉండడం సహజంగా గోచరిస్తుంది. కొన్ని భాషలకు లిపి లేకపోయినా భాషాపరమైన జీవన విధానాలు స్వదేశంతోపాటు విదేశాల్లో కూడా కనపడుతుంటాయి. ఇప్పటికీ మాతృభాష ఆధారంగా విభిన్నమానవ జాతులు సమూహాలుగా ఏర్పడి జీవన విధానాలను కొనసాగిస్తూ ఉండడం ఆధునిక ప్రపంచంలో కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. సమాజం పట్ల ఆలోచనాత్మక ధోరణి కలిగి అర్థం చేసుకునే స్వభావం తద్వారా భావాన్ని నిర్మొహమాటంగ చెప్పేవిధంగా మాతృభాష దోహదం చేస్తున్నప్పటికీ, ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆలోచనా విధానాలు పరస్పరం పంచుకోవడానికి వేరే ఇతర భాషల పట్ల కూడా ఆసక్తి కనబరిచే వారు లేకపోలేదు. ఎక్కువగా భారత దేశంలో స్వదేశీ మాతృభాషకు తగినంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ , విద్యా రంగంలో గతంతో పోలిస్తే ఆంగ్ల విద్యా విధానంలోనేచదివే విద్యార్థుల సంఖ్య అధికమవుతుంది. దీనికి ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటులో వస్తున్న నేపథ్యంలో ఇతరభాషల ప్రాధాన్యత తెలుసుకోవడం, స్వదేశీ భాషతో పాటు ఇతర విదేశీ భాషల్లో కూడా తమ సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను అనుసంధాన





పరిచి ఇతరులు కూడా అర్థం చేసుకునేవిధంగా ఇతర భాషలను నేర్చుకోవడం వల్ల మానవీయ సంబంధాలు కూడా పురోగతి చెందుతున్నాయి. అయినప్పటికీ చాలావరకు మాతృ భాష మాట్లాడే వారిసంఖ్య అధికంగానే ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. దేశంలో ఆయా రాష్ట్రాల్లో ఉండే మాతృభాషా ఆధారంగా బోధన మాధ్యమాలు సర్వ సాధారణంగా ఉంటాయి. అయితే గత రెండు దశాబ్దాల నుండి ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యత క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొంత మినహా ప్రైవేట్ పాఠశాలలో దాదాపు బోధన ఇంగ్లీష్ మాధ్యమాల్లోనే ఉంటుండడం విశేషం. అయితే రాష్ట్రాల్లో ప్రైవేట్ పాఠశాలల సంఖ్యగణనీయంగా పెరగడం ఎక్కువ మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం వైపు మొగ్గుచూపుతున్న సహజంగా ఏదైనా అంశంలో మాతృభాషలో భావవ్యక్తీకరణను అనర్గళంగా చెప్పగలిగేంత విదేశీ భాషల్లో చెప్పడం కొన్ని సందర్భాల్లో అంతగా కుదరకపోవచ్చు. భాషద్వారా భావవ్యక్తీకరణ అనేది ఇతరుల భావాలను అనుభవాలను పంచుకునే విధంగా సమస్యలను ఆలోచించిపరిష్కరించుకునే రీతిలో భాషా పదజాలం భాష భావం విభిన్న సంస్కృతులు కలిగినటువంటి దేశంలో విభిన్న జాతుల మధ్య సమైకృత సమగ్రత సహకారం పెంపొందించడానికి అవకాశం ఉంటుంది. అయితే భారతదేశంలో హిందీ రాష్ట్ర భాషగా ఉంటున్నప్పటికీ, ఆయా రాష్ట్రాల్లోని మాతృభాషతో పాటు ఇంగ్లీష్, హిందీ కూడా ఒక భాషగా తప్పనిసరిగా నేర్చుకోగలిగితే దేశంతోపాటు ప్రపంచ స్థాయిలో మాతృభాష పదజాలంతో పాటు విదేశీ భాషల్ని కూడా సమాంతరంగా ఉపయోగించగలిగితే బహుభాషా నైపుణ్యం మంచి భావప్రసార వ్యాప్తికి మరింత దోహదం చేస్తుందేమో. ఇప్పటి కూడా అంతర్జాతీయ వేదికల్లో దేశ ప్రధానులు విదేశీ వ్యవహారాల్లో వివిధ దేశాల మధ్య సంబంధాల అంగీకార విషయాల్లో అధికారిక కార్యక్రమాల్లో కూడా ఎక్కువగా ఆయా దేశాల నాయకత్వం వారి మాతృ వ్యవహారిక భాషలోనే మాట్లాడడం జరుగుతూ వస్తున్నది అంటే మాతృభాషలో భావవ్యక్తీకరణను అనర్గళంగా చెప్పగలిగేంత ప్రాముఖ్యత ఉండడమే ప్రధాన కారణం అనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ భాషా దినోత్సవాలు తరుచూ అధికారికంగా జరుపుకుంటున్న మాతృభాషాతో పాటు ఇతర భాషలు అనుసంధానంగా ఇతర భాషలపై ఎంతో కొంత పరిజ్ఞానం పెంపొందించుకుంటే, భారతదేశంలోని అనేక వేలసంవత్సరాల నాటి నాగరికత, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు పరిజ్ఞానం , వైజ్ఞానిక తత్వవేత్తలు గురించి తదితర అనేక విషయాల్లో ఉన్న ఔన్నత్యాన్ని ప్రపంచంలోని విభిన్న జాతుల వారికి వివరించడానికి విభిన్న భాషా పరిజ్ఞానం కొంతైనా ఉపయుక్తంగా ఉంటుందనేది వాస్తవమైనప్పటికీ మాతృ భాషాతో పాటు ఇతర భాషల మీద పట్టుఉన్నవారికి అన్ని రంగాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా గోచరిస్తున్నాయి. అంతేకాకుండా భారతదేశంలోని ప్రాంతీయ భాషలపై పట్టు సాధిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాషల పట్ల ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తూ స్వదేశంలో రాష్ట్రాల్లో ఉన్న మాతృభాషకు మరింతగా ఆదరణ ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరకత ఎంతైనా ఉంది. ●

## ఇరాన్‌పై దాడికి అమెరికా సన్నాహాలు!

# అతిపెద్ద విమాన వాహక నౌకను మధ్య ప్రాచ్యంవైపు తరలిస్తున్న యుఎస్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్న వేళ, ట్రంప్ ప్రభుత్వం తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక అయిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని మరింత పెంచేందుకే ఈ చర్య తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇరాన్‌తో అణు కార్యక్రమంపై చర్చలు విఫలమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు కొలిక్కి రాకపోతే దాడులకు దిగేందుకైనా సిద్ధమేనని అమెరికా సంకేతాలిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన విమాన వాహక నౌకలు అందుబాటులో ఉంటాయి. కరేబియన్‌లో ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ స్ట్రైక్ గ్రూప్ అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రం మీదుగా పర్షియన్ గల్ఫ్ వైపు పయనిస్తోంది. ఈ నౌకతో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ గ్రేవ్లీ, యూఎస్ఎస్ మిచెల్ మర్ఫీ వంటి అత్యాధునిక డిస్ట్రాయర్లు కూడా ఈ బృందంలో ఉన్నాయి. ఈ విమానవాహక నౌక మే నెల ఆరంభం వరకు మధ్యప్రాచ్యంలోనే ఉండే అవకాశం ఉందని, దీంతో దీని మోహరింపు కాలం 10 నెలలకు పొడిగించవచ్చని తెలుస్తోంది. గతంలో వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలో జెరాల్డ్ ఫోర్డ్ నుంచే యుద్ధ విమానాలు పాల్గొన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని తీవ్రతరం చేసేందుకే అమెరికా ఈ చర్య తీసుకుందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ యుద్ధ నౌక తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## న్యాయమూర్తులపై 8600కిపైగా ఫిర్యాదులు

### పార్లమెంటులో న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో పనిచేస్తున్న ప్రస్తుత న్యాయమూర్తులపై ఇప్పటివరకూ 8600వరకూ ఫిర్యాదులు వచ్చినట్లు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం ప్రకటించింది. 2016 నుంచి ఇప్పటివరకూ మొత్తం 8600కిపైగా ఫిర్యాదులు వచ్చినట్లు న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్‌వెల్లడించారు. 2024లోనే అత్యధికంగా 1170 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. అంతర్గత వ్యవస్థల ద్వారా ఈ న్యాయమూర్తులపై ఫిర్యాదులను విచారణ చేస్తామని మంత్రి వివరించారు. 1997 మేనెలలో సుప్రీంకోర్టు రెండు తీర్మానాలను కూడా ఆమోదించింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు నిర్దేశించిన కొన్ని ప్రామాణికాలకు అనుగుణంగా ఈ విచారణ ఉంటుంది. ఇన్‌హౌస్ విచారణలే ఉంటాయని, జడ్జిలపై సరైన నిర్ణయం కూడా ప్రకటించడం జరుగుతుందని, అంతర్జాతీయంగా ఆమోదించిన విలువలనే న్యాయవ్యవస్థలో కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై వచ్చే ఫిర్యాదులను కేవలం సుప్రీం ప్రధానన్యామూర్తి మాత్రమే స్వీకరిస్తారు. అలాగే హైకోర్టుల్లోని చీఫ్‌జస్టిస్‌లు హైకోర్టు న్యాయమూర్తులపై వచ్చే ఫిర్యాదులు పరిశీలిస్తారు. ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థలో వచ్చే ఫిర్యాదులపై కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ వ్యవస్థ సిపిజిరామ్స్ ద్వారానే పరిశీలన పరిష్కారం ఉంటుందని మంత్రి వివరించారు. వీటన్నింటినీ కేవలం సిజెఐ, లేదా హైకోర్టుల న్యాయమూర్తులవద్దకు పంపించడం జరుగుతుందన్నారు.

# ప్రధానిగా తారిక్‌రహమాన్ ఎంపిక లాంఛనమే!

### భారత్‌తో బిఎన్పీ వైఖరిపైనే ఇపుడు అంతటా చర్చ



**ఢాకా, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) భారీ విజయం సాధించింది. దీంతో ఈ పార్టీ తరఫున తారిఖ్ రహమాన్ ప్రధానిగా ఎన్నిక ఏకపక్షం కానున్నది. ఒకప్పుడు దేశ బహిష్కరణకు గురైన తారిఖ్ బంగ్లాదేశ్ తిరిగొచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన ప్రధాని పదవి చేపట్టబోతుండటం విశేషం. తారిఖ్ రహమాన్ 17 ఏళ్లు దేశ బహిష్కరణకు గురై, బ్రిటన్‌లో ఉన్నారు. గత ఏడాది డిసెంబర్లో దేశానికి తిరిగొచ్చారు. రహమాన్ బంగ్లా మాజీ ప్రధాని ఖలిదా జియా తనయుడు. ఆమె అధికారంలో ఉన్న 2002-06 కాలంలో రహమాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి, అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలొచ్చాయి. దీంతో తన తల్లి ప్రభుత్వం కూలిపోయిన తర్వాత అతడిపై అవినీతి ఆరోపణలు రావడంతో 2007లో అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసింది. 17 నెలలు జైలులో ఉన్నాడు. తర్వాత దేశ బహిష్కరణకు గురి కావడంతో బ్రిటన్ వెళ్లిపోయారు. తన తల్లి మరణంతో 17 ఏళ్ల తర్వాత గత ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్ తిరిగొచ్చాడు. ఈ సందర్భంగా అతడికి ఘన స్వాగతం లభించింది. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తన తల్లి మరణం తర్వాత ఆయన ఆ పార్టీ బాధ్యతలు చేపట్టారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారు. తన పార్టీని విజయపథంలో నడిపించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి వచ్చింది. డార్క్ ప్రిన్స్‌గా పిలిచే అతడు తన తల్లి ప్రధానిగా ఉన్నప్పుడు షాడో పీఎంగా వ్యవహరించారు. బీఎన్‌పీ గతంలో ఇండియాతో వ్యతిరేక వైఖరి అవలంబించింది. ఆమె తల్లి ప్రధానిగా ఉన్న సమయంలో ఇండియాకు వ్యతిరేకంగా చాలా చర్యలు తీసుకుంది. భారత వ్యతిరేక శక్తులకు ఆమె ఆశ్రయం ఇచ్చారనే ఆరోపణలున్నాయి. వ్యాపార, వాణిజ్య పరమైన అంశాలు, జల వివాదాల్లో ఇరు దేశాల మధ్య అనేక విభేధాలు తలెత్తాయి. ఇప్పుడు ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుంది అనేది కీలకం. ఈ అంశంపై తారిఖ్ భిన్నంగా వ్యవహరించవచ్చని విశ్లేషకుల అంచనా. సమ్మిళిత బంగ్లాదేశ్ అంటూ ఆయన కొత్త నినాదం అందుకున్నారు. అంటే ఎవరితో శతృత్వం లేకుండా వ్యవహరిస్తామని చెప్పారు. దీంతో ఆయన ఇండియాతో ఎక్కువ విబేధాలు తెచ్చుకోకపోవచ్చని అంచనా. ఇండియాకు బంగ్లాదేశ్‌తో ఇప్పుడు సంబంధాలు బలపడటం చాలా కీలకం. రెండు దేశాల మధ్య దాదాపు 4వేల కిలోమీటర్ల సరిహద్దు ఉంది. సరిహద్దు భద్రత, శాంతి భద్రతలు, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత వంటి అనేక అంశాల్లో ఇరు దేశాలు సమన్వయంతో పని చేయాల్సి ఉంది.



# భారత్‌లో రోల్స్ రాయిస్ విస్తరణ ప్రణాళికలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** రోల్స్ రాయిస కంపెనీ ఇండియాలో తన వ్యాపార విస్తరణ ప్రణాళికలు అమలుచేస్తోంది. యుద్ధ విమానాల తయారీకి సంబంధించిన ఏరో ఇంజిన్లను అభివృద్ధి చేసేందుకు ఆ కంపెనీ ఆసక్తి ప్రదర్శిస్తున్నది. రక్షణ, పౌరవిమానయాన, ఎనర్జీ రంగాల్లోనూ రోల్స్ రాయిస్ కంపెనీ తన భాగస్వామ్యాన్ని విస్తరించనున్నది.

భారత్‌కు అవసరమైన 120 కిలో న్యూటన్ క్లాస్ యుద్ధ విమాన ఇంజిన్‌ను అభివృద్ధి చేయనున్నామని, దీని కోసం యూకే ప్రభుత్వంతో సహా భారత్ ఆసక్తిగా ఉన్నట్లు కంపెనీ తన ప్రకటనలో చెప్పింది. కో డెవలప్మెంట్‌లో భాగంగా పూర్తి స్థాయిలో టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. ఐపీ ఓనర్‌షిప్ కూడా ట్రాన్స్‌ఫర్ కానున్నది. ఈ నేపథ్యంలో రోల్స్ రాయిస్ సీఈవో టుఫాన్ ఎరిగిన్ బిల్‌జిక్ ప్రధాని మోదీని కలిశారు. భారత్ ప్రగతిలో భాగస్వామ్యం కావాలనుకుంటున్నట్లు రోల్స్ రాయిస్ సీఈవో తెలిపారు.

# హసీనా అప్పగింతకు భారత్‌పై బిఎన్పీ ఒత్తిడిపెంచే ఛాన్స్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో బిఎన్పీ అనూహ్య విజయం సాధించిన వేళ ఆపార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే భారత్‌పై తన వ్యూహాలు మారుస్తుందన్న ఊహాగానాలుపెరిగాయి. ప్రధానంగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలన్న ఒత్తిడిని పెంచవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. సీనియర్ బిఎన్‌పి నేత సలాహుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ చట్టపరమైన విధానాలతో తమ పార్టీ ప్రబుత్వం హసీనాను వెనక్కు రప్పించేందుకు కృషిచేస్తుందని అన్నారు. మా విదేశాంగమంత్రి ఇప్పటికే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు కస రత్తులు ప్రారంభించారని, మేం ఆ కార్యాచరణకు మద్దతిస్తామని చెప్పారు. చట్టపరమైన అప్పగింతనే తాము స్వాగతిస్తామన్నారు. రెండు దేశాల విదేశాంగమంత్రిత్వశాఖల మధ్య ఈ వివాదం నడుస్తోందన్నారు. అధికారం నుంచి దిగిపోయినప్పటినుంచి బంగ్లాలో జరిగిన తిరుగుబాటుతో హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. 2025 నవంబరులోనే బంగ్లా ప్రత్యేకట్రిబ్యునల్ ఆమెపరోక్షంలో మరణశిక్ష విధిం చింది. 2024 నిరసనలను హింసాత్మకంగా అణిచివేసిన నేరాలు ఆమెపై నమోదుచేసి ఆమె పరోక్షంలోనే విచారణజరిపి మరణశిక్ష విధించారు



# అమలులోకి 'పిఎం - రాహత్'

### - రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స
### - వినూత్న పథకానికి ప్రధాని ఆమోదం
### - కర్తవ్యభవన్ 1,2 సేవాతీర్థ సముదాయాలను జాతికి అంకితం చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారతదేశ పరిపాలన వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారు. దశాబ్దాల కాలం నాటి పాత మౌలిక సదుపాయాలకు స్వస్తి పలుకుతూ.. అత్యున్నత నిర్ణయాధికార సంస్థలన్నింటినీ ఒకే చోటకు చేరుస్తూ నిర్మించిన కర్తవ్య భవన్1, కర్తవ్య భవన్2, సేవా తీర్థ సముదాయాలను ఆయన జాతికి అంకితం చేశారు. ఇప్పటివరకు సెంట్రల్ విస్టాలోని వివిధ ప్రాంతాల్లో చెల్లాచెదురుగా ఉన్న కార్యాలయాలను ఇప్పుడు ఒకే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లోకి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా.. ప్రధానమంత్రి కార్యాలయం, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్, క్యాబినెట్ సెక్రటేరియట్. దీనివల్ల శాఖల మధ్య సమన్వయం పెరగడమే కాకుండా పరిపాలనా పరమైన జాప్యం తగ్గి నిర్ణయాలు వేగంగా తీసుకునే అవకాశం కలుగుతుంది. అనంతరం నూతన పరిపాలనా కేంద్రం సేవా తీర్థలో తన కార్యాలయంలో కొలువుదీరిన ప్రధానమంత్రి మోడీ తనదైన శైలిలో పాలనా ముద్ర వేశారు. కేవలం భవనాల మార్పు మాత్రమే కాదు సామాన్యుడి మేలు చేకూర్చే దిశగా ప్రధాని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జనహితమే లక్ష్యంగా కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. రైతులు, మహిళలు, యువత, సామాన్య పౌరుల జీవితాల్లో వెలుగులు నింపేలా నాలుగు ప్రధాన పథకాలకు ఆయన ఆమోదం తెలిపారు. వాటిలో భాగంగానే ప్రమాదాల బారిన పడిన పౌరులను ఆదుకునేందుకు పిఎం రాహత్ పథకాన్ని ప్రధాని ప్రారంభించారు. ఈ పథకం కింద ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది. సకాలంలో వైద్యం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. అలాగే మహిళా సాధికారతలో భారత్ మరో మైలురాయిని అధిగమించింది. 3 కోట్ల మంది మహిళలను లఖ్పతి దీదీలుగా మార్చాలనే లక్ష్యాన్ని ఏడాది ముందే చేరుకోవడంతో, ప్రధాని ఈ లక్ష్యాన్ని ఇప్పుడు రెట్టింపు చేశారు. మార్చి 2029 నాటికి 6 కోట్ల మంది మహిళలను లఖ్పతి దీదీలుగా తీర్చిదిద్దాలని కొత్త లక్ష్యాన్ని నిర్దేశించారు. వీటితోపాటు అన్నదాతలకు అండగా ఉండాలనే లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు ప్రధాని భారీ కేటాయింపులు చేశారు. గతంలో రూ.1 లక్ష కోట్లుగా ఉన్న వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని రూ.2 లక్షల కోట్లకు రెట్టింపు చేస్తూ సంతకం చేశారు. దీనివల్ల గ్రామాల్లో కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వేగవంతం కానుంది. భారత యువతలోని సృజనాత్మకతను ప్రోత్స హిం చేందుకు స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0కు ఆమోదం తెలిపారు. రూ.10,000 కోట్ల భారీ కార్పస్‌తో ఈ నిధిని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా డీప్ టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాల్లో కొత్త ఆలోచనలతో వచ్చే యువ పారిశ్రామికవేత్తలకు ఇది గొప్ప వరంగా మారనుంది. వీటితోపాటు పర్యావరణ హితానికి పెద్దపీట వేస్తూ ఈ సముదాయాలను 4స్టార్ జిఆర్ఐహెచ్ఎ గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మించారు. ఇది దాదాపు 2.26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనిని సుమారు రూ.1,189 కోట్ల వ్యయంతో నిర్మించారు. భవన అవసరాల కోసం సోలార్ ప్యానెల్స్, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం. అత్యాధునిక నీటి రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు. డిజిటల్ ఇంటిగ్రేషన్, స్మార్ట్ యాక్సెస్ కంట్రోల్స్, అత్యున్నత స్థాయి నిఘా వ్యవస్థలు వంటివి ఉంటాయి. కర్తవ్య భవన్1, 2 భవనాల్లో రక్షణ, ఆర్థిక, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, న్యాయ శాఖలతో సహా మొత్తం 11 కీలక మంత్రిత్వ శాఖలు కొలువుదీర నున్నాయి. పౌరుల సౌకర్యార్థం ఇందులో కేంద్రీకృత రిసెప్షన్, పబ్లిక్ ఇంటర్‌ఫేస్ జోన్‌లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రజలు తమ సమ స్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుంది. ఈ నిర్ణయాల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం సేవా స్ఫూర్తి అన్నారు.

# డబ్బులు తీసుకోండి.. గట్టిగా 'విజిల్' వేయండి :విజయ్



**సేలం, ఫిబ్రవరి 13:** ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీకి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడుతూ నా ఓటు నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత గట్టిగా విజిల్ వేయండి అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్యనే ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారని, అయితే వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని టీవీకే చీఫ్ ప్రశ్నించారు. తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని స్పష్టంచేశారు. రాజకీయాల్లో అనుభవం గురించి వచ్చిన విమర్శలపై మాట్లాడుతూ నా రాజకీయ అనుభవంపై అనేక మంది ప్రశ్నిస్తున్నారు. నన్ను ప్రశ్నించేవారికి దోపిడీల్లో కూడా అనుభవం ఉంది. కానీ మాకు అందులో కూడా అనుభవం లేదు అని కౌంటర్ ఇచ్చారు.

# చూపు కోల్పోయిన పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్

## జైలులో సాధారణ ఖైదీ కంటే దారుణ పరిస్థితి..



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ జీవితం జైలులోనే ముగిసిపోయేలా ఉంది. అడియా జైలులో ఉన్న ఆయన ఆరోగ్యం ఇప్పటికే క్షీణించగా.. ప్రస్తుతం కంటిచూపు కూడా మంద గించినట్టు కోర్టు నియమించిన మధ్యవర్తి (అమికస్ క్యూరీ) నివేదిక పేర్కొంది. ఒంటరిగా ఓ గదిలో నిర్బంధించి, ఉద్దేశపూర్వకంగా, అమానవీయంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు పాకిస్థాన్ సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ సల్మాన్ సఫ్దర్ రూపొందించిన పూర్తిస్థాయి నివేదికలో భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదిక ప్రకారం అనేక నెలలుగా ఆయన ఆరోగ్య సమస్యల గురించి జైలు అధికారులు పట్టించుకోకపోవడంతో కుడి కంటిచూపు 85 శాతం కోల్పోయారు. మాజీ ప్రధానిని ఒంటరిగా నిర్బంధించడం, సకాలంలో వైద్యసౌకర్యం అందజేయకపోవడం, కుటుంబ సభ్యులను కలవకుండా నిరోధించడం, న్యాయసహాయకులకు అనుమతి ఇవ్వకపోవడం వంటి దారుణమైన అంశాలను నివేదిక బయటపెట్టింది. ఈ పరిస్థితికి ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యమే కారణమనే విమర్శలు వస్తున్నాయి. దాదాపు మూడు, నాలుగు నెలల కిందట అంటే గతేడాది అక్టోబరులో తన కంటి చూపు సాధారణంగా ఉండేదని అమికస్ క్యూరీకి ఇమ్రాన్‌ఖాన్ వివరించారు. ఆ తర్వాత నుంచి క్రమంగా తగ్గిపోయిందని, ఈ విషయం గురించి జైలు సూపరింటెండెంట్‌కు పదేపదే చెప్పినా ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. ఈ నిర్లక్ష్యం కారణంగా కుడి కంటిచూపు పూర్తిగా పోయిందని పేర్కొన్నారు. జైలులో మాజీ ప్రధాన మంత్రి పట్ల అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారని, ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని లాయర్ సఫ్దర్ తన నివేదికలో ఆరోపించారు. 2023 అక్టోబరులో అడియాలా జైలుకు బదలీ అయినప్పటి నుంచి, ఇమ్రాన్‌ఖాన్ దాదాపు రెండు సంవత్సరాల నాలుగు నెలలుగా ఏకాంత నిర్బంధంలో ఉన్నారని నివేదిక ధ్రువీకరిస్తుంది. పలు అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, వ్యక్తిగత వైద్యుడ్ని చికిత్సకు అనుమతించలేదని ఇమ్రాన్ చెప్పారు. తన కుటుంబసభ్యులను కలవడానికి కూడా నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జైలు సూపరింటెండెంట్ వచ్చిన తర్వాత తన భార్యను వారానికి ఒకసారి కలవడానికి అనుమతిస్తున్నారని ఇమ్రాన్ అన్నట్లు నివేదికలో పొందుపరిచారు.

# తమిళనాడులో స్టాలిన్ ఎన్నికల వరాలు!



**చెన్నై, ఫిబ్రవరి 13:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార డీఎంకే ప్రభుత్వం మహిళలకు మరో ఆకర్షణీయ కానుక అందించింది. కలైంజ్ఞర్ మహిళా హక్కుల పథకం కింద 1.31 కోట్ల మంది లబ్ధిదారులకు ముందస్తు మూడు నెలల ప్యాకేజీని విడుదల చేసింది. ముందస్తుగా రూ.3,000తో పాటు వేసవి ప్రత్యేక ప్యాకేజీ కింద మరో రూ.2,000 మొత్తం రూ.5,000 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ సోషల్ మీడియాలో ఈ వివరాలు వెల్లడించారు. ఎన్నికల సాకుతో ఈ సాయాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్టాలిన్ విపక్షాలపై మండిపడ్డారు. ఈ కారణంగానే, ముందస్తుగా నిధులు విడుదల చేశామని తెలిపారు. మళ్లీ గెలిస్తే ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ రూ.1,000 సాయాన్ని రూ.2,000కు పెంచుతామని హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లకు ఇచ్చే సామాజిక భద్రతా పింఛన్లను రూ.1,200 నుంచి రూ.2,000కు పెంచుతామని తెలిపారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఈ ఏడాది ప్రథమార్థంలో ఎన్నికలు జరగనున్నాయి. 2021లో డీఎంకే 133 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## ఏనుగుల దాడిలో ఆరుగురు దుర్మరణం

**రాంచీ, ఫిబ్రవరి 13:** జార్ఖండ్‌లోని హాజీరాబాగ్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఏనుగుల దాడిలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందినట్లు అక్కడి అధికారులు ప్రకటించారు. ఒక చిన్నారి తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మరణించిన వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారున్నట్లు అధికారులు తెలిపారు. ఆ రాష్ట్రంలో కొద్ది రోజులుగా ఏనుగుల దాడులు తీవ్రతర మయ్యాయి. ఏనుగుల గుంపులు గ్రామంలోకి చొరబడి ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ఒక ఏనుగుల గుంపు చుర్చూ బ్లాక్ ప్రాంతంలోని గోండ్వార్ గ్రామంలోకి ప్రవేశించి ప్రజలపై దాడి చేశాయి. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో గాయపడిన ఆరుగురు శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు.



# బిఎన్పీ విజయంపై తారిక్ రెహమాన్‌కు ప్రధానిమోడీ ఫోన్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత తారిక్ రహ్మాన్‌కు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం బంగ్లాదేశ్ 13వ జాతీయ పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతురాలైన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు ఇవే. వెలువడుతున్న అనధికారిక ఫలితాల ప్రకారం 17 ఏళ్ల ప్రవాసం తర్వాత ఇటీవలే దేశానికి తిరిగి వచ్చిన తారిక్ రహ్మాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ పార్టీ 300 స్థానాల పార్లమెంట్‌లో స్పష్టమైన మెజారిటీని కైవసం చేసుకుంది. ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. "బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయపథంలో నడిపించినందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు.

## సంక్షిప్తంగా..

### రణ్‌వీర్, రోహిత్‌శెట్టిలకు బిష్ణోయ్‌గ్యాంగ్ బెదిరింపులు




**ముంబయి, ఫిబ్రవరి 13:** బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి ని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు.

తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు.

### విజయ్ ర్యాలీలో గుండెపోటుతో ఒకరి మృతి

**చెన్నై, ఫిబ్రవరి 13:** సినీ నటుడు, టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తమిళనాడులోని సేలంలో జరిగిన ఎన్నికల ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. విజయ్ మాట్లాడుతుండగా ఓ వ్యక్తి స్పృహ కోల్పోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడిని మహారాష్ట్రకు చెందిన సూరజ్(37)గా గుర్తించారు. ఉపాధి నిమిత్తం అతడు కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా సేలానికి వచ్చాడు. కొంత కాలంగా అతడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. మరోవైపు కరూర్ తొక్కిసలాట వంటి పరిస్థితులు తలెత్తకుండా విజయ్ ర్యాలీల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

### లోధా డెవలపర్స్ రాజేంద్ర లోధా అరెస్ట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** లోధా డెవలపర్స్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీ మాజీ డైరెక్టర్ రాజేంద్ర లోధాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతన్ని ఈడీ అదుపులోకి తీసుకున్నది. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సభ్యుడిగా ఉన్న సమయంలో రాజేంద్ర లోధా సుమారు 85 కోట్ల అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మనీల్యాండరింగ్ కేసులో రాజేంద్ర లోధాను కస్టడీలోకి తీసుకునేందుకుగురువారమే ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎల్‌డీఎల్ కంపెనీకి కావాలనే ఆయన సుమారు 85 కోట్ల నష్టానికి కలగచేసినట్లు లోధాపై ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో క్రైం బ్రాంచ్ కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయన జుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

### పంజాబ్ మాజీ సిఎం అమరీందర్ ఆయన కుమారుడికి ఇడి నోటీసులు



చండీఘర్, ఫిబ్రవరి 13: పంజాబ్‌మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు కెప్టెన్ అమరీందర్‌సింగ్, ఆయన కుమారుడు రణీందర్‌సింగ్‌లకు సమన్లు జారీచేసిన ఈడీ అధికారిని చెన్నైకు బదిలీచేయడం ఇపుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించింది. ఫెమా చట్ట నిబంధనలు ఉల్లంఘించారన్న కేసులో ఏజెన్సీ అదనపు డైరెక్టర్ జలంధర్‌లోపనిచేస్తున్న 2009 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి రవితివారిని బదిలీచేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జలంధర్‌లో 2023 సెప్టెంబరులోచేరిన తివారిని చెన్నైకు బదిలీచేసారు.

ఆయన స్థానంలో దినేష్ పచౌరిని నియిమంచారు. గురు,శుక్రవారాల్లోనే రణిందర్, అమరీందర్‌లు హాజరుకావాలని సమన్లుజారీచేసిన సంగతి తెలిసిందే.

# పంచాయతీ కార్యదర్శులకు ఊరట

## మంత్రి సీతక్క చొరవతో అంతర్ జిల్లా డిప్యూటేషన్‌కు అనుమతులు

## 223 మంది పంచాయతీ కార్యదర్శులకు ఉపశమనం

## ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 317తో స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాలపాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియా మకానికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖాళీలున్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా డిప్యూటేషన్లకు అనుమతులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో పరిపాలన బలోపేతం చేయడం, సిబ్బందికి న్యాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దుతూ, పారదర్శకంగా, న్యాయబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ నిర్ణయంతో పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఉపశమనం లభించడంతోపాటు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలుకానున్నాయన్నారు. కాగా.. తాజా నిర్ణయంపై రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. తమ సమస్యలను సానుకూలంగా పరిగణించి వేగంగా పరిష్కరించిన తెలంగాణ ప్రభుత్వం, మంత్రి సీతక్కకు సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికత కోల్పోయి కుటుంబాలకు దూరంగా పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న పంచాయతీ కార్యదర్శులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించిందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేసిన మంత్రి సీతక్కకు, శాఖ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేశారు.

కాగా.. ఈ నిర్ణయం వెనుక పంచాయతీరాజ్‌శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క కీలక పాత్ర పోషించారు. జీవో 317తో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సీతక్క పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులతో సమావేశమై సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేశారు.

# ఉదయం, రాత్రివేళలో పెరగనున్న చలితీవ్రత

## రాష్ట్రంలోకి తూర్పు, ఆగ్నేయ దిశల నుండి గాలులు

## రానున్న 2 రోజులపాటు 2 నుండి 3 డిగ్రీల మేర తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రానున్న రెండు రోజులపాటు రాష్ట్రంలో రాత్రివేళల్లో చలి వణికించనుంది. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు/ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని వీటి ప్రభావంతో రాబోయే 2 రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల నుండి 3 డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాగల మూడు రోజులపాటు రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొననుంది. ఎలాంటి వాతావరణ హెచ్చరికలను వాతావరణశాఖ జారీ చేయలేదు. పగటి వేళల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో పగటి వేళ ఎండ తీవ్రత బాగా పెరిగింది. మధ్యాహ్నం సమయంలో పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 3 నుంచి 5 డిగ్రీలు అధికంగా నమోదవుతూ 35 డిగ్రీలకు చేరుకున్నాయి. దీంతో ఎండాకాలం పూర్తిగా రాకముందే ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం ఆందోళన చెందుతున్నారు.



ఢిల్లీలోని ఎపి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డా.ఎన్.మారేష్. చిత్రంలో టిడిపి నేతలు

# తెలంగాణలో అడుగుపెట్టిన జాతీయ రైతుజాగృతి యాత్ర

## హైదరాబాద్‌కు చేరుకున్న యాత్ర బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పంటలకు చట్టబద్ధంగా కనీస మద్దతు ధర ప్రకటించాలన్న డిమాండ్‌తో దేశవ్యాప్తంగా జాతీయ రైతు సంఘాల నేతలు చేపట్టిన యాత్ర తెలంగాణలో అడుగుపెట్టింది. ఈ మేరకు శుక్ర వారం జాతీయ రైతు జాగృతి యాత్ర బృందం హైదరాబాద్‌కు చేరుకుంది. కన్యాకుమారి నుండి కశ్మీర్‌కు రైతు యాత్ర కొనసాగుతోంది. ఈనెల 7 న కన్యాకుమారిలో రైతు జాగృతి యాత్ర మొదలైంది. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, కర్ణాటక, ఏపీ మీదుగా తెలంగాణకు చేరుకుంది. యాత్ర లో భాగంగా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను జాతీయ రైతు సంఘం నేతలు కలుస్తున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితోనూ భేటీ కానున్నారు. శనివారం తెలంగాణ రైతు కమిషన్ కార్యాలయాన్ని రైతు జాగృతి యాత్ర బృందం కలవనుంది. మధ్యాహ్నం మీడియాతో జాతీయ రైతు సంఘాల నేతలు మాట్లాడనున్నారు. ఈ జాతీయ రైతు జాగృతి యాత్రలో దల్జీత్‌సింగ్ దల్లేవాల్ సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ (నాన్ పొలిటికల్), అభిమన్యు (హర్యానా), శాంతకుమార్ (కర్ణాటక), పిఆర్ పాండ్యన్ (తమిళ నాడు), రజ్వీర్‌సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్), అనిల్ (ఉత్తరాఖండ్) నల్లమల వెంకటే శ్వర్‌రావు (తెలంగాణ)తోపాటు ఇతర జాతీయ నాయకులు పాల్గొంటున్నారు.



కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో బిసి వర్గాల సమస్యలు చర్చిస్తున్న రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య

# కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

## బిసి సమస్యలపై చర్చ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు. తర్వాత ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేస్తూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జాతీయస్థాయిలో హాస్టళ్లల్లో గురుకులాలు స్కాలర్‌షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్ ప్రవేశపెట్టాలని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం బిసిల వాటా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజికరంగాల్లో జనాభా ప్రకా రం ఇవ్వాలి, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా షరతులు సడలించి బిసి కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. పార్లమెం టులో బిసి బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి కుటుంబానికి 20 లక్షల 80 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు, అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీమును విస్తరించి అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో బీసీ నాయ కులూ అర్జున్‌సింగ్, గగన్ లింగం, సందీప్ తదితరులు ఉన్నారు.

# నేడు ఎప్‌సెట్-2026 నోటిఫికేషన్ జారీ

## 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేం దుకు నిర్వహించే ఈఏపి(ఎ్) సెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(శనివారం) జారీ చేయనున్నట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించ నున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి సిలబస్ నుంచి ఎప్ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించ నున్నారు. పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ మేరకు విద్యార్థులు పొందే మార్కులు సిస్టమ్‌లో అప్‌డేట్ అవుతాయి.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి.

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 325

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 325 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 151 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖా స్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు. ప్రవాసీ ప్రజావాణికి అందిన దరఖాస్తు గురించి ఎన్‌ఆర్‌ఐ అడ్వైజరీ కమిటీ వైస్‌ఛైర్మన్ మంద భీంరెడ్డి ప్రజావాణి ఇంచార్జి చిన్నారెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్యప్రకాష్, ఎసిపి ఉమేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

## కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి ఎంపి డా. మల్లు రవి హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభి వృద్ధి పనులకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ఆయన కొనియాడారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా మల్లు రవి ఒక ప్రకటన విడుదల చేశారు. దీంట్లో కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రజా విజయమిది.. బిఆరెస్ పార్టీ ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా, కుట్రలు పన్నినా



ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకున్న నమ్మకాన్ని ఈ ఎన్నికల ద్వారా మరోసారి చాటి చెప్పారన్నారు. ఇది కేవలం పార్టీ విజయం కాదు, తెలంగాణ ప్రజల విజయం అని మల్లు రవి వ్యాఖ్యానించారు. సంక్షేమానికి పట్టం ఆరు గ్యారెంటీల అమలు, రైతన్నలకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలే కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించాయని మల్లు రవి పేర్కొన్నారు. స్థానిక సంస్థల బలోపేతం.. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఈ భారీ మెజారిటీతో పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని మల్లు రవి ఆశాభావం వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. బిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం అభివృద్ధి వైపే నిలి చారని, వారు ఇకనైనా ఈ కుట్రలు, వ్యక్తిగత దూషణలకు స్వస్తి పలికి వారు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని అదే విధంగా ఈ గెలుపు 2028 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని డా.మల్లు రవి పేర్కొన్నారు.

# గుర్తింపులేని ప్రైవేట్ స్కూళ్లు, కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

## పాఠశాల విద్య డైరెక్టర్‌కు ట్రస్మా విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గుర్తింపు లేని స్కూల్స్, కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ నేతలు శుక్రవారం పాఠశాల విద్య డైరెక్టర్‌ని కలిసి గుర్తింపులేని స్కూల్స్, కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు, కోశాధికారి పి రాఘవేంద్ర రెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్‌ని కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు లేకుండా పనిచేస్తున్న కొన్ని ప్రైవేట్ స్కూల్స్, సంస్థలు, కోచింగ్ సెంటర్లపై తక్షణ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని కొన్ని సంస్థలు నేడు(శనివారం-ఫిబ్రవరి 14)న స్కాలర్‌షిప్ పరీక్షలు, అడ్మిషన్ పరీక్షలను (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండూ) నిర్వహిస్తున్నాయని తెలిపారు. జీవో ఎంఎస్ నంబర్ 1 ప్రకారం అవస రమైన అనుమతులు, గుర్తింపు పొందకుండానే అడ్మిషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా సంస్థలు హోర్డింగ్‌లు, కటౌట్‌లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విస్తృతంగా ప్రకటనలు చేస్తున్నాయన్నారు. ఫలితాలు, సౌకర్యాలు, ఫీజు నిర్మాణాలు, ప్రత్యేక ప్రయోజనాలకు సంబంధించి తప్పుదారి పట్టించే వాగ్దానాలతో తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకర్షిస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని సంస్థలు అగ్నిమాపక శాఖ, జిహెచ్ఎంసి, ట్రాఫిక్ విభాగాల నుండి అవసరమైన నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు(ఎన్‌వోసీ) పొందకుండానే పనిచేస్తున్నాయని విమర్శించారు. టీసీలు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నాయని, ఫీజు వసూలు, విద్యా కార్యకలాపాలలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘన చేస్తున్నాయన్నారు. తల్లిదండ్రులను ప్రభావితం చేసే పారదర్శకత లేని, పరోక్ష అడ్మిషన్ పద్ధతులను అవలంభిస్తున్నా యన్నారు. రాష్ట్ర బోర్డు, సీబీఎస్ఈ సూచించిన సిలబస్ పాఠాలు కాకుండా పాఠశాల స్థాయిలోనే ఐఐటీ, నీట్ ఫౌండేషన్ ప్రోగ్రామ్‌లను అందిం చడం వల్ల విద్యార్థులకు అనవసరమైన విద్యా భారం, ఒత్తిడి ఏర్పడుతుందన్నారు. అనధికార సంస్థలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు అపార్, పెన్ నంబర్‌లను పొందడంలో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందని అసోసియేషన్ నేతలు హెచ్చరించారు. తనిఖీలు నిర్వహించడానికి, గుర్తింపుని ధృవీకరించడానికి ఒక విజిలెన్స్ బృం దాన్ని ఏర్పాటు చేయాలని ట్రస్మా నేతలు డిమాండ్ చేశారు. ఉల్లంఘనలు ఎక్కడ కనిపిం చినా క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమా లను నివేదించడానికి గోప్యమైన ఫిర్యాదు పరి ష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. చట్టబద్ధమైన ప్రవేశ నిబంధనల గురించి తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షకు 11,766 దరఖాస్తులు

## 12,364 మంది ఫీజు చెల్లింపు

## 28 వరకు దరఖాస్తుల స్వీకరణ

## ఏప్రిల్ 19న ఎంట్రన్స్ టెస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న 194 మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా 11,766 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు 12,364 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. అందులో 11,766 మంది తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్టు పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ఏప్రిల్ 19న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. జనరల్ విద్యార్థులకు పరీక్ష ఫీజు రుసుం రూ. 200 కాగా, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 7821 మంది, 7వ తరగతిలో ప్రవేశాలకు 1604, 8వ తరగతిలో చేరడానికి 1370 మంది, 9వ తరగతిలో చేరడానికి 790 మంది, 10వ తరగతిలో చేరడానికి 181 మంది దరఖాస్తు చేసుకున్నారు. మరో 598 మంది ఫీజును చెల్లించినప్పటికీ, దరఖాస్తులను అప్‌లోడ్ చేయాల్సి ఉందని డైరెక్టర్ తెలిపారు. అన్ని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్షను ఒకే రోజు నిర్వహించనున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

## గాంధీభవన్‌లో సంబరాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయ సాధించడంతో గాంధీభవన్‌లో పార్టీ శ్రేణులు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. ఫలితాల ధోరణి వెలువడిన క్షణం నుంచి కార్యకర్తలు గాంధీ భవన్‌కు చేరుకుని జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి జిందాబాద్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిందాబాద్, రాహుల్ గాంధీ జిందాబాద్, మల్లిఖార్జున ఖర్గే జిందాబాద్ అంటూ నినాదాలతో గాంధీ భవన్ మారు మోగింది. ముఖ్యమంత్రి నాయకత్వంపై పార్టీ శ్రేణులు ప్రశంసలు కురిపించాయి. అలాగే టిపిసిసి అధ్యక్షుడు కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. జాతీయ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు.

# బిసి బిల్లుకు ఎపి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్ చొరవ తీసుకోవాలి

## ఎపి బిసి సంఘం అధ్యక్షుడు డా.ఎన్.మారేష్ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిసి బిల్లును, ఇతర డిమాండ్లను సాధించడానికి ఇదే సరైన సమయమని, ఇందుకోసం ఎపి ముఖ్య మంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ చొరవ తీసుకుని కే ంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పార్లమెంట్‌లో బిల్లు పెట్టించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బిసి కమిషన్ మాజీ సభ్యుడు డా.ఎన్.మారేష్ విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినప్పటికి చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్‌లు లేకపోవడంతో బిసిలంతా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎపి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో బలమైన నేతగా ప్రధాని నరేంద్రమోడీ దూసు కుపోతున్నారని, ఆయన పదవీకాలంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్‌లు రావాలని, ఇందుకు ప్రతి బిసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు బిసి ఉద్యమాన్ని బలో పేతం చేయాలని పిలుపునిచ్చారు.

కేంద్రంలో ఒబిసిలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో కులగణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి బిసి సంఘం నాయకులు పితాని ప్రసాద్, టిడిపి అధి కార ప్రతినిధి దాసరి శ్యాంసుందరశేషు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు యార్ల గడ్డ సందీప్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, టిడిపి బిసి సేల్ నాయకుడు బొమ్మని కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం

# 24న చలో సెక్రటేరియట్

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌టిసి జెఎసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్‌టిసిలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌టిసి జేఏసీ ఈ నెల 24న ఛలో సెక్రటేరియట్‌ను నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను జేఏసీ నేతలు శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ జెఎసి సమావేశం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ వి.బాబు, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరిలు హాజరై ఛలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 24న జేఏసీ తలపెట్టిన "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమం విజయవంతం కావడానికి కార్మికవర్గమంతా తరలి రావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర అసంతృప్తి, అసహనాలతో ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు అనేక ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి, మిగిలిన మంత్రుల దృష్టికి ఆర్‌టిసి కార్మికుల సమస్యలను తీసుకెళ్ళినప్పటికీ పరిష్కరించకుండా కాలయాపన చేస్తుండడంతో విసుగు చెంది ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జేఏసీ తీసుకుందన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ జోనల్ జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో మహిళా కార్మికులు అగ్రభాగాన నిలవాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని డిపోలలో పని చేస్తున్న కార్మికులందరూ యూనియన్లకతీతంగా వేలాదిగా పాల్గొనాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో పని చేస్తున్న కార్మికవర్గమంతా కదిలి వచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణలో దేశంలోనే టిజిఎస్ఆర్టీసీ ఫస్ట్

## పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు : సంస్థ ఎండి వై.నాగిరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హైదరా బాద్‌లో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరవాసులను అనారోగ్యానికి గురి చేసే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యా వరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను వినియో గించాలని టిజిఎస్‌ఆర్‌టిసి నిర్ణయించింది. పాత డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రెట్రో ఫిట్‌మెంట్ సాంకేతికతపై సంస్థ దృష్టి సారించింది. అందులో భాగంగా రెట్రో ఫిట్‌మెంట్ కోసం గత యేడాది సెప్టెంబర్ 15న టెండర్లు పిలువగా సెప్టెంబర్ 30 నాటికి టెండర్ ప్రక్రియ ముగియడంతో సాయి గ్రీన్ మొబిలిటీ సంస్థకు 200, కల్యాణి పవర్ ట్రైన్ లిమిటెడ్‌కు 40 బస్సులను రెట్రో ఫిట్మెంట్ చేసే బాధ్యతను ఆర్టీసీ అప్పగించింది.

2027 నాటికి హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల 2800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గి ప్రజా రవాణా పెరగడంతో కాలుష్యం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు తగ్గి ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని ఆరు డిపోల పరిధిలో 325 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాదిలో మరో 175 బస్సులు అందుబాటులోకి రానున్నాయి. రాబోయే బస్సుల కోసం అదనంగా 19 డిపోలలో చార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. కొత్తగా 10 డిపోలు, 10 చార్జింగ్ కేంద్రాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఈ మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ. 392 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. 2023లోనే ముషీరాబాద్ డిపోకు చెందిన ఒక డీజిల్ బస్సును ప్రైవేటు సంస్థ సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుగా మార్చారు. ప్రస్తుతం ఈ బస్సు ఉప్పల్ డిపో పరిధిలో విజయవంతంగా నడుస్తోంది. హైదరాబాద్ భవిష్యత్తు కోసం తీసుకొస్తున్న ఈ హరిత ప్రయాణాన్ని ప్రజలు ఆదరించాలని ఆర్‌టిసి వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి కోరారు.



నగర ప్రజా రవాణా రూపురేఖలను మార్చే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బస్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్, విజయపుష్ప, సాయి గ్రీన్ మొబిలిటీ కల్యాణీ పవర్ ట్రైన్ లిమిటెడ్ ప్రతినిధులు, ఆర్‌టిసి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## కొలకలూరి సాహిత్య పురస్కారాలు

# 26న ప్రదానం

## ఐదుగురు ప్రముఖ రచయితలు ఎంపిక

**హైదరాబాద్ (చిక్కడపల్లి) ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** 19 యేళ్లుగా నిరంతరాయంగా సాగుతున్న విశిష్ట సాహిత్య సంప్రదాయం కొలకలూరి పురస్కారాలు-2026 సంవత్సరానికి విజేతల వివరాలను పురస్కార కమిటీ శుక్రవారం ఆచార్య మధు జ్యోతి, ఆచార్య సుమకిరణ్ ప్రకటించారు. సుప్రసిద్ధ సాహిత్య సృష్టల గ్రంథా లను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయనిర్ణేతల బృందం ఐదుగురు ప్రముఖ రచయితలను వివిధ విభాగాల్లో పురస్కారాలకు ఎంపిక చేసింది. కొలకలూరి భాగీరథి పేరిట కథానికా పురస్కారానికి ఏకలవ్య కాలనీ రచయిత పలమనేరు బాలాజీ, నల్ల బంగారం రచయిత్రి స్వర్ణకిలారి, కొలకలూరి విశ్రాంతమ్మ పేరిట నవలా పురస్కారానికి ఏకు దారం (చేతివృత్తుల సంతకం) రచయిత బి నాగశేషు కు, కొలకలూరి రామయ్య సాహితీ విమర్శన పురస్కారానికి చెమట చెక్కిన వాక్యం రచయిత కె.మోహన్‌కు, విస్తార విమర్శకుడు ఎం.వి.రామిరెడ్డికి ప్రకటించారు. వీరికి నగదు పురస్కారంతో తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్ టిఆర్ కళామందిరంలో ఈ నెల 26న సత్కారం అందిస్తారు.

## ఆర్టీసీలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, మెకానికల్ సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీ

### పోలీసు వెబ్‌సైట్‌లో ప్రశ్నపత్రాలు ఉంచిన టిఎస్ఎల్‌పిఆర్‌బి

**హైదరాబాద్,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్టీసీ విభాగంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, మెకానికల్ సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకి సంబంధించి పోలీసు నియామక మండలి వచ్చే మార్చి 29వ తేదీన నిర్వహిస్తున్న రాత పరీక్షలపై అభ్యర్థులకు ఒక శుభవార్త. ఈ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం పోలీసు నియామక మండలి గతంలో జరిగిన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను తన వెబ్‌సైట్‌లో వుంచింది. పరీక్షలు రాసే అభ్యర్థుల కోస ం వీటిని అందుబాటులో వుంచినట్లు పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శుక్రవారం మీడియాకు తెలిపారు.

## రైతులకు మరింత రుణ సాయం

### రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రైతాంగానికి మరింత రుణ సదుపాయం కల్పించేందుకు రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు మరింత రుణ సాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఇందులో భాగంగా ఇకపై సేంద్రియ ధృవీకరణ, భూసార పరీక్షలు, వాతావరణ అంచనా సమాచార లభ్యత తదితర వాటి నిమిత్తం అవసరమైన రుణాలను అందించనుంది. ఇందుకుగాను సంబంధిత ముసాయిదా మార్గదర్శకాలతో కూడిన నిబంధనలను బ్యాంకులకు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 11 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలనే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఉంది. ప్రస్తుతం దేశంలో 7.75 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఇక తెలంగాణలో మొత్తం 44.96 లక్షల మంది రైతులకు బ్యాంకులు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చాయి. ప్రస్తుతం వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య సంపద, పశుపోషణ, తేనెటీగల పెంపకం, పట్టు పరిశ్రమ తదితర వాటి నిమిత్తం రైతులకు రుణాలను మంజూరు చేస్తోంది.



## అట్టుడికిపోతున్న మణిపూర్

**ఇంఫాల్, ఫిబ్రవరి 13:** ఆందోళనలతో అట్టుడు కుతున్న మణిపూర్‌లో మరోసారి తీవ్రస్థాయిలో హింస చెలరేగింది. ఉఖ్రుల్ జిల్లాలోని, లిటన్ ఏరియాలో ఆందోళనకారులు రెండు ఇండ్లను తగలబెట్టారు. స్థానికంగా ఉన్న సరీఖాంగ్ గ్రామంలో ఈ హింసాత్మక ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు 24 గంటల పాటు మణిపూర్‌లో ప్రశాంత వాతావరణమే కొనసాగింది. అంతలోనేమళ్లీ తిరిగి హింస చెలరేగింది. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు మోహరించి ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఆందోళనలు ఆగడం లేదు. మరోవైపు ఉదయం ఎనిమిది గంటల సమయంలో తుపాకీ కాల్పుల మోతలు కూడా వినిపించాయని పోలీసులు తెలిపారు. అయితే, ఎవరూ గాయపడటం లేదా మరణించడం వంటివి తమ దృష్టికి రాలేదన్నారు. తాజా హింసకు ఈ ప్రాంతంలోని రెండు వర్గాలకు చెందిన వారు మద్యం సేవించడమే కారణం. ఆదివారం రాత్రి తంకుల్ నాగా, కుకీ తెగలకు చెందిన వారు మద్యం మత్తులో గొడవపడ్డారు. సమీప గ్రామాలకు చెందిన ఈ రెండు వర్గాల వారి మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. ఈ హింసలో ఇరు వర్గాలకు చెందిన 40 ఇండ్లను ఆందోళనకారులు దహనం చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఈ ప్రాంతంలో ఘర్షణలు ఇతర ప్రాంతాలకు వ్యాపించ కుండా కర్ఫ్యూ విధించారు. లిటన్ ఏరియాతోపాటు జిల్లా మొత్తం ఇంటర్నెట్ తొలగించారు.

## సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టడం శుభ పరిణామం

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టడం శుభ పరిణామం టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సమిష్టి కృషితో దాదాపు 75 శాతం పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయని అన్నారు. ప్రతిపక్షాల కుయుక్తులను ప్రజలు తిప్పికొట్టారుని, బిఆర్ఎస్, బీజేపీ కలిసిన 25 శాతం దాటలేదన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మతం పేరిట రెచ్చగొట్టినా కాంగ్రెస్‌కి మంచి ఫలితాలు అందాయన్నారు. భవిష్యత్‌లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# బిజెపికే రూ.3,157.65 కోట్ల ఎన్నికల విరాళాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఉత్పత్తిరంగంలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు 2024-25 సంవత్సరంలో ఎన్నికల ట్రస్టులకు 1063.128 కోట్ల నిధులు అందచేసినట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. మొత్తం 3826.35కోట్లు రాజకీయ పార్టీలకు అందాయని ఎడిఆర్ వివరించింది. పది ఎన్నికల ట్రస్టులు 2024-25లో మొత్తం 3826.3417 కోట్లు రూపాయల విరాళాలు కార్పొరేట్లున వివిధ రంగాల ప్రముఖులనుంచి అందినట్లు చెపుతున్నారు. ఈ మొత్తంలోనే బిజెపికి ఒక్కపార్టీకే 82.52శాతం వాటాతో అంటే 3157.65 కోట్లనిధులు అందాయని ఎడిఆర్ విశ్లేషించింది. ఎఆంగ్రెస్ పార్టీకి కేవలం 298.77 కోట్లు లేదా 7.81శాతం మాత్రమే నిధులు అందాయి. ఇప్పటివరకూ 20 ఎన్నికల ట్రస్టుల్లో15 మాత్రమే తమ నివేదికలు ఎన్నికల సంఘాలనికి అందించాయి. వాటిలో పది మాత్రమే కార్పొరేట్లు, వ్యక్తులనుంచి తాము విరాళాలు స్వీకరించినట్లుప్రకటించింది. ఎడిఆర్ అంచనాలప్రకారం 228 కార్పొరేట్ లేదా బిజినెస్ హౌస్‌లు ఈ ట్రస్టులకు 3636.81 కోట్లు అందించాయి. 99 మంది వ్యక్తులు కూడా రూ.187.62 కోట్లు అందించినట్లు తేలింది. కార్పొరేట్ ంస్థల్లో 184 మంది కార్పొరేట్లు 2479.04 కోట్లు ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్టు, 15 కంపెనీలు రూ.915 కోట్లు ప్రొగ్రెసివ్ ఎలక్టోరల్‌ట్రస్టుకు అందాయి. అలాగే 96 మంది వ్యక్తులు 187.54 కోట్లు ప్రూడెంట్ ఎలక్టోరల్‌ట్రస్టు,మర్గురు 8 లక్షలు ఇంజిగార్టిగ్ ఎలక్టోరల్‌ట్రస్టుకు ఎన్నికల నిధులు అందించాయి. అవెన్యూ రియాల్టీ ఎల్‌ఎల్‌పి అత్యంత ఎక్కువగా 500 కోట్లు టాటాసన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.308.13 కోట్లు, టిసిఎస్ రూ,217.62 కోట్లు, మేఘా ఇంజినీరింగ్ రూ.175కోట్లు వివిధ ఎన్నికల ట్రస్టులకు విరాళం ఇచ్చాయి. టాప్ పదిమంది దాతలు రూ.1908.86 కోట్లు కేటాయించారు. మొత్తం విరాళాల్లో 49.89శాం వీరివాటా ఉంది. రియల్‌ఎస్టేట్ సంస్థలు రూ.629.17 కోట్లు, కమ్యూనికేషన్ ఐటి టెలికాం కంపెనీలు రూ.451.85 కోట్లు అత్యధికంగా కేటాయింపులు జరిపాయి. బిజెపికి 2024-25లో ప్రూడెంట్ ఎలక్టోరల్‌ట్రస్టు 2180.71 కోట్లు విరాళం ఇచ్చింది. అంతకు ముందు సంవత్సరం కంటే భారీ మొత్తం విరాళి ఒచ్చింది. ప్రొగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్టు రూ.752.62 కోట్లు బిజెపికి కేటాయించింది. 2024 లోక్‌సభ ఎన్నికలపరంగానే ఎక్కువ మొత్తం రాగా




మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలుకూడా ఎక్కువ విరాళాలు అందాయి. ఏప్రిల్ 2024లో 1217.08కోట్లు ఎన్నికల ట్రస్టులకు వచ్చాయి.

# పార్టీ పెట్టకముందే ఓ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న ఎమ్మెల్సీ కవిత

### జాగృతి మద్దతుతో వడ్డేపల్లి మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ కైవసం

### దుబ్బాక మున్సిపాలిటీలో టాస్‌తో గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి

### చిట్యాలలో 1వ వార్డు కౌన్సిలర్‌గా ట్రాన్స్‌జెండర్ విజయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పలు సంచనాలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు సాగగా జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లిలో మాత్రం ఒక మూడవ వర్గం మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయం కవిత రాజకీయ భవిష్యత్తుకు, ఆమె అనుచరులకు కొత్త ఊపిరి పోసినట్లయింది. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతుదారులు భారీ విజయం సాధించడమే కాకుండా మున్సిపాలిటిని కైవసం చేసుకున్నారు. ఈ అనూహ్య ఫలితాలు జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ఇక్కడ మొత్తం 10 వార్డులు ఉండగా.. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు 8 వార్డులను కైవసం చేసుకున్నారు. అలాగే మిగిలిని రెండు స్థానాల్లో అధికార కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 1 వార్డు గెలుచుకున్నారు. ఈ పరిణామం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ ఎన్నికల్లో కవిత మద్దతుదారులు సింహం గుర్తుపై స్వతంత్ర పంథాలో బరిలోకి దిగారు. ఫలితాలు వెలువడగానే వడ్డేపల్లిలో కవిత మద్దతుదారులు బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

**అదృష్టం వరించడంతో అభ్యర్థి విజయం..**

సాధారణంగా ఎన్నికల్లో ఓట్ల మెజారిటీతో విజేతను నిర్ణయిస్తారు, కానీ దుబ్బాకలోని మూడో వార్డులో మాత్రం అభ్యర్థి భవితవ్యాన్ని అదృష్టం నిర్ణయించింది. ఈ వార్డులో అధికారికంగా ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక, ప్రధాన పార్టీల మధ్య పోటీ ఊహించని మలుపు తిరిగింది. వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కంకణాల ఎల్లవ్వ, బీజేపీ అభ్యర్థి శ్రీలత మధ్య హోరాహోరీ పోరు సాగింది. కౌంటింగ్ చివరి రౌండ్ వరకు ఇద్దరి మధ్య ఆధిక్యం దోబూచులాడింది. చివరికి తుది ఫలితం వెలువడే సమయానికి ఇద్దరు అభ్యర్థులకు ఖచ్చితంగా సమానంగా ఓట్లు వచ్చాయని అధికారులు గుర్తించారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు అధికారులు వెంటనే రీకౌంటింగ్ (మరోసారి ఓట్ల లెక్కింపు) నిర్వహించారు. అయితే, రెండోసారి లెక్కించినప్పటికీ ఇద్దరికీ వచ్చిన ఓట్లలో ఎలాంటి మార్పు లేకుండా మళ్ళీ సమానంగానే తేలింది.

ఎన్నికల నిబంధనల ప్రకారం ఓట్లు సమానమైనప్పుడు విజేతను నిర్ణయించేందుకు లాటరీ, లేదాటాస్ పద్ధతిని అనుసరిస్తారు. దీనికి సంబంధించి ఇద్దరు అభ్యర్థుల సమ్మతి తీసుకున్న అధికారులు, అందరి సమక్షంలో టాస్ వేశారు. ఈ అదృష్ట పరీక్షలో బీఆర్ఎస్ అభ్యర్థి కంకణాల ఎల్లవ్వను విజయం వరించింది. టాస్‌లో ఆమె పేరు రావడంతో అధికారులు ఎల్లవ్వను అధికారికంగా విజేతగా ప్రకటించి, ధృవీకరణ పత్రం అందజేశారు. స్వల్ప తేడాతో విజయం చేజారడం ఒకెత్తయితే, ఇలా సమాన ఓట్లు వచ్చి టాస్ ఓడిపోవడం బీజేపీ అభ్యర్థి శ్రీలత వర్గానికి కొంత నిరాశ కలిగించినప్పటికీ ఈ ఘటన మాత్రం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**చిట్యాల మున్సిపాలిటీలో అనూహ్య పరిణామం..**

నల్లగొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సామాజిక మార్పుకు నాంది పలుకుతూ ఓ ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి విజయం సాధించడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చిట్యాల మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా, అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. 9 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అభ్యర్థులు 2 వార్డుల్లో, ఇండిపెండెంట్ అభ్యర్థి ఓ వార్డులో గెలిచారు.

అయితే ఈ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. 1వ వార్డు ఫలితమే. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్ 109 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థి జిట్ట నగేష్‌పై సంచలన విజయం సాధించారు. రాజకీయ నేపథ్యం, పార్టీల అండదండలు లేకపోయినా ప్రజల మద్దతుతో ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి ట్రాన్స్‌జెండర్ సుధాకర్ జయకేతనం ఎగురవేశారు.

# నెదర్లాండ్స్‌పై అమెరికా విజయం

### టి-20 టోర్నీలో ఫస్ట్ విక్టరీ సాధించిన యుఎస్ఎ

**చెన్నై, ఫిబ్రవరి 13:** టీ20 ప్రపంచకప్‌లో అమెరికా తొలి విజయంసాధించింది. ఆరంభ పోరులో భారత జట్టుకు గట్టి పోటీనిచ్చిన అమెరికా రెండో




మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌కు చుక్కలు చూపించింది. సాయితేజ ముక్కమళ్ల(79), శుభం రంజనే(48 నాటౌట్)ల విధ్వంసానికి హర్మీత్ సింగ్(4-21) స్పిన్ మ్యాజిక్ తోడవ్వగా 93 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. షాండ్లీ వాన్ (3-21) సైతం చెలరేగగా 130 పరుగులకే నెదర్లాండ్స్ కుప్పకూలింది. అంతర్జాతీయ క్రికెట్‌లో డచ్ జట్టుపై యూఎస్ఏకు ఇదే మొదటి విజయం కావడం విశేషం. గత ఏడాది స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో సూపర్ 8 చేరిన యూఎస్ఏ పదో సీజన్‌లో బోణీ కొట్టింది. చిదంబరం స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో నెదర్లాండ్స్‌కు చెక్ పెట్టిన అమెరికా పాయింట్ల ఖాతా తెరిచింది. మొదట సాయితేజ ముక్కమళ్ల(79), శుభం రంజనే(48 నాటౌట్) మెరుపులతో కొండంత స్కోర్ కొట్టిన అమెరికా అనంతరం హర్మీత్ సింగ్(4-21) స్పిన్ ఉచ్చులో విలవిలలాడింది. ఏ ఒక్కరూ క్రీజులో నిలువకపోవడంతో 130కే ఆలౌటైంది. భారీ ఛేదనలో నెదర్లాండ్స్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ మైఖేల్ లెవిట్(3)ను మొదటి ఓవర్లోనే నోస్తుష్ బౌల్డ్ చేసి షాకిచ్చాడు. అనంతరం మ్యాక్స్ ఓ డౌడ్(13), బాస్ డీ లీడే(23)లు కాసేపు నిలబడినా వీరిద్దరిని హర్మీత్ సింగ్(421) పెవిలియన్ చేర్చి డచ్ జట్టును కష్టాల్లోకి నెట్టాడు. కాసేపటికే స్కాట్ ఎడ్వర్డ్స్(20)ను సైతం బౌల్డ్ చేసిన హర్మీత్ డచ్‌ను ఓటమి అంచును నిలపాడు. మొహ్సిన్(2 19) సైతం రెండు వికెట్లతో చెలరేగగా నెదర్లాండ్స్ 130కే ఆలౌట్ అయి యూఎస్ఏ చేతిలో మొదటిసారి పరాజయం పాలైంది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా హర్‌మీత్‌సింగ్ ఎంపికయ్యాడు. 21 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీస్తే క్రిక్ ఇన్ఫో మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్‌గా సాయితేజ ముక్కమళ్ల ఎంపికయ్యాడు.

## మూడు రోజుల్లో రైతు భరోసా

### కోత లేకుండా గత ఖరీఫ్ రైతులందరికీ సాయం

### శాటిలైట్ సర్వే నివేదిక అమల్లో మరింత జాప్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతులకు మరో మూడు రోజుల్లో రైతు భరోసా ఆర్థిక సాయం అందనుంది. ప్రధానంగా ఈ యాసంగి సీజనులో కూడా ఎటువంటి కోత లేకుండా రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించనుంది. గత ఖరీఫ్‌లో రైతు భరోసా నిధులు జమ చేసిన రైతుందరికీ ఈసారి కూడా అమలు చేయాలని నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాల ద్వారా వెల్లడైంది. తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాటిలైట్ సర్వేతో లింకు పెట్టకుండానే రైతు భరోసా పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తోంది. మునిసిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియగానే కొత్త రైతుల నమోదుకు అవకాశం కల్పించి ఆ వెంటనే రైతులకు నగదు బదిలీ చేసే అవకాశాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 69,39,548 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.8,744.13 కోట్లు రైతు భరోసా పథకం కింద నగదు బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,45,73,000 ఎకరాలకు రైతు భరోసా చెల్లించారు. కేవలం 9 రోజుల వ్యవధిలో సుమారు రూ.9 వేల కోట్లు రైతులకు పంపిణీ చేశారు. ఆ లెక్క ప్రకారమే ఈ యాసంగిలో కూడా రైతు భరోసా చెల్లించనున్నారు. ఇందుకు గాను ఈనెల 10వ తేదీన ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా ద్వారా బహిరంగ వేలంలో రూ.9 వేల కోట్ల రుణం తీసుకుంది. ఈ మొత్తాన్ని రైతు భరోసాకే కేటాయించినట్లు తెలిసింది.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ హవా

### కార్పొరేషన్‌లలో మిశ్రమ ఫలితాలు

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హస్తం హవా

### కొత్తగూడెం తొలి మేయర్ పీఠం ఎవరిది?

### సిపిఐ-కాంగ్రెస్ పొత్తా..

### లేక బిఆర్ఎస్ మద్దతుతో సిపిఐదేనా గెలుపు!

**ఖమ్మం ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి (ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ పదవి ఎవరి ఖాతాలోకి వెళ్తుందన్న ఉత్కంఠ శిఖరానికి చేరింది. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో 60 డివిజన్లకు గాను సిపిఐ 22 స్థానాలు, కాంగ్రెస్ 22స్థానాలు దక్కించుకున్నాయి. బీఆర్ఎస్ 8 స్థానాలు సాధించగా, స్వతంత్రులు 6, బీజేపీ ఒక్క స్థానం, సిపిఎం ఒక్క స్థానంలో నిలిచింది. మెజారిటీకి అవసరమైన 31 స్థానాలకు ఎవరు చేరుకుంటారన్నది కీలకంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-సిపిఐ పొత్తు ఉండటంతో ఈసారి కూడా అదే కొనసాగుతుందా అన్న చర్చ ఊపందుకుంది. ఒకవైపు సిపిఐకి మేయర్, కాంగ్రెస్‌కు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలన్న రాజకీయ సమీకరణలు వినిపిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ మద్దతు సిపిఐకే ఉంటుందని కేటీఆర్ ప్రకటించడం కొత్త మలుపు తిప్పింది. సిపిఐ-బీఆర్ఎస్ కలిస్తే 30 స్థానాలకు చేరుతాయి, స్వతంత్రుల మద్దతుతో మేజారిటీ సాధించే అవకాశం ఉంది. ఇలా అయితే కొత్తగూడెం తొలి మేయర్ పీఠం సిపిఐ ఖాతాలో పడే పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ స్వతంత్రులను కలుపుకుంటే సైతం 30 స్థానాల వద్దే ఆగిపోవడం రాజకీయంగా కీలకంగా మారింది. మొత్తంగా ఎటు చూసినా కీలక పాత్ర సిపిఐ చేతిలోనే ఉన్నట్టు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కార్పొరేషన్ పరిధిలో 74.53 శాతం పోలింగ్ నమోదవ్వడం ప్రజల భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. ఖమ్మం జిల్లాలో ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేయడం రాజకీయంగా బలమైన సంకేతం. ఈ విజయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీలో తన వ్యూహాలకు పదును పెట్టి తన సత్తా చాతటం గమనార్హం. సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో తమ రాజకీయ పట్టును మరొకసారి చాటుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ, మున్సిపల్ ఫలితాల్లోనూ కాంగ్రెస్ ప్రభావం కొనసాగుతుండటం జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారి తీస్తోంది. మొత్తానికి కొత్తగూడెం మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న రాజకీయ కదలికలు స్థానిక రాజకీయాలను మరింత ఉత్కంఠగా మారుస్తున్నాయి.

**నల్లగొండలో హస్తం జోరు**

**కోమటిరెడ్డి వ్యూహానికి ఘన విజయం**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. 48 డివిజన్లలో కాంగ్రెస్ 28 స్థానాలు దక్కించుకొని ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ నెల 16న జనరల్ మహిళ మేయర్‌గా అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నల్లగొండను మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చేయడంలో మంత్రి కృషి కీలకంగా నిలవడం పార్టీకి కలిసొచ్చింది. ఎన్నికల ముందు విస్తృత ప్రచారం, కూటమి మద్దతుతో కాంగ్రెస్ వ్యూహం ఫలించింది. "సూపర్ స్మార్ట్ సిటీ" హామీ ఓటర్లలో అభివృద్ధిపై ఆశలు పెంచింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో 16 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని స్పష్టం చేసింది. సూర్యాపేట, భువనగిరి జిల్లాల్లోనూ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి కేంద్రీకృత ప్రచారం ఫలితాన్నిచ్చింది. ఒక్క తిరుమలగిరి మున్సిపాలిటీలో మాత్రమే భారత రాష్ట్ర సమితి నిలబెట్టుకోగలగడం ప్రతిపక్షానికి ఎదురుదెబ్బగా మారింది. మొత్తం మీద ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్‌కు ఎదురులేదని మరోసారి నిరూపితమైంది.

**కరీంనగర్ కార్పొరేషన్లో కమలం జైత్రయాత్ర**

**రామగుండంలో హస్తానికి భారీ ఆధిక్యం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ పోరు రాజకీయ సమీకరణాలను తారుమారు చేసింది. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ 60 డివిజన్లలో 38 స్థానాలు సాధించి స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అదే సమయంలో కరీంనగర్ కార్పొరేషన్‌లో బిజెపి 30 డివిజన్లను గెలుచుకొని అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాత్ర కీలకమని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు పరాజయం నాయకత్వ లోపమే కారణమన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని 13 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పలు చోట్ల పైచేయి సాధించినప్పటికీ, రాయికల్, మెట్పల్లి, జగిత్యాల, జమ్మికుంటలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాక క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. ఇండిపెండెంట్‌ల మద్దతుతో కొన్ని చోట్ల చైర్మన్ పదవులపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్లను బీఆర్ఎస్ నిలుపుకోగా, వేములవాడను కాంగ్రెస్ దక్కించుకుంది. పెద్దపల్లి జిల్లాలో ఒక కార్పొరేషన్‌తో పాటు మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలుచుకుంది. జగిత్యాల జిల్లాలో కోరుట్ల, ధర్మపురి మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లాయి. కరీంనగర్ జిల్లాలో చొప్పదండి, హుజురాబాద్‌లలో కాంగ్రెస్ విజయం సాధించింది. మొత్తంగా చూస్తే, కరీంనగర్-జగిత్యాల ప్రాంతాల్లో బలమైన నాయకత్వం లేకపోవడమే కాంగ్రెస్‌కు ప్రధాన లోటుగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఎటిఎం డబ్బు చోరీ నిందితుడి కోసం

## ముమ్మర గాలింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** గోపన్‌పల్లిలో ఎటిఎం డబ్బులతో ఉడాయించిన సిఎంఎస్ వ్యాన్ డ్రైవర్ కోసం గచ్చిబౌలి పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.



తెల్లాపూర్ పరిధిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం

కాగా నిందితుడు గోపన్‌పల్లి నుంచి సిఎంఎస్ వాహనంలో తెల్లాపూర్ వరకు వచ్చి, అక్కడ వ్యాన్‌ను వదిలిపెట్టి అందులో ఉన్న డబ్బుతో పరారయ్యాడు. తెల్లాపూర్ నుంచి ఓ ఆటోలో బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు వచ్చినట్లు దర్యాప్తులో గుర్తించిన పోలీసులు అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనే విషయాలను ఆరా తీస్తున్నారు. యాక్సిస్ బ్యాంకు ఎటిఎంలలో డబ్బు నింపేందుకు శుక్రవారం సంఘం సెక్యూరిటీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న డ్రైవర్ అజిత్‌కుమార్‌తో కలిసి కస్టోడియన్లు రామకృష్ణ, ఎండి మాలిక్, సెక్యూరిటీ గార్డు పెరుమాళ్లు గోపన్‌పల్లికి వచ్చిన విషయం తెలిసిందే. కాగా గోపన్‌పల్లి ఎటిఎంలో కస్టోడియన్లు రామకృష్ణ, మాలిక్‌లు ఎటిఎం లోపలికి వెళ్లగా, సెక్యూరిటీగార్డు వాష్ రూమ్‌కు వెళ్లిన సమయంలో డ్రైవర్ అజిత్‌కుమార్ సిఎంఎస్ వాహనంతో సహా అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం తెల్లాపూర్ వద్ద వాహనాన్ని వదిలిపెట్టి అందులో ఉన్న 57 లక్షల నగదును తీసుకొని పరారయ్యాడు. ఈ విషయమై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. తెల్లాపూర్‌లో వ్యాన్ వదిలిపెట్టిన తరువాత నిందితుడు అజిత్‌కుమార్ ఓ ఆటోలో బిహెచ్ఇఎల్ చౌరస్తాకు వచ్చినట్లు సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. అనంతరం అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనే విషయమై దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు అజిత్‌కుమార్ గత 6నెలల క్రితమే ఉద్యోగంలో చేరగా, నగరంలో గత ఐదేళ్లుగా నివాసం ఉంటున్నట్లు తెలుస్తుంది. తిరుమలగిరిలో ఓ గది అద్దెకు తీసుకొని ఒక్కడే ఉంటుండగా, అజిత్‌కుమార్ సొంతగ్రామం ఎక్కడనే విషయం ఎవ్వరికీ తెలియదని తెలిసింది.




# యువత డ్రగ్స్ జోలికెళ్లొద్దు

**● పోలీసుల సైకిల్ యాత్రలో హోం మంత్రి అనిత**

విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: విజయవాడ సిపి రాజశేఖరబాబు తదవితరుల సైకిల్ యాత్రతో ప్రజలు,యువత డ్రగ్స్ బారిన పడకూడదనే చైతన్యం వచ్చిందని రాష్ట్ర హోం మంత్రి వి.అనిత పేర్కొన్నారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలనే సదుద్దేశ్యంతో సిపి రాజశేఖరబాబు నేతృత్వంలో నిర్వహిస్తున్న డ్రగ్స్ పై దండయాత్ర 18వ రోజు ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అత్యంత వైభవంగా సాగింది. ఈ ర్యాలీ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని గద్ద బొమ్మ సెంటర్ నుండి అత్యంత ఘనంగా ప్రారంభమై గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నందు భారీ సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సిపి రాజశేఖరబాబు తన టీంను సైకిల్ ఎక్కించి పరుగులు పెట్టిస్తుండగా, ఈగల్ టీం ద్వారా రవికృష్ణ డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారని, ఈ ఐదుగురు అధికారులు సెలబ్రిటీ అనే పదాన్ని భుజాలపై ఎత్తుకుని 18 రోజులుగా ఇళ్ళు,వాకిలీ వదిలి ఇప్పటి వరకు 227 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశారన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీసు, సుజనా ఫౌండేషన్ అథ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత జీవితాలు కాపాడేలా పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఐదుగురు మహిళా పోలీసులు సైకిల్ యాత్ర ద్వారా సెలబ్రిటీలుగా మారారని, పోలీసులు సామాజిక భాధ్యతతో అవగాహన కల్పించే కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు.

పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి మాట్లాడుతూ గాంధీ పేరుతో ఉన్న స్కూల్, కళాశాలలో నేడు అవగాహనా సదస్సును పెట్టామని, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను అందరూ తెలుసుకోవాలని, డ్రగ్స్‌కు బానిసలైతే వారొక్కరే కాదు... వారి కుటుంబాలు, తరాలు కూడా నాశనమవుతాయన్నారు. ప్రతి తల్లిద ండ్రులు తమ పిల్లల నడవడికలో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. ఈ దేశం,ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే.. ప్రతి ఒక్కరు భాధ్యతతో వ్యవహారించాలి,గంజాయి,డ్రగ్స్‌పై ఎక్కడ ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందించాలన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని చేసినా ప్రజల్లో మార్పు వస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ డ్రగ్స్‌పై దండయాత్రను జనవరి 27న హోంమంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని, నేటికి 18వ రోజని, వెళ్ళిన ప్రతి చోట ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ యాత్ర ప్రజల ఆకాంక్షల నుంచి, కన్నతల్లి కడుపుకోత నుంచి,పుట్టిన యాత్రని, పిల్లల భవిష్యత్తును నిర్ధేశించే యాత్ర కాబట్టి ఎక్కడ చూసినా మహిళలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారన్నారు. డ్రగ్స్‌పై మహా సంగ్రామం ప్రకటించి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చాలా వరకు నియంత్రించామన్నారు. 10 వేలకు పైగా సిసి కెమేరాలు, డ్రోన్స్, ఇతర సాంకేతిక పథకాల ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామన్నారు. నేరస్థుడు ఎక్కడ ఉన్నా మనకు అలెర్టు కావాలనేది సిఎం చంద్రబాబు ఆకాంక్షని, అది అక్షరాలా అమలు చేస్తూ యన్టీఆర్ జిల్లాలో పోలీసింగ్ జరుగుతోందన్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా 30 లక్షలతో వెయ్యి సిసి కెమేరాలను సుజనా చౌదరి మాకు ప్రోత్సహించారని పేర్కొన్నారు. కేవలం ఇది సైకిల్ యాత్ర మాత్రమే కాదు.. ఆచరణ యోగ్యంగా 29 కార్యక్రమాలు పెట్టామని, బస్సులు, లాడ్జీలు, ట్రాన్స్‌పోర్టు కంపెనీలు, బంకేల చెకింగ్‌లను చేపట్టామన్నారు. కార్డన్స్ సెర్చ్ ఆపరేషన్లు చేశామని, ప్రజల్లో మార్పుకు కృషి చేస్తున్నామన్నారు. 2700 మంది గంజాయి బ్యాచ్‌లను అరెస్ట్ చేశామన్నారు. ఆ తర్వాత వారి నడవడికపైనా దృష్టి పెట్టామని, విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో 109 మందిని కౌన్సిలింగ్ సెంటర్లకు పంపించి మార్పు తెచ్చామన్నారు. ఈ మధ్య కాలంలో ఎనిమిదేళ్ళ కుర్రాడు 1972కు ఇటీవల కాల్ చేసి, నలుగురు అన్నలు గంజాయి తాగుతున్నారని సమాచారం ఇచ్చారని, వెంటనే ఆ నలుగురిని అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నామని,ఇదే స్ఫూర్తితో ప్రజలు కూడా తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చెప్పాలని ఆయన కోరారు. సుజనా చౌదరి ఫౌండేషన్ సహకారంతో నేడు ఈ కార్యక్రమం జరుగుతుందని, మార్చి 1వ తేదీన డ్రగ్స్‌పై దండయాత్ర ముగింపు సభ నిర్వహిస్తామని, ఈ అవగాహన యాత్రలు, సదస్సులకు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో నేను సైతం భాధ్యత కలిగిన పౌరునిగా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం అంటూ అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు షిరీన్ బేగం, కెజివి సరిత, ఏడిసిపిలు, ఏసిపిలు, అధికారులు, సిబ్బంది, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ దుర్మార్గ, అసమర్ధ విధానాలతో

# రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది

**అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**



విజయవాడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్ధ విధానాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అందుకే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారని ఆయన అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధికి అద్దం పట్టిందన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అన్నం పెట్టే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన విషయం గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచాం. తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేశాం. రైతులకు గత ప్రభుత్వం రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించలేదు. వారందరికీ ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎలాంటి సిఫార్సులు లేకుండానే 10 వేల మందికి ఏకకాలంలో పదోన్నతులు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1,069 కి.మీ. రహదారుల నిర్మాణం చేపట్టారని, కొన్ని రహదారులకు గంటల వ్యవధిలోనే అనుమతులు మంజూరు చేశాం. గవర్నర్ ప్రసంగం వేళ వైఎస్సార్సీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి హంగామా చెయ్యడం హనుమంతుని ముందు కుప్పిగంతులు వేయటమేనన్నారు.కౌలు రైతులు ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట పేరుతో రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక వసతులు, రోడ్లు, తాగునీటి వసతి కల్పించడం ద్వారా అక్కడి ప్రజల కళ్లలో వెలుగులు చూశామన్నారు. పవన్ కల్యాణ్ ప్రసంగం అనంతరం సీఎం చంద్రబాబు ఆయన వద్దకు వచ్చి బాగా మాట్లాడారని అభినందించారు.

# సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

**మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత**



విజయవాడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: సైబర్ నేరాల అరికట్టడానికి విస్తృతమైన అవగాహన కార్యాక్రమం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనమండలిలో ఎపిలో సైబర్ నేరాలు గత కొన్ని సంవత్సరాలుగా పెరిగాయన్న ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ అడిగిన ప్రశ్నకు హోం మంత్రి స్పందిస్తూ, "రాష్ట్రంలో సైబర్ నేరాలు అరికట్టడానికి సమగ్ర బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నాం. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. 1930 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసులకు శిక్షణ కూడా ఇస్తున్నాం. మౌలిక సదుపాయాలను పటిష్టపరుస్తున్నాం. సైబర్ మోసాల నివారణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం డిజిటల్ అరెస్టులు, పోలీసుల సమన్వయంతో సిఐడి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. డిజిటల్ అరెస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. 2025 నుండి అక్టోబర్ నెలలో సైబర్ భద్రత అవగాహన నెలగా పాటించడం జరుగుతుంది. 1596 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసాం. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అతి త్వరలోనే ఏర్పాటు చేస్తాం. సైబర్ నేరగాళ్లు ఎక్కడుంటారో తెలియదు, ఏం చేస్తారో తెలియదు. బాగా చదువుకున్న విద్యావంతులే సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. డిజిటల్ అరెస్టులు పేరుతో సైబర్ నేరగాళ్లు భయపెడతారు. డిజిటల్ అరెస్టులు చేయడానికి సైబర్ నేరగాళ్ల ప్రయత్నిస్తే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయండి. పోలీసులు అప్రమత్తమే, మీ వద్దకు వస్తారు. ఒక్కసారి క్లిక్ చేసేటప్పుడు ఆలోచన చేయండి. ఉద్యోగాలు పేరుతో ఎర వేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో కూడా అవగాహణ ఉండాలి. సోషల్ మీడియా వ్యసనం కూడా పిల్లల్లో ఎక్కువవుతుంది. పాఠశాలను మరియు కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశాం. విద్యార్థులకు సైబర్ నేరాలపై కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నాము. సోషల్ మీడియాపై ప్రత్యేకంగా ఒక జీవో కూడా తీసుకురావడం జరిగింది. మంత్రులు బృందంతో ఒక సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సబ్ కమిటీ రెండు సమావేశాలు కూడా జరిగాయి. సోషల్ మీడియా ప్రభావం కంట్రోల్ చేయడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించాం" అని వివరించారు.

## తిరుమల సమాచారం



# తిరుమల కొండంతా భక్తజనం

తిరుమల, ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి: వారాంతం,వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. శుక్రవారం ఉదయానికి భక్తుల క్యూలైన్లువెలుపలకు చేరాయి. ఉదయానికి భక్తులతో ఎటుచూసినా జనసంద్రంగా మారింది. ఉదయం 5గంటలకు వైకుంఠం-1,2లో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లు నిండాయి. సర్వదర్శనానికి భక్తులు 15గంటలు నిరీక్షిస్తున్నారు. తిరుమల క్యూలైన్లలో ఉన్న భక్తులకు వైకుంఠం కంపార్టు మెంట్లలోని భక్తులకు శ్రీవారిసేవకులు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టీ, మజ్జిగ, పాలు, తాగునీరు పంపిణీచేస్తున్నారు. ఆలయంలో త్వరగా క్యూలైన్లు కదిలేలా టిటిడి అడిషనల్ ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్రం వరకు 42వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## తెలుగు ప్రజలపై శ్రీవారి ఆశీస్సులుండాలి

**- తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



తిరుమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి పాలన సాగిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరింతగా పట్టుసాధిస్తుందని అన్నారు. రాష్ట్రప్రజలను ఆశీర్వదించి, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపునడిపే శక్తిని మాకు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు ప్రజలందరికీ శుభాలు కలగాలి

**- ఎన్నికల ముందు టిఎన్ మాజీ సిఎం పళనిస్వామి**



తిరుమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి తెలిపారు. తమిళనాడులో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకోవడం ప్రత్యేకత సంతరించుకుంది. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందుకుంటే అంతా శుభాలు కలుగుతాయని విశ్వాసం వెలిబుచ్చారు. శ్రీవారిని పళనిస్వామి అనుచరులతో కలసి దర్శించుకోనున్నారు. అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వ్యాఘ్ర, గజ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి



తిరుమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలోని ప్రముఖ శైవాలయం శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి సోమస్కంధమూర్తి గజ వాహనంపై, ఉదయం వ్యాఘ్రవాహనంపై భక్తులను అనుగ్రహించారు. భజన మండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్డు, అన్నారావు కూడలి, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఒ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఆద్యంత రహితుడైన శివదేవుడు, ఐశ్వర్య సూచికమైన గజవాహనాన్ని అధిష్టించినపుడు దర్శనం చేసుకోవడం భక్తుల పుణ్యం. ఈ వాహనసేవలో సివిఎస్ఒ మురళికృష్ణ, ఆలయ ప్రత్యేకాధికారి ఫణికుమార్ నాయుడు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కల్యాణవేదికలో పురోహిత సంఘం ప్రత్యేక పూజలు



తిరుమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తప్రతినిధి: నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై సామాన్యభక్తులకు అవసరమైన అన్ని సేవలు పాపవినాశనం మార్గంలోని కల్యాణవేదికలో టిటిడి అందూబాటులో ఉంచింది. పురోహిత సంఘం ఆధ్వర్యంలో భక్తులు ,గృహస్థులకు అవసరమైన వివిధ సాంప్రదాయ పూజ కార్యక్రమాలను నిర్ధేశిత రుసుంతో నిర్వహిస్తున్నారు. పురోహిత సంఘంద్వారా వివాహం, ఉపనయనం, సత్యనారాయణ వ్రతం, నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వాహనపూజ తదితర ధార్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. భక్తుల సౌకర్యార్థం ఈ సేవలను తక్కువ ఖర్చుతో జరిపించుకునే విధంగా టిటిడి అందుబాటులో ఉంచింది. కల్యాణవేదికలో నూతన జంటలు వివాహం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఉపనయనం, సత్యనారాయణ వ్రతానికి 300 రూపాయలు, కేశఖండన, నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వాహనపూజలకు 200 రూపాయలు, దస్త్ర పూజ, ఇతరకార్యక్రమాలకు 200 రూపాయలుగా, చెవిపోగులు కుట్టడం 50 రూపాయలు, కాటేజీ వద్ద అయితే 100 రూపాయలు, మేళం ఒకసెట్టు 100రూపాయలు, రెండు సెట్లు 300 రూపాయలుగా భక్తులు రుసుం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

## 16యేళ్ల లోపు చిన్నారులకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించాలి

**శాసన మండలిలో కొణిదెలనాగబాబు**

విజయవాడ, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: 16 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ చిన్నారులు సైబర్ నేరాలు, ప్రమాదకరమైన ఆన్‌లైన్ ట్రెండ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా కట్టడికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో మంచి, చెడులను విశ్లేషించుకునే విచక్షణ పెద్దలకు ఉంటుందని, కానీ 16 ఏళ్ల లోపు పిల్లలకు ఆ పరిపక్వత ఉండదని నాగబాబు అన్నారు. గతంలో ‘బ్లూ వేల్ చాలెంజ్’ వంటి ప్రమాదకరమైన క్రీడలకు ఆకర్షితులై ఎంతోమంది చిన్నారులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ‘మెమో చాలెంజ్’, ‘స్కల్ బ్రేకర్ చాలెంజ్’, ‘ఫైర్ చాలెంజ్’ వంటి ప్రాణాంతకమైన సాహసాలు పిల్లలను ఆకర్షిస్తున్నాయని, వాటికి ఆకర్షితులై కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లుగా సోషల్ మీడియాను కట్టడి చేసేందుకు కఠినమైన చట్టాలు రూపొందించాలని నాగబాబు ప్రభుత్వానికి సూచించారు. ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి పలు ఐరోపా దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ, పోలీస్, విద్యాశాఖలు సమన్వయంతో పనిచేసి సోషల్ మీడియా అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. హోం, ఐటీ, విద్యా శాఖలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో కేవలం విద్యకు సంబంధించిన సమాచారం మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ ట్యాబ్‌లలో సోషల్ మీడియా యాప్‌లను వాడకుండా పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని, తద్వారా చిన్నారుల భవిష్యత్తును కాపాడవచ్చని ఆయన

# జగ్గయ్యపేట చుట్టూ పరిశ్రమలు ఇఎస్ఐ ఆసుపత్రి లేదు!



**● శాసనసభలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ విచారం**

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు పెరిగిపోయి దాదాపు పది వేలకు మందిపైగా కార్మికులు ఈఎస్ఐ చందా చెల్లిస్తున్నప్పటికీ ఈఎస్ఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రి లేదని ప్రభుత్వం సానుకూల దృష్టితో ఈఎస్ఐ ఆసుప త్రిని మంజూరు చేయాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు. శుక్రవారం జరిగిన శాసనసభ జీరో అవర్‌లో ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గమైన జగ్గయ్యపేటలో ప్రస్తుతం కేవలం ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉన్నదని, పూర్తిస్థాయి వైద్యసేవలను కార్మికులు పొందలేకపోతున్నారని విచారం వ్యక్తంచేశారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. అలాగే గురువారం జరిగిన సభలో రాష్ట్ర సరిహద్దులోని తెలంగాణా బోనకల్లు మండలాన్ని దాటి ఒక్కచుక్క కూడా సాగునీరు రావటంలేదని, కాల్వ సామర్థ్యం 1350 క్యూసెక్కులుగా ఉన్నప్పటికీ 900ల క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆందోళనలోవున్న రైతులకు దాములూరు మేజర్‌నకు 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలానికి కేవలం 30 క్యూసెక్కులకు మించి నీరు రావటంలేదని ఈ పరిస్థితుల్లో బిబిసీకి పూర్తిస్థాయిలో నీటిని విడుదలచేసి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. రైతు సంక్షేమం ప్రధాన లక్ష్యంగా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువచ్చేందుకు నిరంతరం పోరాడటం తప్పదని ఆయన స్పష్టంచేశారు.



కుప్పంలో రోడ్డు విస్తరణ జరగనున్న నేతాజీరోడ్ (ఫైల్‌ఫోటో)

# కుప్పంలో రోడ్డు విస్తరణ భూసేకరణకు రూ.7.41కోట్ల నిధులు

**● ప్రధాన రహదారిలో మొదలు కానున్న మూడో రీచ్ పనులు**

కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణకు మార్గం సుగమం అయింది. సిఎం చంద్రబాబు ఆదేశాలతో పట్టణంలో రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణకు ప్రభుత్వ కార్యదర్శి వినయ్‌చంద్ వాడరేవు శుక్రవారం రూ.7.41 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రోడ్డు విస్తరణ పనులను అతిత్వరలోనే ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటిదాకా రెండు రీచ్‌ల పరిధిలో పనులు జరగ్గా ప్రస్తుతం మూడో రీచ్‌తో పాటు కొత్తపేట ప్రాంతంలో కూడా రోడ్డు విస్తరణ చేపట్టే అవకా శాలు ఉన్నాయి. కుప్పం టౌన్‌బ్యాంక్ సర్కిల్ నుంచి రైల్వేగేటు దాకా మూడో రీచ్ పనులు జరగనున్నాయి.

**అరవై అడుగులకే ఫిక్స్:** కుప్పంలో ప్రధాన రహదారి విస్తరణను గతంలో చేపట్టినరీతిలోనే అరవై అడుగుల మేర చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా భవనాలు కోల్పోయేవారికి పరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల్లో చెల్లించనున్నారు. ఇదివరకే రెవెన్యూ, ఆర్అండ్‌బి శాఖ అధికారులు మార్కింగ్ పనులు చేపట్టడంతో పనులు ఒకసారి మొదలైతే పూర్తి చేసేందుకు తక్కువ సమయమే పడుతుంది. రోడ్డు విస్తరణ పనుల అనంతరం మూడో రీచ్‌లో సైతం డివైడర్, ఎల్ఇడి లైట్లను ఏర్పాటుచేయనున్నారు. దీంతో కుప్పం పట్టణం మరింత సుందరంగా మారనుంది. గత కొంతకాలంగా రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడు జరుగుతాయోనని ఎదురుచూసిన వారికి నిధుల

## నా దేవుడు ఎప్పటికి జగనే ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వ్యాఖ్యలు

విజయవాడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. అయితే లాబీల్లో చిట్‌చాట్ సందర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చగా మారాయి. తన రాజకీయ ప్రస్థానంపై మాట్లాడిన ఆయన, నా దేవుడు ఎప్పటికీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే ఉదయం నిద్రలేవగానే ఆయన ఫోటోకు దండం పెడతాను ఈ మాటను ఇంటూర్వ్యూల్లో కూడా చెప్పాను అని అన్నారు. ఇక 20ఏళ్లు పార్టీ కోసం పనిచేశారు. ఎవరు ఏం చేయలేదు. కానీ పిలిచి పిల్లని ఇచ్చినట్టు పిలిపి పదవి ఇచ్చింది జగనే అన్నారు. జయమంగళ అప్పుల్లో కూరుకుపోయిన నన్ను కోలుకునేలా చేశారు అని పేర్కొన్నారు. తన రాజకీయ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాల్లో నాది శకుని పాత్ర అన్నారు. 2014 ఎన్నికల సందర్భాన్ని ప్రస్తావిస్తూ అప్పుడు నాకు కాకుండా కామినేనికి టికెట్ ఇచ్చారు. నేను పోటీ చేసి ఉంటే అప్పుడే మంత్రి అయ్యేవాడిని అని తెలిపారు. అలాగే జిల్లాలో కొల్లు రవీంద్ర కంటే తాను సీనియర్‌నని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. కాగా, 2023లో తెలుగు దేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన జయమంగళ వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే 2024 నవంబర్‌లో ఎమ్మెల్సీ పదవికి, వైసీపీకీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జనసేన అధినేత పవన్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఇప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



విజయవాడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా వినియోగదారులకు సురక్షి తమైన ఆహార ఉత్పత్తుల లభ్యతను నిర్ధారించడానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) పూర్తిగా కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జాదవ్ తెలిపారు. దేశంలో అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకం, వినియోగాన్ని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఆహార భద్రత, ప్రమాణాల (ఎఫ్ఎస్ఎస్) చట్టం, 2006 అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్న మంత్రి జాదవ్, ఈ సమస్యను పరిష్కరించడానికి ఎఫ్ఎస్ఎస్ఎఐ ‘ఆజ్ సే థోడా కమ్‘ అనే అవగాహన చర్యను చేపట్టినట్లు వెల్లడించారు. దేశం అంతటా ఆహార భద్రత స్పృహ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి సోషల్ మీడియాలో "ఈట్ రైట్ ఇండియా" ఉద్యమం కింద ఎఫ్ఎస్ఎస్ఎఐ "హర్ లేబుల్ కుచ్ కెహ్తా హై" అనే అవగాహన ప్రచారాన్ని కూడా చేపట్టిందన్నారు. ఈ అవగాహన ప్రచారం ఆహార లేబుళ్లపై వారి అవగాహనను పెంచడం ద్వారా సమాచారంతో కూడిన ఆహార ఎంపికలు చేసుకునేలా వినియోగదారులను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఆహార లేబుళ్లలో ఉత్పత్తి పోషక విలువలు, పదార్థాలు వాటితో సంభవించే అలెర్జీ కారకాల గురించి కూడా లేబుళ్లలో కీలకమైన సమాచారం ఉంటుంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆహార భద్రత, ప్రమాణాలలో భాగంగా "పాఠశాలలో పిల్లలకు సురక్షి తమైన ఆహారం, సమతుల్య ఆహారాల నిబంధనలు 2020"ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఆహార మంత్రి జాదవ్ తెలిపారు. అల్ట్రాప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల పోషక మరియు ఆరోగ్య ప్రభావాల గురించి వినియోగదారులకు తెలియచేయటంతోపాటు, నిరంతర తనిఖీలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి.. ఎఫ్ఎస్ఎస్ చట్టం, 2006 కింద నిర్దేశించిన నాణ్యత, భద్రతా ప్రమాణాలు ఉన్నాయా లేదో తనిఖీ చేయడానికి సంబంధిత రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఆహార భద్రతా విభాగాల అధికారులు ఏడాది పొడవునా వివిధ ఆహార ఉత్పత్తులపై క్రమం తప్పకుండా నిఘా, పర్యవేక్షణ, తనిఖీ నమూనాల సేకరణ నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# ప్రేమ ఎంత మధురమో!

ప్రేమ ఉన్న చోట ద్వేషానికి స్థానం ఉండదు. ప్రేమ సమాజాన్ని కలుపుతుంది. మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అందుకే పాశ్చాత్య సంప్రదాయంలో ప్రేమికుల రోజొకటి పుట్టుకొచ్చింది. ప్రేమసాంగత్యంలో ఉన్న మధురిమల కారణంగా భారతీయులు కూడా ఈ రోజును స్వచ్ఛమైన ప్రేమభావనతో జరుపుకుంటుంటారు. వాలెంటైన్స్ డేను ఏటా ఫిబ్రవరి 14న జరుపుకుంటారు. ఇది ప్రేమ, ఆప్యాయత, స్నేహం, అనురాగాన్ని వ్యక్తపరిచే ప్రత్యేక రోజు. వాలెంటైన్స్ డేకు మూలం ప్రాచీన రోమన్ కాలానికి చెందింది. 'సెయింట్ వాలెంటైన్' అనే క్రైస్తవ పూజారి ప్రేమికుల పెళ్లిళ్ల రహస్యంగా నిర్వహించేవారని చెబుతారు.

అప్పటి రాజు క్లాడియస్-II యువకులు పెళ్లి చేసుకుంటే సైన్యంలో బలహీనతలకు దారి తీస్తుందని నమ్మి పెళ్లిళ్లను నిషేధించాడు. అయితే వాలెంటైన్ ఆ ఆజ్ఞను వ్యతిరేకంగా ప్రేమను గౌరవిస్తూ పెళ్లిళ్ల జరిపించాడు. దీనికి శిక్షగా ఆయనను ఫిబ్రవరి 14న మరణదండన విధించారు. ఆయన ఆ ప్రేమను, త్యాగాన్ని గౌరవిస్తూ ఫిబ్రవరి 14ను వాలెంటైన్స్ డేగా జరుపుకుంటారు. ఈ రోజును కేవలం ప్రేమికులే కాదు, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కూడా జరుపుకోవచ్చు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా జరుపుకుంటారు.




జపాన్‌లో మహిళలు పురుషులకు చాక్లెట్లు ఇస్తారు. కొన్ని దేశాల్లో ఈ రోజును స్నేహ దినోత్సవంలా జరుపుకుంటారు. ప్రేమ అనేది ఇద్దరి మధ్య ఉండే భావన మాత్రమే కాదు. ప్రేమ అంటే గౌరవం, విశ్వాసం, సహనం, అంకితభావం. తల్లిదండ్రుల ప్రేమ, స్నేహితుల స్నేహం, గురువుల మార్గదర్శకత్వం.. ఇవన్నీ మన జీవితాన్ని అందంగా మార్చే ప్రేమ రూపాలే. ఈ రోజున గులాబీలు, కార్డులు, చాక్లెట్లు ఇచ్చి ప్రేమను వ్యక్తపరుస్తాం. కానీ అసలైన ప్రేమ అనేది మాటల్లో కాకుండా మన ప్రవర్తనలో, మన హృదయంలో కనిపించాలి. మనో విజ్ఞాన పరంగా చూస్తే ప్రేమ వ్యక్తీకరణ వ్యక్తుల భావోద్వేగ ఆరోగ్యానికి సహకరిస్తుంది.

కృతజ్ఞత, ఆప్యాయత, పరస్పర గౌరవం లాంటి భావాలు సంబంధాలను బలపరుస్తాయి. వాలంటైన్స్ డే సందర్భంలో బహుమతుల కంటే భావోద్వేగ అనుబంధానికి ప్రాధాన్యతనివ్వడం అవసరం. ఒక లేఖ, ఒక జ్ఞాపకం.. మానవ సంబంధాల్లో దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపగల భావనలు. సమాజ శాస్త్రవేత్తలు కూడా వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్న సమాజాలు సామూహికంగా మరింత స్థిరంగా ఉంటాయని సూచిస్తున్నారు.

**వాలెంటైన్స్ వీక్‌ను ఈ విధంగా విభజించి వేడుకలు జరుపుకోవడం కద్దు.** ఫిబ్రవరి 7 నుండి 14 వరకు ప్రత్యేక రోజులు ఉంటాయి. ఫిబ్రవరి 7- రోస్ డే, ఫిబ్రవరి 8- ప్రపోజ్ డే, ఫిబ్రవరి 9- చాక్లెట్ డే, ఫిబ్రవరి 10- టెడ్డీ డే, ఫిబ్రవరి 11- ప్రామిస్ డే, ఫిబ్రవరి 12- హగ్ డే, ఫిబ్రవరి 13- కిస్ డే,ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డే.




ఈ వాలెంటైన్స్ డే రోజున మనం ఒక నిర్ణయం తీసుకుందాం. సర్వమానవాళితో ప్రేమను పంచుకుందాం, పరస్పరం గౌరవించుకుందాం, మన కుటుంబం, స్నేహితులతో సంతోషంగా జీవిద్దాం.

# బరువు తగ్గాలంటే ఈ జ్యూస్‌లు తాగండి!



బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే జ్యూస్‌లను తీసుకోండి. జ్యూస్‌లను తీసుకోవడం ద్వారా ఆకలి ఉండదని.. తద్వారా ఆహారం మితంగా తీసుకునేందుకు వీలుంటుందని.. దీంతో ఒబిసిటీని దూరం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

**లెమన్ జ్యూస్:**

లెమన్ జ్యూస్‌లో చిటికెడు ఉప్పు, తేనె చేర్చి రోజూ ఉదయం పరగడుపున తీసుకున్నట్లైతే... చెడు కొలెస్ట్రాల్‌ను దూరం చేసుకోవచ్చు.

**టొమోటో జ్యూస్:**

ఏడు రోజుల్లో బరువు తగ్గాలనుకుంటే 3 టమోటోలను బాగా ఉడికించి.. మిక్సీలో గ్రైండ్ చేసి బెల్లం చేర్చి మూడు పూటలా తీసుకుంటే బరువు తగ్గుతారు.



**అవకోడా జ్యూస్:**

అవకోడాను గ్రైండ్ చేసి.. తేనె కలుపుకుని తాగితే పొట్టను తగ్గించుకోవచ్చు. ఇందులోని గుడ్ కొలెస్ట్రాల్.. శరీరంలోకి కెలోరీల శాతాన్ని బర్న్ చేస్తుంది.

**గ్రేప్ జ్యూస్:**

గ్రేప్ జ్యూస్‌లోని ప్రోటీన్లు, గుడ్ కొలెస్ట్రాల్ ఉండటంతో ఈ జ్యూస్ ద్వారా బరువు తగ్గుతారు.

**జామ జ్యూస్:**

జామకాయలో విటమిన్ సి అధికంగా ఉండటం ద్వారా వారానికి రెండు సార్లు జామపండుతో చేసిన జ్యూస్ తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



**ఆరెంజ్ జ్యూస్:**

ఆరెంజ్ జ్యూస్ తీసుకుంటే తప్పకుండా బరువు తగ్గుతారు. గోరువెచ్చని నీటిలో ఆరెంజ్ జ్యూస్‌లో తేనె కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

**అనాసపండు జ్యూస్:**

అనాస జ్యూస్‌తో ఆకలి తగ్గిపోతుందని.. అందుచేత సులభంగా బరువు తగ్గవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# చిన్నచూపు తగదు

జీవితంలో మనం మనుషులతో బాటుగా జంతుజాలాదులతోనూ కలిసి జీవిస్తున్నాం. ఎన్నో ప్రాణులు ఎంతో ప్రత్యేకంగా వాటి బతుకును సాగిస్తున్నాయి. వాటిల్లో మనం చీమను గమనిస్తే అది మనకు ఎన్నో వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్పుతుంది. చీమలు చాలా చిన్న జీవులు. చీమల నుండి మనం టీమ్ వర్క్‌తో బాటుగా, ఒంటరిగా ఎలా జీవించాలో నేర్పుతాయి. ఒక నాయకుడిగా ఎలా ప్రవర్తించాలో చెబుతాయి. చీమలు తమ లక్ష్యంగా ఆహారాన్ని సంపాదించడం అనుకుంటే, అవి అన్నీ కలిసి తమ ప్రయాణాన్ని కొనసాగిస్తాయి. వాటి లక్ష్యం ఆహారాన్ని సేకరించడం. ఇక్కడ ఏ చీమా కూడా ఆ ఆహారం తన కోసం అనుకోదు. అందరికోసం అనుకుంటుంది.



అవి అన్నీకలిసి తమ బృందం కోసం సేకరిస్తాయి.ఈ ప్రయాణంలో ఒక్క చీమ కూడా సమయాన్ని ఏమాత్రం వృథా చేయవు. ఒకదాని వెనుక ఒకటి ఆగకుండా ప్రయాణిస్తూనే వుంటాయి. చలికాలంలో అవి చీమలపుట్ట నుండి వెలుపలికి రాలేవు. ఆహారం కోసం అన్వేషణ సాగించలేవు. కాబట్టి వేసవి కాలంలోనే చలికాలానికి కావాల్సిన ఆహారాన్ని సేకరించి పెట్టుకుంటాయి. అన్నీ కలిసి ఆ మొత్తం ఆహారాన్ని ఒకచోట దాచుకుంటాయి. తినేటప్పుడు కూడా బృందంగానే తింటాయి. ఐకమత్యమే మహాబలం అన్నది చీమ చెప్పకనే చెబుతుంది. నాయకుడు చెప్పిన మాటకు కట్టుబడి వుంటాయి. అతడు విధించిన నియమ నిబంధనలతోనే ముందుకు సాగుతాయి. అన్నీ ఒకేలాగా తమ నాయకుడి మాటను వింటాయి. ఐకమత్యంగా అవి ఆహారం సేకరిస్తాయి. ఇంటి నిర్మాణం కూడా అలాగే కలిసి మెలిసి చేస్తాయి. తమ ప్రాంతాన్ని ఎంతో పరిశుభ్రంగా వుంచుకుంటాయి.

చీమలకు సోమరితం తెలియదు. శరీరాన్ని దాచుకోకుండా శక్తివంచన లేకుండా పని చేస్తాయి.తమకన్నా ఎక్కువ బరువున్న వస్తువులను మోస్తూ, తమ బాధ్యతలను నిర్వర్తిస్తాయి. చీమల క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుంది. అవి అడ్డదిడ్డంగా నడవవు. ఒక పద్ధతిలోనే ఒకదాని వెనుక ఒకటి క్యూ లైన్‌లో వెళ్తాయి. చీమలు గోడ వారగా వాటి ప్రయాణాన్ని సాగిస్తాయి. ఇతరులకు ఆటంకం కలిగించవు. వాతావరణాన్ని బట్టి వాటి అలవాట్లను మార్చుకుంటాయి. వాటి జీవనశైలిని కూడా మార్చుకుంటాయి. ఈ ప్రకృతిలో ఎంతో క్రమశిక్షణగా, బుద్ధిగా జీవించేవి చీమలని తెలుస్తుంది.


# కంటికి క్యారెట్..

మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు తినడంపై శ్రద్ధ వహించాలి. ఏం తింటున్నాం అనే దానిపై ధ్యాస పెట్టాలి. మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి తగినంత పోషకాలు ఉన్న మంచి ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. క్యారెట్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. మన భారతీయ వంటకాల్లో, చైనీస్ వంటలలో, సలాడ్ లేదా హల్వా తయారీలో ఎక్కువగా ఉపయోగించే కూరగాయ క్యారెట్ మనకు ఏడాది పాటు అందుబాటులో ఉంటుంది.



ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్‌ను నివారించడంలోనూ, కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో క్యారెట్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. క్యారెట్ పొటాషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. క్యారెట్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6 పుష్కలంగా ఉన్నాయి. అలాగే క్యారెట్‌లో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యారెట్‌లోని విటమిన్ సి చిగుళ్ళు, దంతాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

# షార్ట్ స్లీపర్స్.. సూపర్ స్లీపర్స్..



రోజులో ఎనిమిది నుంచి తొమ్మిది గంటల నిద్ర లేకపోతే అల్జీమర్స్ వంటి వ్యాధులు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. మరోవైపు కొందరు నాలుగు గంటలు మాత్రమే నిద్ర పోయినా ఏ అనారోగ్యాలు లేకుండా వాళ్లు ఎలా హుషారుగా ఉంటున్నారో తెలుసుకునేందుకు చైనీస్ అకాడమీ ఆఫ్ సెన్సస్‌కి చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ఎస్ఐకె3, ఎన్783వై అనే అరుదైన జన్యువులే ఇందుకు కారణమని పరిశోధకులు తేల్చారు. ఈ రకమైన జన్యువులున్న వారిని షార్ట్ స్లీపర్స్, సూపర్ స్లీపర్స్ అని అంటున్నారు. అంత తక్కువ నిద్రలో కూడా కణాలు మరమ్మతు పనులూ, శరీరంలో వ్యర్థాలని తొలగించడం వంటి పనులూ జరిగి పోతుంటాయట. ఈ జన్యువులని నిద్రలేమితో బాధపడే వారికి, అల్జీమర్స్ వంటి సమస్యలతో ఇబ్బందిపడేవారికి అందిస్తే వాటి నుంచి ఉపశమనంఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# ఆరోగ్య భాగ్యం

## సెలెరీ ఆకుకూర



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

సెలెరీ మధ్యధరా ప్రాంతానికి చెందింది. ఇది యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని చిత్తడి నేలలు, దక్షిణ ఆసియాలోని పర్వత ప్రాంతాల్లో అటవీ ప్రాంతాల్లో కన్పిస్తుంది. ఇది పురాతన కాలం నుండి సాగులో ఉందనడానికి అనేక నిదర్శనాలున్నాయి. 400 బిసిలో గ్రీక్ పురావస్తు శాఖ వాళ్లు దీన్ని గుర్తించిన సుగంధ ద్రవ్యాల్లో ఇది ఒకటి. తర్వాత 1623లో మొదట ఫ్రాన్స్‌లో నమోదు చేయబడింది. దీనికి 1664లో జాన్ ఎవెలిన్ సెల్లరీ అని పేరు పెట్టడమైంది. ఇది మొదట ఆంగ్లపదం సెలెరీ ఫ్రెంచ్ సెలెరీ నుండి వచ్చింది. ఇది చివరి లాటిన్ సెలినాన్ నుండి వచ్చింది.

1753లో కార్ల్ లిన్నెయస్ సెలెరీని ఆపియం గ్రేవోలెన్స్ డల్స్ గ్రూప్‌లో చేర్చడమైంది. 1806లో నాలుగు సాగు రకాల్ని గుర్తిస్తే 18వ శతాబ్దం నుండి యూరోప్, ఉత్తర అమెరికాలో విలువైన ఆకుకూరగానే కాకుండా కూరగాయగా మారింది. ఇది కరకరలాడే నీటితో నిండిన ఆకుకూర. ఇది తెలుపు, ఆకుపచ్చ, గులాబీ, పసుపు రంగులో లభ్యమవుతుంది. దీన్ని చైనీస్ సెలెరీ నాన్ లింగ్ సెలెరీ, లీఫీ సెలెరీ, కట్టింగ్ సెలెరీ, స్మాలేజ్, కింట్ సాయి, టాంగ్ అని అంటారు.

సంస్కృతంలో దీన్ని శాలరీ అజ్మోద్, రంధుని ఆకుకూరలు అంటే అజ్మోద, బంధురి, బానుర్, కార్నేలీ, అయమోదకం, బోడియాజోడ్, అజ్మోద్ కర్నేలి అని వివిధ ప్రాంతాల్లో పిలుస్తారు. దీన్నే సెలెరియాక్ , నాబ్ సెలెరీ అని అంటారు. అంతేకాకుండా జర్మనీలో సెల్లెరీ, స్పానిష్‌లో అపియో, అరబిక్‌లో కరాఫ్స్, ఇటలీలో సెడానో, పోర్చుగీస్‌లో ఐపో, చైనాలో చిన్ అని వ్యవహరిస్తారు.

దీని శాస్త్రీయనామం ఆపియం గ్రేవోలెన్స్ సెకాలినం. ఇది అపియేసి కుటుంబానికి చెందింది. ఇది సమశీతోష్ణ దేశాలైన ఐరోపా, పశ్చిమా ఆసియా, చిత్తడి ప్రదేశాల్లో ఎక్కువుగా కన్పిస్తుంది.

# వెండి తెరకు
## తెలుగు భామల జోరు



టాలీవుడ్‌కు తెలుగు హీరోయిన్స్ జోరు పెరుగుతోంది. కొత్తగా ఇండస్ట్రీకి వస్తున్న దర్శకులు, కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఓ మాదిరి బడ్జెట్ సినిమాల ద్వారా పరిచయమవుతున్న ఈ కథానాయికలు, ఆ తరువాత తమ టాలెంట్‌తో నిలదొక్కుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల నుంచి పరిచయమవుతున్న హీరోయిన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. వరంగల్ నుంచి తెలుగు తెరకి పరిచయమైన ఆనంది, తమిళంలో స్టార్ డమ్‌ను సంపాదించుకుంది. ఇప్పటికీ తెలుగులో సినిమాలు చేస్తోంది. ఈషా రెబ్బా కూడా తనదైన స్టైల్లో సినిమాలు .. సిరీస్‌లు చేస్తూ వెళుతోంది. ఇక వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మానస వారణాసి పేరు ఎక్కువగా వినిపిస్తోంది. అందాల పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు కపుల్ ఫ్రెండ్లీ సినిమాతో అలరించనుంది. మానస వారణాసి ఇంతకు ముందు ఒక సినిమా చేసినప్పటికీ, కొన్ని కారణాల వలన అది ఆడియన్స్‌కి రీచ్ కాలేదు. కపుల్ ఫ్రెండ్లీ మాత్రం రిలీజ్‌కి ముందే మంచి బజ్ తెచ్చుకుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14వ తేదీన ఈ సినిమాను రిలీజ్ చేస్తూ ఉండటంతో, యూత్ అంతా ఈ సినిమాపైనే ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు, పొయెటిక్‌గా అనిపించేలా రొమాన్స్ ఉంటుందని చెప్పడం యూత్‌ను ఎక్కువగా ఆకర్షిస్తోంది. తాజాగా తన సినిమా ప్రమోషన్లలో చీరకట్టులో చాలా సింపుల్‌గా కనిపించింది మానస వారణాసి. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో, సంతోష్ శోభన్ జోడీగా మానస వారణాసి విడుదలకు ఒక రోజు ముందే, అంటే శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రధాన నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో, విశాఖలోని మెలోడీ, విజయవాడలోని శైలజ థియేటర్లలో, ప్రీమియర్లు ప్రారంభమయ్యాయి.

# తెర

# మా నమ్మకం నిజమైంది

## సక్సెస్ మీట్‌లో ఫంకీ నిర్మాత నాగవంశీ

విశ్వక్ సేన్, కయాదు లోహార్ జంటగా నటించిన ఫంకీ సినిమాకు ప్రేక్షకుల నుండి చక్కని ఆదరణ లభిస్తోందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమాను అనుదీప్ కె.వి. డైరెక్ట్ చేశారు. విశ్వక్ సేన్, కయాదు లోహార్ జంటగా నటించిన ఫంకీ సినిమా శుక్రవారం విడుదలైంది. అనుదీప్ కె.వి. దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమా తీశారు. శుక్రవారం మధ్యాహ్నం సంస్థ కార్యాలయంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఈ సినిమా రెండు గంటల పాటు హాయిగా నవ్వుకునేలా ఉంటుందని ముందు నుంచీ చెబుతూ వచ్చాం. మా నమ్మకం నిజమై ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇది కేవలం ప్రేక్షకులను నవ్వించాలనే ఉద్దేశంతో చేసిన సినిమా. ఆ విషయంలో మేము విజయం సాధించాం. డిస్ట్రిబ్యూటర్లు కూడా ఫోన్ చేసి సినిమా బాగుంది అన్నారు. కామెడీ బాగుంది, అలాగే సెకండ్ హాఫ్‌లో మదర్ ఎమోషన్ పండిందని చెబుతున్నారు. ప్రేక్షకులంతా థియేటర్లకు వెళ్ళి, సినిమా చూడండి. మీ టికెట్ డబ్బులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది. నవ్వుకోడానికి థియేటర్‌కి రండి.. అసలు నిరాశ చెందరు అని హామీ ఇచ్చారు. దర్శకుడు అను దీప్ కె.వి. మాట్లాడుతూ, కుటుంబంతో కలిసి చూసి ఎంజాయ్ చేసేలా ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ తీయాలనే ఉద్దేశంతో ఫంకీ సినిమా చేశాం. సినిమాలో కామెడీతో పాటు ప్రేమకథ, భావోద్వేగాలు కూడా బాగా పండాయి. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల సంతోషంగా ఉంది అని అన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు నాగవంశీ తనదైన రీతిలో సమాధానం చెప్పారు. ఈ సినిమా రివ్యూవర్స్‌కు నచ్చదని తనకు తెలుసని అన్నారు. తాము సాగర సంగమం తీసామని చెప్పడం లేదని, ఓ చిన్న సిల్లీ కామెడీ ఫిల్మ్ తీశామని తెలిపారు. సినిమాకు కావాల్సిన గ్రామర్ ఇందులో లేదని తమకు తెలుసని, అనుదీప్‌తో సినిమా అంటే అలానే ఉంటుందని, సినిమా మీద సినిమా తీస్తే కొంత రిస్క్ అని తెలిసీ తీశామని అన్నారు. సినిమాలో ఫ్లో లేదని, అంతా బిట్స్ బిట్స్‌గా ఉం దని కొందరు చేస్తున్న విమర్శల గురించి ఆయన మాట్లా డుతూ, ఇలాంటి సినిమాలు ఇలానే ఉంటాయని సమర్థిం చుకున్నారు. ఈ సినిమాలోని వినోదాన్ని ఆడియెన్స్ ఎంజా య్ చేస్తున్నారని తెలిపారు.



## వారణాసి కథ పౌరాణికమే



మహేశ్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న వారణాసి సినిమా ఏ స్థాయిలో ఉంటుందన్నది ప్రేక్షకుల ఊహకే వదిలేశారు దర్శకుడు రాజమౌళి. తన సినిమాల కథలను ముందుగానే చెప్పే ఈ డైరెక్టర్.. ఈసారి భిన్నంగా టైటిల్ గ్లింప్స్ ఆసక్తి రేకెత్తించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా జానరు ఒక్కొక్కరు ఒక్కోలా ఊహించుకున్నారు. ఆటోమేటిక్ వీల్‌చైర్‌లో విలన్ పాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్‌ను బట్టి ఇది సైన్స్ ఫిక్షన్ మూవీ అంటూ ప్రచారం జరిగింది. మరి, ఇది సైఫై (సైన్స్ ఫిక్షన్) మూవీనా? కాదా? అన్న ప్రశ్నకు స్వయంగా రాజమౌళినే సమాధానమిచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. వారణాసి సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా.. ఇది ఆ జానర్ మూవీ కాదని, ఫాంటసీ మైథలాజికల్ ఫిల్మ్ అని స్పష్టం చేశారు.

## త్రీ ఇడియట్స్ సీక్వెల్ ప్లాన్



బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ ఇటీవల బిగ్ ఫెయిల్యూర్స్‌తో ఇబ్బందుల్లో ఉన్నారు. విజయాల బాట పట్టేందుకు ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తన కెరీర్‌కు మైలురాయిగా నిలిచిన సూపర్ హిట్ మూవీ 3 ఇడియట్స్‌కు సీక్వెల్‌ను ప్లాన్ చేస్తున్నట్లు రాజ్‌కుమార్ హిరానీ ధృవీకరించారు. మున్నాభాయ్, పీకే, త్రీ ఇడియట్స్ వంటి కల్ట్ క్లాసిక్ చిత్రాలను రూపొందించిన హిరానీకి దేశవ్యాప్తంగా విశేషమైన అభిమాన గణం ఉంది.

## కొత్త ప్రయోగానికి రెడీ



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఘాటి ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో ఈసారి అడ్వెంచర్ జానర్‌లో ట్రెక్కింగ్ నేపథ్యంలో కథ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రంలో ఏకంగా ఏడుగురు హీరోయిన్‌లు ప్రధాన పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. ప్రకృతి మధ్య సాగే సర్వైవల్ డ్రామాగా, ఎమోషన్స్ మేళవించి తెరకెక్కించాలనే ప్లాన్‌లో ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయట. టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే దర్శకుల్లో క్రిష్ జాగర్లమూడి పేరు ముందు వరుసలో ఉంటుంది. సామాజిక సందేశాలతో కూడిన కథలను విభిన్న కోణంలో చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్‌ను సృష్టించుకున్నారాయన. గమ్యం, వేదం, కంచె వంటి చిత్రాలతో భావోద్వేగాలను లోతుగా ఆవిష్కరించిన క్రిష్ చారిత్రక నేపథ్యంలోని˘గౌతమిపుత్ర శాతకర్ణితో విజువల్ గ్రాండియర్‌ను కూడా చూపించారు. కథలో బలం, పాత్రల్లో నిజాయితీ, భావాల్లో సహజత్వం ఇవన్నీ క్రిష్ సినిమాల్లోని ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు. అందుకే ఆయన నుంచి కొత్త సినిమా వస్తుందంటే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంటుంది. అయితే గతేడాది విడుదలైన˘ఘాటి చిత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో క్రిష్ తదుపరి ప్రాజెక్ట్‌పై మరింత జాగ్రత్తగా దృష్టి పెట్టినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.


## పిచ్చి పిల్ల కోసం దిల్‌లో విల్లా కట్టేస్తాం..



శుభం సినిమాతో విజయాన్ని అందుకు హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న తాజా సినిమా దీవాన. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. శుభం సినిమాతో విజయాన్ని అందుకు హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న తాజా సినిమా దీవాన. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా స్టోరీ పోస్టర్, వీడియో రిలీజ్ చేశారు. డీప్ లవ్ లో ఉన్న హీరో తన ప్రేమ గురించి, ప్రేయసి గురించి చెబుతూ ఈ వీడియో సాగుతుంది. లవ్ అనేది కావాలని ఎవడు చేయడు, అది ఐపోతది అంతే, ఒక పిచ్చి పిల్ల కోసం దిల్ లో విల్లా కట్టేస్తాం, ఆ ఒక్క పిల్ల వల్ల జీవితం ఉల్టా పల్టా ఐపోతున్నా గాల్లో తేలుతుంటం, ప్రాణం పెట్టేస్తాం, జాన్ ఇచ్చేస్తం, ఆ వైబే వేరుంటది లే, లవ్ లైట్ గా ఉన్నంత వరకే బ్రో ఎవడైనా లవర్ బాయ్, అదే లవ్ దిల్ మొత్తం నిండిపోతే అప్పుడు తయారైతడు ఒక దివానా, ప్యార్ ఒక కిర్రాక్ నషారా బై, సస్తున్నా మస్తు ఉంటది.. అంటూ హీరో తన లవ్ ఫీల్‌ను చెప్పడం ఆకట్టుకుంది. హర్షిత్ రెడ్డి ఈ వీడియోలో కొత్తగా కనిపిస్తున్నారు. ఆయన నటన ఇంప్రెస్సివ్‌గా ఉంది.

## తండ్రి పేరు కలిసొచ్చేలా
### వారసుడికి నామకరణం

రామ్ చరణ్, ఉపాసన దంపతులకు కవలలు జన్మించడంతో మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.. తాజాగా ఆ కవల పిల్లలకు నామకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కుమారుడికి శివరామ్, కుమార్తెకు అన్వీరా దేవి అని పేరు పెట్టినట్టు చరణ్ చెప్పారు. వారికి ఈ పేర్లు పెట్టడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. పిల్లల పేర్లు వినగానే ఆధ్యాత్మిక భావం కలిగేలా ఉండాలని అనుకున్నాం. మా అబ్బాయి పేరు శివ రామ్. శివుడు, రాముడు పేర్లు కలిసి వచ్చేలా పెట్టాం. అలాగే, మా నాన్న పేరు శివశంకర వరప్రసాద్ పేరు కలిసివచ్చేలా పేరు పెట్టారు. ఇక కుమార్తె పేరు అన్వీరా దేవి. అన్... అంటే అపరిమితమైన, వీర అంటే ధైర్యం. దేవి అంటే దైవిక శక్తి. అపరితమైన ధైర్యాన్ని, దైవిక శక్తిని సూచించేలా ఈ పేరు పెట్టాం అని చెర్రీ వివరించారు.



కాగా, ఈ పేర్లపై చిరంజీవి దంపతులు సైతం ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సిద్దుతో హాసిత్ గోలీ హిలేరియస్ ఎంటర్టైనర్

రాజ రాజ చోరతో బాక్సాఫీస్ విజయాన్ని అందుకుని, స్వాగ్‌తో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకున్న దర్శకుడు హాసిత్ గోలీ. ప్రస్తుతం ఆయన మరో కొత్త చిత్రానికి తెరకెక్కించే సన్నాహాల్లో ఉన్నారు. ఈ చిత్రంలో సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తారని తెలిసింది.

# ఆస్ట్రేలియాకు షాక్‌లగా!

**టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే సంచలనం * ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ముజర్బానీ**





**జింబాబ్వే ఉంచిన లక్ష్యం 170 రన్స్**
**ఆస్ట్రేలియా ఈ స్కోరును ఊదేస్తుందని అందరి అంచనా**
**పెవిలియన్‌కు క్యూకట్టిన హేమాహేమీలు**
**తీరా చూస్తే కంగారూలు 146 ఆలౌట్**

**కొలంబో:** టీట్వంటీ ప్రపంచకప్ లో ఎట్టకేలకు సంచలనం నమోదైంది. హాట్ ఫేవరేట్ ఆస్ట్రేలియాకు అనామక జింబాబ్వే షాకిచ్చింది. 23 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ లో మెరు పులు మెరిపించిన జింబాబ్వే... బంతితోనూ చెలరేగింది.

**అదిరిన శుభారంభం**

కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో మొదట జింబాబ్వేకు దిగిన ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్, తదివనాషే చక్కని శుభారంభాన్ని అందించారు. ఆస్ట్రేలియా బౌలర్లపై విరుచుకుపడుతూ ఓవర్‌కు పది పరుగుల చొప్పున సాధిస్తూ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. 21 బంతుల్లో 35 రన్స్ చేసిన తదివనాషే ను స్టోయినీస్ అవుట్ చేశాడు. క్రీజ్ లోకి వచ్చిన ర్యాన్ బర్ల్‌తో కలిసి బెన్నెట్ స్కోరును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో 43 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. జింబాబ్వే స్కోరును వంద పరుగులు దాటించాడు. ర్యాన్ బర్లేతో కలిసి రెండో వికెట్ కు 70 పరుగులు, మూడో వికెట్ కు కెప్టెన్ సికిందర్ రజా కలిసి అజేయంగా మూడో వికెట్‌కు 38 పరుగులు అందించాడు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. బెన్నెట్ 56 బంతుల్లో 64 పరుగులతో, సికిందర్ రజా 25 పరుగులతో అజేయంగా నిలిచారు.

**ఆరంభం నుంచే తడబాటు**

170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరంభంనుంచే తడబడింది. 24పరుగులకే ఓపెనరిద్దరినీ కోల్పోయింది. మొదట కామెరూన్ గ్రీన్ ను డకౌట్ చేసి ఇవాన్స్... కాసేపటికే ట్రావిస్ హెడ్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి జింబాబ్వేకు బ్రేక్ అందించాడు. మరో అయిదు పరుగులకు మరో రెండు వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ డకౌట్ కాగా, 31 పరుగులు చేసి మాక్స్‌వెల్ అవుటయ్యాడు. ఈ రెండు వికెట్లు కూడా ముజర్బానీ ఖాతాలో చేరాయి.

**పోరాడిన మాట్ రెన్‌షా**

ఒకవైపు సహచరులు పెవిలియన్‌కు చేరుతున్నా మరో ఎండ్‌లో మాట్ రెన్‌షా ఒంటరిపోరాటం చేశాడు. జింబాబ్వే బౌలర్లను ధాటిగా ఎదుర్కొంటూ 44 బంతుల్లో 5 బౌండరీలు, ఓ సిక్స్‌తో 65 పరుగులు సాధించాడు. బ్రాడ్ ఇవాన్స్, ముజర్బానీ బౌలింగ్ ధాటికి మార్కస్ స్టోయినీస్, బెన్, నాథన్ ఇలియాస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరారు. దీంతో ఆస్ట్రేలియా మరో మూడు బంతులు మిగిలిఉండగానే 146 పరుగులకు ఆలౌటైంది. జింబాబ్వే బౌలర్లలో ముజరబ్బానీ 4 వికెట్లు,బ్రాడ్ ఇవాన్స్ మూడు వికెట్లు పడగొట్టి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ముజర్బానీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**సంక్షిప్త స్కోర్లు: జింబాబ్వే–169/2**(20 ఓవర్లలో) (బెన్నెట్ 64 నాటౌట్, తదివనాషే 35, ర్యాన్ 35, సికందర్‌రజా 25 నాటౌట్); **ఆస్ట్రేలియా–146 ఆలౌట్**(19.3 ఓవర్లలో) (మాట్ రెన్‌షా 65, మాక్స్‌వెల్ 31, ముజర్బానీ 4/17, బ్రాడ్ ఇవాన్స్ 3/23)

# అర్జెంటీనా చేతిలో భారత్ చిత్తు

**పురుషుల ప్రో లీగ్ హాకీ**

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26, రూర్కెలా లెగ్‌లో అర్జెంటీనా చేతిలో భారత్ 0-8 తేడాతో ఓడిపోయింది. టోమస్ డొమెనె (15వ నిముషం, 20, 26, 60), టోమస్ రూయిజ్ (14), లూసియో మెండెజ్ (22), ఇగ్నాసియో ఇబారా (25), నికోలస్ డెల్లా టోర్రే (30) గోల్స్ చేశారు. భారత్ మొదటి క్వార్టర్ చివరిలో పెనాల్టీ స్ట్రోక్ లభించడంతో ఆతిథ్య జట్టుకు తొలి గోల్ చేసే అవకాశం లభించి గోల్ చేసింది. రూయిజ్ తొలి క్వార్టర్‌లో డొమెనే సూరజ్ కర్కేరాను అధిగమించి జట్టుకు 2-0 తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. భారత్ రెండవ క్వార్టర్‌ను అర్జెంటీనాపై ఒత్తిడి పెంచుతూ ప్రారంభించింది. శిలానంద్ లక్రా మరియు హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు పెనాల్టీ కార్నర్‌లను సాధించడంలో రాణించినా కానీ ఆతిథ్య జట్టు తమ మొదటి గోల్‌ను పూర్తిగా సాధించలేకపోయింది. అర్జెంటీనాపై ఒత్తిడిని తెచ్చినా దాన్ని అధిగమించి లూసియో మెండెజ్ ద్వారా నాల్గవ గోల్‌ను జోడిం ఆధి క్యాన్ని పెంచుకుంది. ఇబ్రారా ఐదవ గోల్, ఆ తర్వాత డొమెనే హ్యాట్రిక్‌తో మరో గోల్, డెల్లా టోర్రే కూడా స్కోర్‌షీట్‌లో నిలవడంతో అర్జెంటీనా 7-0 ఆధిక్యంతో మొదటి అర్ధభాగాన్ని ముగించింది. రెండవ అర్ధభాగంలో భారత్ శిలానంద్ లక్రా, ఆదిత్య లాలేజ్ గోల్స్‌కు దగ్గరగా వచ్చినా థామస్ శాంటియాగో గోల్ చేయడంతో అర్జెంటీనా అగ్రస్థానంలో నిలిచింది. చివరి క్వార్టర్‌లో భారత్‌కు మూడో పెనాల్టీ కార్నర్ లభించినా విఫలమయ్యారు.



**ఆర్యాన్ష్, సోహైబ్ హాఫ్ సెంచరీలు**

# కెనడాపై యుఎఇ విజయం





**న్యూఢిల్లీ:** టీ ట్వంటీ ప్రపంచకప్‌లో యూఏఈ తొలి విజయం నమోదుచేసింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కెనడాపై అయిదు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 7 వికెట్లకు 150పరుగులు చేసింది. హర్ష్ థాకర్ 50పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నవ్‌నీత్ 34 పరుగులతో రాణించాడు. జునైద్ సిద్ధిఖీ 5వికెట్లు తీసి కెనడాను కట్టడిచేశాడు.

అనంతరం 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ 19.4 ఓవర్లలోనే అయిదు వికెట్లు కోల్పయి అందుకుంది. 66 పరుగులకే నాలుగు టాప్ ఆర్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ యూఏఈని ఆర్యాన్ష్ శర్మ, సోహైబ్ ఖాన్ ఆదుకున్నారు. అర్ధసెంచరీలతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆర్యాన్ష్ 53 బంతుల్లో 6 బౌండరీలు, మూడు సిక్స్‌లతో అజేయంగా 74 పరుగులు సాధించాడు. 5 వికెట్లు తీసిన జునైద్ సిద్ధిఖీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**ఆట**

# కోలుకున్న అభిషేక్ శర్మ, పాక్‌తో మ్యాచ్‌కు రెడీ



**న్యూఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం తలపడనున్న టీమిండియాకు గుడ్ న్యూస్ అందింది. కడుపు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ కోలుకున్నాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడే అవకాశాలున్నట్లు టీమిండియా ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. ప్రసుత్తం అభిషేక్ ఆరోగ్యం బాగానే ఉందని, ప్రాక్టీసులో కూడా చేశాడని వెల్లడించాడు. టోర్నీ ఆఫ్ ది మ్యాచ్‌కు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు.

**మహిళల ఆసియా కప్**

## భారత్‌పై 7 వికెట్లతో యుఎఇ విజయం



**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) చేతిలో రాధయాదవ్ సారథ్యంలోని భారత జట్టు ఖంగుతింది. దాంతో ఈ టోర్నీని ఘోర పరాజయంతో ప్రారంభించింది. యూఏఈతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇషా ఓజా(72 నాటౌట్, 2/30) ఆల్‌రౌండ్ షోతో భారత్ పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 130 పరుగులు చేసింది. అనుష్క శర్మ(45 బంతుల్లో 7 ఫోర్లతో 47), తనూజ కన్వార్(25 బంతుల్లో 5 ఫోర్లతో 34) మినహా, మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధా యాదవ్(7) తీవ్రంగా నిరాశపర్చింది. యూఏఈ బౌలర్లలో సమైరా ధరింధర్కా(3/40) మూడు వికెట్లు తీయగా, వైష్ణవే మహేష్(2/13), ఇషా ఓజా(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. కొట్టే సురక్ష, అతిగే సిల్వా చెరో వికెట్ తీసారు. అనంతరం యూఏఈ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ ఇషా ఓజా(61 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. సమైరా(31 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34) కీలక ఇన్నింగ్స్ ఆడింది. భారత బౌలర్లలో రాధా యాదవ్, ప్రేమ రావత్, తనూజ కన్వార్ తలో వికెట్ తీసారు. కాగా భారత్ సెమీఫైనల్ చేరాలంటే తదుపరి రెండు మ్యాచ్‌లను మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. లేదంటే లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది

## క్వార్టర్ ఫైనల్లో దియా, మనుష్ జోడీ



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కాంటెండర్ చెన్నై 2026టోర్నమెంట్‌లో భారత్ టాప్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. మరో భారత్ టాప్ సీడ్ పురుషుల డబుల్స్ కలయిక మానవ్ ఠక్కర్- మనుష్ షా ద్వయం తొలిరౌండ్లోనే ఓడిపోయారు. ఈ టోర్నీలో షా-దియా కొరియా, రిపబ్లిక్‌కు చెందిన ఓహ్ సెయుంగ్వాన్-కిమ్ సియోంగ్జిన్‌లను ఓడించారు. తర్వాత హోమ్ ఫేవరెట్ జట్టు 42 నిమిషాల్లో 3-2 (10-12, 11-6, 12-10, 5-11, 12-10) తేడాతో విజయం సాధించింది. మొదటి రౌండ్ పోరులో కజకిస్తాన్‌కు చెందిన ఇస్కేందర్ ఖార్కి-సర్వినోజ్ మిర్కాదిరోవాను 11-8, 11-6, 11-7 తేడాతో ఓడించిన భారత వైల్డ్ కార్డ్స్ పయాస్ జైన్-సింద్రెలా దాస్‌లను ఎదుర్కోనున్నారు. మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో 15 ఏళ్ల దివ్యాంశి భౌమిక్ కొరియా ప్లేయర్ ర్యూ హన్నాపై చేతిలో పోరాడి ఓడింది.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో రూ.7లక్షల కోట్లు ఆవిరి

## ఎఐ ప్రభావంతో ఐటి షేర్లు భారీ పతనం




**ముంబయి, ఫిబ్రవరి 13:** ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ స్టాక్స్‌లో నెలకొన్న భారీ ప్రతికూలత వారాంతంలో కూడా కొనసాగింది. ఎఐ అమలుతో మార్కెట్లలోని ఐటి కంపెనీలకు భారీ విఘాతం కలిగింది. మేజర్ ఐటి కంపెనీల షేర్లుఐదుశాతం వరకూ ఇంట్రాడేలో నష్టం జరిగింది. దిగువ స్థాయిలో జరిగిన కొన్ని కొనుగోళ్లు మార్కెట్లకు కొంత కలిసొచ్చింది. నిఫ్టీ ఐటి సూచీ ఇప్పటికీ 1.50శాతం దిగజారింది. ఐటిస్టాక్స్‌లో నిరంత అమ్మకాలు కొనసాగాయి. గ్లోబల్‌ధోరణులు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత కుంగదీసింది. బిఎస్ఇ సెన్సెక్స్ ఎన్ఎస్ఇ నిఫ్టీలు రెండూ కూడా 1.3శాతం చొప్పున క్షీణించాయి. సెన్సెక్స 1038 పాయింట్లు క్షీణించి 82,627 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా 336 పాయింట్లు క్షీణించి 25,471వద్ద స్థిరపడింది. అమ్మకాల ఒత్తిడి ఎక్కువ కనిపించింది నిఫ్టీ 50లో కనీసం 44 విభాగాలు నష్టాల్లోనే కొనసాగాయి. ఇన్వెస్టర్లు సుమారు ఏడులక్షలకోట్ల సంపదను నష్టపోయినట్లు తేలింది. బిఎస్ఇలో నమోదయిన కంపెనీల విలువలు సుమారు 465.37 లక్షలకోట్లుగా ఉంది. అదే ముందురోజు ట్రేడింగ్‌ముగిసేనాటికి 472.50 లక్షలకోట్లుగా ఉందని తేలింది. ప్రైవేటు బ్యాంకులు, మెటల్స్, ఇంధన షేర్లుకూడా అమ్మకాల జోరులో వెనక్కితగ్గాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.58 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.50శాతం క్షీణించింది. పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్లు 0.10శాతం 6.679వద్దముగిసాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతోరూపాయి మారెం విలువలు 90.65వద్ద కదలాడింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఏప్రిల్2 సెటిల్‌మెంట్‌నాటివి 0.74శాతం క్షీణించి రూ.153.970గా నడిచింది. నిఫ్టీలో మెటల్ సూచీ 3.31శాతం క్షీణించింది. హిందాల్కో 6.08శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 5.42శాతం, హిందూస్థాన్ కాపర్ 5.16శాతం జింక్ 4.91శాతం, వేదాంత 4.11శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 4.10శాతం, ఆదాని ఎంటర్‌ప్రైజెస్ 383శాతం వెల్‌స్పన్ కార్ప్ 3.63 శాతం, ఎన్ఎండిసి 342శాతం క్షీణించాయి. ఇంజినీర్స్ ఇండియా 11.64శాతంపెరిగింది. ఇక ఒఎన్‌జిసి 3.17శాతం, మోనాసా కన్స్యూమర్ 0.82శాతం లాభపడ్డాయి.

# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 12.6శాతం పెరిగాయి. 4,49,616 యూనిట్లు విక్రయించారు. గత ఏడాది 3,99,386 యూనిట్లవరకూ విక్రయించిన కంపెనీ ఈసారి భారీ వృద్ధిని నమోదు చేసినట్లు ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య సియామ్‌ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాలు, త్రీవీలర్లు, టూవీలర్లు, క్వాడ్రిసైకిళ్లు వంటివి జనవరిలో మొత్తం 29,27,394వరకూ విక్రయించామని తెలిపింది. త్రీవీలర్లు పటిష్టంగా వృద్ధినమోదుచేసాయి. 30.2శాతం పెరిగి 75,725 యూనిట్లు అమ్ము డయినట్లు తెలిపింది. ప్యాసింజర్ వాహనాలు, టూవీలర్లు, త్రీవీలర్లు జనవరిలో గతంలో ఎన్నడూలేనంతగా విక్రయాలు జరిగాయని సియామ్ డైరెక్టర్‌జనరల్ రాజేష్ మీనన్ తెలిపారు. బడ్జెట్ వరాలు కొంత కలి సొచ్చాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరగలవని అంచనావేస్తున్నారు. టూవీలర్ విభాగంలో స్కూటర్ల విక్రయాలు 36.9శాతంపెరిగి 7,50, 580 యూనిట్లుపెరిగాయి. మోటారు సైకిళ్లు 20.3శాతంపెరిగి 11,26,416 యూనిట్లకు చేరాయి. మోపెడ్లు 16.1శాతంపెరిగి 48,607 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ల విభాగంలో ప్యాసింజర్ వాహణాలు 30.4శాతం పెరిగి 60,881 యూనిట్లుగా ఉన్నాయి. రవాణా వాహనాలు 33.4శాతంపెరిగి 13,374 యూనిట్లుగా ఉంటే ఈరిక్షా అమ్మకాలు మాత్రం 7.9శాతం క్షీణించి 925 యూనిట్లకు చేరాయి.



# టొరెంట్ ఫార్మా నికరలాభం రూ.635కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 13:** టొరెంట్ ఫార్మాక్యూటికల్స్ సంస్థ నికరలాభం 26.2శాతంపెరిగింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.635 కోట్లు ఆర్జించినట్లుప్రకటించింది. ఇదే కంపెనీ గత ఏడాది ఇదే కాలానికిగాను రూ.503 కోట్లు ఆర్జించింది. కంపెనీ రాబడులు రూ.1798 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది కంటే 14శాతం పెరిగాయి. బ్రెజిల్ దేశపు రెవెన్యూ రూ.371 కోట్లుగా ఉంది. 27శాతంపెరిగింది. అమెరికా రాండులు 321కోట్లుగా ఉంటే 19శాతం పెరిగింది. జర్మనీదేశంలో అమ్మకాల రాబడులు రూ.304 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ తెలిపింది. అన్ని విదేశీ మార్కెట్లలోను తాము గణనీయంగా వృద్ధిని నమోదుచేసినట్లు కంపెనీ ప్రకటించింది. టొరెంట్ ఫార్మా తాత్కాలిక డివిడెండ్ ప్రతి వాటాను రూ.29గా ప్రకటించింది. ఈ డివిడెండ్‌ను 2026 మార్చి 5 నాటికి పంపిణీ చేయాలిని నిర్ణయించినట్లు తెలిపింది. టొరెంట్ కంపెనీషేర్లు బిఎస్ఇలో శుక్రవారం 4074.05గా ట్రేడింగ్ కొనసాగింది.

# డాలరుతో రూపాయి మారకం 90.64



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు మూడు పైసలు క్షీణించి 90.64 రూపాయలవద్ద నమోదయింది. వారాంతంలో అమెరికన్ కరెన్సీ విదేశీ మార్కెట్లలో పటిష్టం అయితే దేశీయ ఈక్విటీల్లో కొంతమేర ప్రతికూలంగా నడిచింది. ఫోరెక్స్ ట్రేడర్లు వివరాలప్రకారం రూపాయి స్వల్పంగా క్షీణించిందని వర్ధమాన దేశాల మార్కెట్ కరెన్సీలపరంగా చూస్తే రూపాయి కొంతమేర సానుకూలంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజి మార్కెట్‌లో డాలరుతోరూపాయి మారకం విలువలు 90.69వద్ద ప్రారంభించి ఇంట్రాడేలో 90.60వరకూ వెళ్లింది. ఒకదశలో అత్యంత కనిష్టంగా 90.79కి కూడా క్షీణించినట్లు తేలింది. చివరికి రూపాయి ట్రేడింగ్ ముగింపులో 90.64వద్ద ట్రేడ్ అయింది. ముందురోజు రూపాయి17 పైసలు బలపడి 90.61గా నిలిచింది. రిస్క్‌సెంటిమెంట్ మరింతగా రూపాయి క్షీణతకు దోహదంచేసింది. ఎఐ కారణంగా పరిశ్రమల్లో సురక్షిత పెట్టుబడుల స్థావరాల్లోకి పెట్టుబడులు మళ్లిపోయాయి. డాలర్‌సూచీని చూస్తే ఆరు కరెన్సీల్లో 0.10శాతం ఎగువన 97.01గా నిలిచింది. బ్రెంట్ ముడిచమురు పరంగా చూస్తే 0.04శాతం దిగువన అంటే బ్యారెల్‌కు 67.49 డాలర్లుగా నడిచింది. సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీల్లో 108.42కోట్లపెట్టుబడులు పెట్టినట్లు కనిపించింది. రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా జనవరి నెలలో 2.75శాతంమేర నమోదయి కొంత మార్కెట్లకు సానుకూల వాతావరణం కల్పించింది.

# ముంబయి బోరివాలిలో యాపిల్ రెండో స్టోర్



**ముంబయి, ఫిబ్రవరి 13:** ఐఫోన్ తయారీ కంపెనీ యాపిల్ తన కొత్తస్టోర్‌ను ముంబయిలోని బోరివాలిలో ప్రారంభిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌లో ఆరోస్టోర్ ప్రారంభిస్తోంది. ముంబయిలోనే రెండోస్టోర్‌గా చెపుతున్నారు. మొదటి స్టోర్‌ను ముంబయి, రెండో ఢిల్లీలోను గత ఏడాది ఏప్రిల్‌లోప్రారంభించింది. గత ఏడాది యాపిల్ హెబ్బల్‌ను బెంగళూరులోను, యాపిల్ కోరెగాంవ్ పార్క్ స్టోర్ పూణెలోను ఇటీవలే నోయిడాలోను యాపిల్‌స్టోర్లుప్రారంభించింది. ఈనెల 26వ తేదీ ముంబయిలోని బోరివాలి స్టోర్‌ప్రారంభం అవుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. నెమలిని పోలిన ఆకృతితో ఈస్టోర్‌ను ప్రారంభిస్తారు. గతంలో బెంగళూరు, పూణెలోను నోయిడాలోకూడా ఇదే తరహా స్టోర్లు ప్రారంభించింది డిజైన్‌కారణంగా విశ్వాసం, సమగ్ర వివరణ, కస్టమర్లను రాబట్టుకునేందుకు ఎక్కువ వీలుంటుందని అన్నారు. యాపిల్ బోరివాలి స్టార్టప్ కమ్యూనిటీలు, బిజినెస్ సంస్థలకు ఎక్కువ లాభదాయకంగా ఉంటుందని కంపెనీ వివరించింది.

# ఓలా ఎలక్ట్రిక్ రూ.487 కోట్ల నష్టం



**బెంగళూరు, ఫిబ్రవరి 13:** విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థఓలా ఎలక్ట్రిక్ మూడో త్రైమాసికంలో రూ.487 కోట్ల నికరనష్టం చవిచూసింది. గత ఏడాది ఇదే కాలంలో చూ.564 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీ ఈఏడాది నష్టాలను తగ్గించుకోగలిగింది. 2026 రెండో త్రైమాసికంలో రూ.418 కోట్లు మేర నష్టం చవిచూసింది. సాఫ్ట్‌బ్యాంకు మద్దతున్న స్టార్టప్ కంపెనీ ఓలా కొత్తలేబర్‌కోడ్‌ల అమలు ద్వారా రూ.5.06 కోట్ల ఒకేసారి వ్యయభారం పడింది. సంస్థ రాబడులపరంగా కూడా 55శాతం క్షీణించి రూ.470కోట్లుగా ఉంది. అదే గత ఏడాది మూడోత్రైమాసికంలో 1045 కోట్లు ఆర్జించింది. రెండోత్రైమాసికంలో కూడా 32శాతం క్షీణించి రూ.690 కోట్లుగా నమోదయింది. కంపెనీ స్కూటర్ అమ్మకాల్లో భారీ క్షీణవల్లననేనని నిపుణుల అంచనా. కంపెనీ స్కూటర్ సేల్స్ రూ.32,680యూనిట్లు విక్రయించగలిగింది. స్థూల మార్జిన్ మాత్రం 34.3శాతంమేర ఉన్నట్లుతెలిపింది. అంటే 15.7 పర్సంటేజ్ పాయింట్లు మెరుగుపడిందని చెపుతోంది.కంపెనీ ఆటోమేషన్‌ను పెంచింది. ఇటీవలపెంచిన జాబ్‌కట్స్‌కూడా త్రైమాసిక నిర్వహణ ఖర్చులు రూ.250 నుంచి రూ.300 కోట్లవరకూ ఆదా అవుతాయని చెపుతోంది. కంపెనీ మొత్తం వ్యయాలు మూడో త్రైమాసికంలో రూ.714 కోట్లుగా ఉన్నాయి. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ షేర్లు బిఎస్ఇలో రూ.30.9గా కొనసాగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.